


www.voodayam.com Estd.1999

# వుదయం

గుంటూరు | బుధవారం, డిసెంబర్ 10, 2025 | VOODAYAM TELUGU DAILY | సంపుటి : 12 | సంచిక : 290 | వెల : రూ. 3.00 | పేజీలు : 12




## సోనియా గాంధీకి కోర్టు నోటీసులు..!

- పౌరసత్వం రాకముందే ఓటరు జాబితాలో ఆమె పేరు
- ఢిల్లీ పోలీసులకు కూడా నోటీసులు జారీ
- వచ్చే ఏడాది జనవరి 6కు తదుపరి విచారణ



**న్యూఢిల్లీ** : కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీకి కోర్టు నోటీసులు జారీ అయ్యాయి. భారత పౌరసత్వం రాక ముందే ఆమె పేరును ఓటరు జాబితాలో చేర్చారన్న ఆరోపణల నేపథ్యంలో దాఖలైన పిటిషన్‌పై రౌజ్ అవెన్యూలోని సెషన్స్ కోర్టులో మంగళ వారం విచారణ జరిగింది. అనంతరం సెషన్స్ కోర్టు సోనియాకు నోటీసులు జారీ చేసింది. పిటిషనర్ తరఫు న్యాయవాది పవన్ నారంగ్ దీనిపై వాదిస్తూ.. సోనియాగాంధీకి పౌరసత్వం రాకముందే ఆమె పేరును ఓటరు జాబితాలో చేర్చారని, అందుకోసం అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపించారు. దీనిపై పునఃపరిశీలన అవసరమన్నారు. 1980లో ఓటర్ల జాబితాలో పేరు కోసం కొన్ని నకిలీ పత్రాలను సృష్టించి ఉంటారని అనుమానం వ్యక్తంచేశారు. ఆ తర్వాత ఆమె పేరును తొలగించి.. మళ్లీ 1983లో తిరిగి చేర్చారన్నారు. ఈ రెండు కూడా సోనియాకు పౌరసత్వం రాకముందే జరిగాయన్నారు. దీనికి సంబంధించిన కొన్ని ఆధారాలను సమర్పించారు. వీటన్నింటినీ పరిశీలించిన కోర్టు.. వివరణ ఇవ్వాలని సోనియాతో పాటు ఢిల్లీ పోలీసులకు కూడా నోటీసులు జారీ చేసింది. ఈ కేసుపై తదుపరి విచారణ వచ్చే ఏడాది జనవరి 6న జరగనుంది. ఇక, గతంలో ఇదే విషయంలో మెజిస్ట్రేట్ కోర్టులో పిటిషన్ దాఖలైంది. ఆమె ఎన్నికల చట్టాన్ని ఉల్లంఘించారని, ఈ వ్యవహారంలో ఎఫ్ఐఆర్ నమోదు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ కోరారు. ఈ పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది. దీనిని పిటిషనర్ సెషన్స్ కోర్టులో సవాల్ చేయగా.. ఈ నోటీసులు జారీ అయ్యాయి.

## నిబంధనలు ప్రజలను వేధించడానికి కాదు

### ఇండిగో సంక్షోభంపై మోడీ



న్యూఢిల్లీ : ఇండిగో సంక్షోభంపై ప్రధాని నరేంద్ర మోదీ తొలిసారి స్పందించారు. వ్యవస్థలను మెరుగుపర్చేందుకే నిబంధనలని.. ప్రజలను వేధించడానికి కాదని స్పష్టం చేశారు. ఈ మేరకు ఎన్డీయే పక్ష సమావేశంలో ఆయన మాట్లాడారని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. "ప్రభుత్వం వల్ల ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూసుకోవాలి. నియమనిబంధనలు మంచివే. అయితే వ్యవస్థను మెరుగుపర్చేందుకు వాటిని రూపొందించాలి. అవి ప్రజలను వేధించకూడదు'' అని ప్రధాని మాటలను కేంద్ర మంత్రి గుర్తుచేసుకున్నారు. "సామాన్య పౌరుల్ని ఇబ్బందిపెట్టే చట్టం, నిబంధన ఉండకూడదని ప్రధాని మోదీ స్పష్టంగా చెప్పారు. చట్టాలు ప్రజలపై భారంగా పరిణమించకూడదు'' అని వెల్లడించారు. వారం రోజులకు పైగా దేశీయ విమానయాన సంస్థ ఇండిగో తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. దాంతో రోజుకు వందల సంఖ్యలో సర్వీసులు రద్దు, ఆలస్యమవుతున్నాయి. దాంతో ప్రయాణికులు విమానాశ్రయాల్లోనే పడిగాపులు కాస్తూ ఇబ్బందిపడుతోన్న దృశ్యాలు వైరల్ అయ్యాయి. సమస్య పరిష్కారం దిశగా ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ.. ఇప్పటికీ అంతరాయాలు కొనసాగుతున్నాయి.

## ఇండోనేషియాలో అగ్నిప్రమాదం

### పలువురు మృతి



జకార్తా : ఇండోనేషియా రాజధాని జకార్తాలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఏరియల్ సర్వే కోసం ఉపయోగించే డ్రోన్లు తయారు చేసే ఏడంతస్తుల కార్యాలయంలో మంగళవారం ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో అనేకమంది అందులో చిక్కుకున్నట్లు స్థానిక అధికారులు పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఈ ఘటనలో 20మంది ప్రాణాలు కోల్పోగా అనేకమంది మంటల్లో చిక్కుకున్నట్లు తెలుస్తోంది. అగ్నికీలలు సమీపంలోని భవనాలకు వ్యాపించడంతో అక్కడి ప్రజలను ఇళ్లు ఖాళీ చేయించి.. సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు అధికారులు వెల్లడించారు. కార్యాలయ భవనంలోని మొదటి అంతస్తులో ఉన్న గోదాంలోని బ్యాటరీ పేలడంతో మంటలు అంటుకున్నట్లు అధికారులు అనుమానం వ్యక్తం చేశారు. మంటలు పైఅంతస్తులకు వ్యాపించడంతో భవనంలో అనేకమంది చిక్కుకున్నారని.. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలిస్తున్నామని తెలిపారు. ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక బృందాలు మంటలు ఆర్పడానికి శ్రమిస్తున్నాయన్నారు.

## అసైన్డ్ భూముల వివరాలను పునఃపరిశీలించాలి

### ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

- ఫ్రీ హోల్డ్‌లోని 5,74,908 ఎకరాల వివరాలు పునఃపరిశీలన
- ఆదాయ, కుల ధృవీకరణ పత్రాలు తదితర అంశాలపై సమీక్ష

**సంక్రాంతి నుంచి రాష్ట్రంలో పౌరులకు అన్ని సేవలూ ఆన్‌లైన్‌లోనే అందించాలి**

**వుదయం, అమరావతి ప్రతినిధి**

గత ప్రభుత్వ హయాంలో ఫ్రీ హోల్డ్‌లో ఉంచిన 5,74,908 ఎకరాల అసైన్డ్ భూముల వివరాలను పునఃపరిశీలించాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఫ్రీ హోల్డ్‌లో ఉంచిన అసైన్డ్ భూములు, 22ఏ, రీ సర్వే, ఆదాయ, కుల ధృవీకరణ పత్రాలు తదితర అంశాలపై సీఎం సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, సీసీఎల్ఏ అధికారులు హాజరయ్యారు. గతేడాది జూన్ 15 నుంచి ఈ ఏడాది డిసెంబర్ 1 వరకు 5,28,217 గ్రీవెన్సులు వచ్చాయని, వీటిలో 4,55,189 పరిష్కరించగా, పరిశీలనలో మరో 73 వేల వరకు ఉన్నాయని అధికారులు సీఎంకు తెలిపారు. పాలనా సంస్కరణలతో ఈ ఏడాది జూన్ నుంచి ఆటోమ్యుటేషన్ ప్రక్రియ వేగవంతమైందన్నారు.

జూన్ 2024 నుంచి ఇప్పటివరకు 22ఏ జాబితా నుంచి తప్పించాలని కోరుతూ 6,846 దరఖాస్తులు దాఖలయ్యాయన్నారు. ఎక్స్ సర్వీస్‌మెన్, రాజకీయ బాధితులు, స్వాతంత్ర్య సమరయోధులు, 1954 కంటే ముందు అసైన్డ్ భూములు కలిగిన వాళ్ల భూములు 22ఏ నుంచి తొలగించారని తెలిపారు. 6,693 గ్రామాల్లో రీసర్వే పూర్తిచేసి వెబ్ ల్యాండ్ 2.0లో వివరాల నమోదు చేశామన్నారు. రీసర్వేలో ఎలాంటి తప్పులు, పొరపాట్లు జరగకుండా భూమి రికార్డుల అప్‌గ్రేడేషన్ చేస్తున్నామన్నారు. 2.77 కోట్ల కుల ధృవీకరణ పత్రాలు ఆధార్‌తో అనుసంధానం చేస్తున్నామన్నారు. ఈ ఆర్థిక




సంవత్సరం స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ద్వారా రూ.10,169 కోట్ల ఆదాయం ఆర్జించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అధికారులు సీఎంకు తెలిపారు.

**అన్ని సేవలూ ఆన్‌లైన్‌లోనే..**

సంక్రాంతి నుంచి రాష్ట్రంలో పౌరులకు అన్ని సేవలూ ఆన్‌లైన్‌లోనే అందించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఈ దిశగా ఆయా శాఖలన్నీ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆర్టీజీఎస్ పై నేడు సమీక్ష నిర్వహించారు. ప్రజలకు కావాల్సిన ప్రభుత్వ సేవలన్నీ, ప్రభుత్వ కార్యాలయాలకు తిరగనవసరం లేకుండా మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందజేస్తున్నామని, దీనిపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని సీఎం చెప్పారు. ఈ సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే విజయానంద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**సుపరిపాలనకు వాజ్‌పేయి నాంది..**

వాజ్ పేయి స్ఫూర్తిని యువతలో నింపేలా 'అటల్ సందేశ్... మోదీ సుపరిపాలన' యాత్ర తలపెట్టిన బీజేపీ కార్యవర్గానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందనలు తెలియజేశారు. మంగళవారం ఎన్డీయే మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సీఎం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ నెల 11వ తేదీ నుంచి 25వ తేదీ వరకు చేపట్టే 'అటల్ సందేశ్ – మోదీ సుపరిపాలన' యాత్రలో పాల్గొనాలని నేతలకు పిలుపునిచ్చారు. రాజకీయ భీష్మునిగా భావించే అటల్ జీ శతజయంతి ఉత్సవాలు జరుపుకోవడం సంతోషమన్నారు. దేశంలో సుపరిపాలనకు వాజ్‌పేయి నాంది పలికారని... ఆయన తీసుకొచ్చిన పాలసీలు దేశాభివృద్ధికి మంచి పునాదిని వేశాయని గుర్తుచేశారు. వాజ్ పేయి అజాత శత్రువు, ప్రతి భారతీయుడు గర్వపడే నాయకత్వాన్ని దేశానికి ఇచ్చారని అన్నారు.





## పరకామణి కేసు..

## హైకోర్టుకు సీఐడీ మరో నివేదిక

- రిజిస్ట్రార్ జ్యుడీషియల్‌కు మరో రెండు సెట్లు అందజేత
- మరో రెండు సెట్లు సీల్డ్ కవర్లో సమర్పించాలని సీఐడీకి హైకోర్టు ఆదేశం
- తదుపరి విచారణ బుధవారానికి వాయిదా

**వుదయం, అమరావతి ప్రతినిధి**

తిరుమల పరకామణి చోరీ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసుకు సంబంధించి మరో నివేదికను హైకోర్టుకు సీఐడీ సమర్పించింది. తిరుమల శ్రీవారి పరకామణి చోరీ కేసు లోక్ అదాలత్ వద్ద రాజీ వ్యవహారంపై సీఐడీ అదనపు నివేదికను వేసింది. అదనపు నివేదికను మరో రెండు సెట్లను సీల్డ్ కవర్లో రిజిస్ట్రార్ జ్యుడీషియల్‌కు సమర్పించాలని సీఐడీకి హైకోర్టు ఆదేశించింది. లోక్ అదాలత్ అవార్డ్ చట్టబద్ధతను తేల్చేందుకు విచారణ జరుపుతున్న సీజే నేతృత్వంలోని ధర్మాసనం పరిశీలన నిమిత్తం నివేదికలు వారి ముందు ఉంచాలని రిజిస్ట్రీకి న్యాయస్థానం స్పష్టీకరించింది. అదనపు నివేదికను పరిశీలించి తగిన ఉత్తర్వులు జారీ చేసేందుకు తదుపరి విచారణ బుధవారానికి హైకోర్టు వాయిదా వేసింది.

కాగా.. అంతకు ముందే పరకామణి చోరీ కేసు రాజీ వ్యవహారం, రవికుమార్ ఆస్తులపై నివేదికలను సీఐడీ అధికారులు సీల్డ్ కవర్‌లో హైకోర్టుకు అందజేసిన విషయం తెలిసిందే. సీఐడీ నివేదికను తమకు అందజేసేలా ఆదేశాలు ఇవ్వాలన్న రవికుమార్ తరఫు సీనియర్ న్యాయవాది అభ్యర్థనను కూడా న్యాయస్థానం తోసిపుచ్చింది. కాగా.. 2023 ఏప్రిల్ 29న పరకామణి విధుల్లో రవికుమార్ అమెరికన్ డాలర్లను అపహరిస్తూ దొరికిపోయాడు. అయితే తొలిసారి దొంగతనం చేశానంటూ రవికుమార్‌తో క్షమాపణ చెప్పించి ప్రభుత్వ లెక్కల ప్రకారం అప్పట్లో 14 కోట్ల 43 లక్షల విలువైన రవికుమార్ ఆస్తులను టీటీడీకి గిఫ్ట్ డీడ్‌గా ఇచ్చేలా చేశారు. 2023 జూన్ 19న ఆ మేరకు తీర్మానం చేయడం ఆ తర్వాత 3 నెలలకే కేసును రాజీ కుదర్చడం వెనుక ఉన్న మతలబుపై విచారణ జరిపిన సీఐడీ హైకోర్టుకు నివేదిక సమర్పించింది.



## రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యం

**మంత్రి నారా లోకేశ్**

- అమెరికాలో కొనసాగుతున్న పర్యటన
- ప్రముఖ కంపెనీల సీఈవోలతో భేటీ


**వుదయం, అమరావతి ప్రతినిధి**

అమెరికాలో మంత్రి నారా లోకేశ్ పర్యటన కొనసాగుతోంది. రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా వివిధ సంస్థల ప్రతినిధులతో ఆయన వరుస భేటీలు నిర్వహించారు. ఐటీ మౌలిక సదుపాయాలకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఓప్స్ ర్యాంప్ సీఈవో వర్మతో సమావేశమయ్యారు. అమరావతిలో డిజైన్ & ఇన్నోవేషన్ అకాడమీ ఏర్పాటు చేయాలని కోరారు. ఆటో డెస్క్ చీఫ్ టెక్నాలజిస్ట్ దేవ్ పటేల్‌తోనూ భేటీ అయ్యారు. ఏపీలో యూఎస్ పెట్టుబడులకు సహకారం అందించాలన్నారు. శాన్ ఫ్రాన్సిస్కో కాన్సులేట్ జనరల్ శ్రీకర్ రెడ్డితో సమావేశమై.. ఏపీలో డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. జడ్ స్కాలర్ సీఈవో జే చౌదరితోనూ మంత్రి సమావేశమయ్యారు. ఏపీలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. సేల్స్ ఫోర్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ రమేష్‌తో సమావేశమై.. అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్ రీసెర్చ్ వింగ్ ఏర్పాటుచేయాలని కోరారు. రిగెట్టి కంప్యూటింగ్ సీటీవో డేవిడ్ రివాస్‌తో భేటీ అయ్యారు. ఏపీలో ఎలక్ట్రోలైజర్ తయారీ కర్మాగారాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## అనుకున్న సమయానికే పూర్తి చేస్తాం

- రైతులకు ఇచ్చిన ప్లాట్‌లలో వేగంగా పనులు
- మంత్రి నారాయణ
- రాజధానిలో పర్యటన

**వుదయం, అమరావతి ప్రతినిధి**



అమరావతిలో లే అవుట్ రోడ్‌లు అన్ని ప్రాంతాల్లో ప్రారంభమయ్యాయని... అనుకున్న సమయానికే పూర్తి చేస్తామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. మంగళవారం రాజధానిలో మంత్రి నారాయణ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రైతులకు ఇచ్చిన ప్లాట్‌లలో మౌలిక వసతుల పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. రెండేళ్లలో డ్రైనేజ్‌లు, రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల కల్పన పనులు పూర్తి అవుతాయని చెప్పారు. సీడ్ యాక్సిస్ రహదారిని మంగళగిరి రహదారికి అనుసంధానించి త్వరలోనే అందుబాటులోకి తెస్తామన్నారు. అవసరమైన ప్రాజెక్టులకు అనుగుణంగా తదుపరి భూసమీకరణ చేపడతామన్నారు. లంక భూములు, అసైన్డ్ భూముల్ని సమీకరణకు తీసుకున్న వారి సమస్యను వచ్చే మంత్రివర్గ సమావేశంలో పరిష్కరిస్తామని తెలిపారు. రైతులకు ఇచ్చిన ప్లాట్‌లు ఉన్న 11, 8 జోన్లలో మినహా అమరావతి పరిధిలోని 29 గ్రామాల పరిధిలో పనులు వేగంగా సాగుతున్నాయన్నారు.

66వేల ప్లాట్స్‌లో 7వేల ప్లాట్స్ మాత్రమే ఇంకా రిజిస్ట్రేషన్‌లు చేయాల్సి ఉందని తెలిపారు. రైతులకు రిటర్నబుల్ ప్లాట్స్ రిజిస్ట్రేషన్‌ను రోజుకు 30 నుంచి 60 మంది చేసుకుంటున్నారని చెప్పారు. 450 మంది రైతులకు ఇవ్వాల్సిన 1891 ప్లాట్స్‌లో కుటుంబ సభ్యుల సమస్యలు ఉన్నవి ఉన్నాయన్నారు. విదేశాల్లో ఉన్న వాటితో పాటు ఇతరత్రా రిజిస్ట్రేషన్‌లు రోజుకు వెయ్యి చేసేలా అధికారులను అందుబాటులో పెట్టామన్నారు. రైతులు ముందుకొచ్చి ఫ్లాట్స్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మంత్రి కోరారు. 11, 8 జోన్‌లలో పనులు తొందరలోనే ప్రారంభించినున్నట్లు తెలిపారు. ప్రాజెక్ట్ వైజ్ ల్యాండ్ పూలింగ్ అనుకున్నామని..ఫేజ్ వైజ్ కాదని పేర్కొన్నారు. కాగా.. రాజధానిలో పర్యటించిన మంత్రి నారాయణ.. సీడ్ యాక్సిస్ రోడ్డు నిర్మాణ పనులు, గుంటూరు ఛానల్‌పై స్టీల్ బ్రిడ్జి నిర్మాణం, రైతుల ప్లాట్లలో జరుగుతున్న మౌలిక వసతుల కల్పన పనులను పరిశీలించారు. మంతి నారాయణతో పాటు ఏడీసీ చైర్ పర్సన్ లక్ష్మీ పార్థసారథి, ఇంజినీర్లు పర్యటనలో పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ కొనసాగాల్సిందే

- రాష్ట్రాలకు స్పష్టం చేసిన సుప్రీంకోర్టు
- బీఎల్ఓల భద్రతకు తగిన ఆదేశాలు జారీ చేస్తా
- అధికారులను రక్షించడానికి పోలీసుల సహకారం తీసుకుంటాం : ఎన్నికల సంఘం



**న్యూఢిల్లీ :** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను పశ్చిమబెంగాల్ వంటి రాష్ట్రాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఆ సవరణను సవాల్ చేస్తూ, దాని నిర్వహణలో ఎదురవుతోన్న పరిస్థితులపై సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్లపై మంగళవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లనున్న బెంగాల్‌లో ఎస్ఐఆర్ జరుగుతోంది. ఈ ప్రక్రియలో భాగమైన బీఎల్ఓలు (బూత్ లెవెల్ అధికారులు), ఇతర అధికారులకు బెదిరింపులు రావడాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా పరిగణించింది. ఈ ఘటనలను తమ దృష్టికి తీసుకురావాలని లేకపోతే గందరగోళ పరిస్థితులు ఎదురుకావొచ్చని హెచ్చరించింది. బీఎల్ఓలకు బెదిరింపులు, ఎస్ఐఆర్ ప్రక్రియలో అంతరాయాల గురించి తమ దృష్టికి తీసుకువస్తే.. వారి భద్రతకు సంబంధించి తగిన ఆదేశాలు జారీ చేస్తామని వెల్లడించింది. బీఎల్ఓలు ఒత్తిడికి గురైతే వారి స్థానంలో వేరే వారిని తీసుకోవడం వంటి పరిష్కార మార్గాలను అనుసరిస్తూ.. ఎస్ఐఆర్ జరిగేలా చూడాలని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను ఆదేశించింది. ఈ ప్రక్రియ నిర్వహణలో ఏవైనా అవాంతరాలు ఏర్పడితే.. అధికారులను రక్షించడానికి పోలీసుల సహకారం తీసుకుంటున్నామని ఎన్నికల సంఘం కోర్టుకు వెల్లడించింది. ప్రస్తుతం తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో రెండోదశ ఎస్ఐఆర్ కొనసాగుతోంది.




## పాస్‌పోర్ట్ కార్యాలయాల తరహాలో రిజిస్టేషన్ కార్యాలయాలు

- ఈ ఏడాది రూ.10,169 కోట్ల ఆదాయం ఆర్జించడమే లక్ష్య
- రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్

**వుదయం, అమరావతి ప్రతినిధి**



'జీరో ఎర్రర్ రెవన్యూ వ్యవస్థ' ఏర్పాటు దిశగా ఏపీ ప్రభుత్వం కృషి చేస్తోందని రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. సచివాలయంలో రెవెన్యూశాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించి.. కీలక సూచనలు చేసినట్లు తెలిపారు. స్టాంప్ రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా ఈ ఏడాది రూ.10,169 కోట్ల ఆదాయం ఆర్జించడమే లక్ష్యమని సీఎం చెప్పారని మంత్రి తెలిపారు. అవినీతి, అక్రమాలకు తావులేకుండా పాస్‌పోర్టు కార్యాలయాల తరహాలో రిజిస్ట్రేషన్ కార్యాలయాలు తీసుకురావాలని సీఎం ఆదేశించారన్నారు. వెబ్ ల్యాండ్‌లో ఏ మార్పు జరిగినా.. అది ఆన్‌లైన్‌లో శాశ్వతంగా నిక్షిప్తమయ్యే వ్యవస్థ తీసుకొస్తున్నట్లు తెలిపారు.

గత పాలకులు చేసిన తప్పుల వల్లే రెవెన్యూ సమస్యలు కొనసాగుతున్నాయని విమర్శించారు. " గత పాలకులు చేసిన అస్తవ్యస్తవిధానాలు ఇప్పుడిప్పుడే ఓ కొలిక్కి వస్తున్నాయి. మొత్తం 7,600 గ్రామాల్లో పకడ్బందీగా రీ సర్వే పూర్తి చేశాం. జేసీలు లేని జిల్లాలకు వెంటనే జేసీలను నియమించాలని సీఎం ఆదేశించారు. 26 జిల్లాల్లోనూ రెవెన్యూ సమస్యలు పరిష్కారం కోసమే జేసీలు పనిచేయాలని సీఎం స్పష్టం చేశారు. భూ సమస్యలన్నింటికీ ఇక జేసీలదే బాధ్యత చెప్పారు'' అని అనగాని వెల్లడించారు. 22ఏ, ఫ్రీ హోల్డ్ సమస్యలు పరిష్కారానికి చిత్తశుద్ధితో ఉన్నామని అనగాని పేర్కొన్నారు. భూ వివాద రహిత ఆంధ్రప్రదేశ్‌ని తీర్చిదిద్దేందుకు ప్రతి బుధవారం కలెక్టర్లు, జేసీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తామన్నారు. పెండింగ్ సమస్యల పరిష్కారంపై గురువారం మంత్రి వర్గ ఉపసంఘం భేటీకానున్నట్లు తెలిపారు.

# ఉదయం సంపాదకీయం

## ఇండిగో సంక్షోభం.. ఇదిగో పరిష్కారం

ఇండిగో సంక్షోభం కారణంగా ఇప్పుడు దేశం మొత్తం పబ్లిక్ రంగం ప్రాధాన్యతపై చర్చ మొదలైంది. వేలాదిమంది సోషల్ మీడియాలో పబ్లిక్ రంగం పాత్ర ఈ దేశ విమానయాన రంగంలో షోషించిన నిర్మాణాత్మక పాత్రపై అనేక చర్చలు జరుగుతున్నాయి. పబ్లిక్ రంగం పాత్రను చరిత్రలోనే మనం తొంగిచూస్తే అనేక విజయాలు మనకు కనిపిస్తాయి. భారత దేశంలో పబ్లిక్ రంగం అనేది సాధారణ ఆర్థిక వ్యవస్థలో ఒక రంగం మాత్రమే కాదు, ప్రజాస్వామ్యపు సామాజిక, ఆర్థిక బలాన్ని నిలబెట్టే స్తంభం. స్వాతంత్ర్యం తర్వాత ఈ దేశం సమగ్ర అభివృద్ధి సాధించాలంటే ప్రజల అవసరాలను కేంద్రంగా పెట్టుకున్న ఆర్థిక నిర్మాణం అవసరమైంది. అదే బాధ్యతను పబ్లిక్ రంగం నెరవేర్చింది. బ్యాంకింగ్ నుంచి రైల్వేలు, విమానయానం, కోల్ ఇండియా నుంచి స్టీల్ అథారిటీ వరకు, కోట్లాది ప్రజల ప్రయాణాలు, పొదుపులు, ఉపాధి, జీవన ప్రమాణాలు పబ్లిక్ రంగాలపై ఆధారపడి ఉన్న వాస్తవం. లాభాలను కంటే ప్రజల అవసరాలను ముందుకు పెట్టడం, దూరప్రాంతాలకు సేవలు చేర్చడం, సామాజిక సమానత్వాన్ని చూపించడం ఇవన్నీ పబ్లిక్ రంగం నుంచే సాధ్యమయ్యాయి. నిర్లక్షం నిప్పు.. ఎవరిది తప్పు కానీ నేడు ఈ రంగం దాడులు పెరుగుతున్నాయి. ప్రైవేటీకరణను అభివృద్ధి అని అమ్మే ప్రభుత్వాలు పబ్లిక్‌రంగ సంస్థలను ఉద్దేశపూర్వకంగా బలహీనపరుస్తున్నాయి. లాభాల్లో ఉన్న సంస్థలకూ 'స్ట్రాటజిక్ డిస్‌ఇన్వెస్ట్‌మెంట్' పేరుతో వేలం వేయడం సాధారణమైంది. ప్రజల సొమ్ముతో నిర్మించిన సంస్థలను కొంతమంది కార్పొరేట్ వర్గాలకు అప్పగించడం ద్వారా ప్రజాస్వామ్య ఆర్థిక వ్యవస్థను క్రిమినలైజ్ చేస్తున్నాయి. బ్యాంకులను విలీనాలు, మూసివేతల దిశగా నెట్టడం, బొగ్గు బ్లాకులను ప్రైవేటు చేతుల్లోకి ఇవ్వడం, రైల్వే, ఎయిర్‌లైన్స్ కార్యకలాపాలను విడదీసి ప్రైవేటు కంపెనీలకు కట్టబెట్టడం ఇవన్నీ ప్రజలపై భారాలు మోపే నిర్ణయాలే. ప్రైవేటు రంగం లాభాలను మాత్రమే చూసే క్రమంలో సామాజిక బాధ్యతలు, ధర నియంత్రణ, గ్రామీణ సేవలు అన్నీ అరుదైపోయే ప్రమాదం ఉంది. భారతదేశం లాంటి అసమానతలున్న దేశంలో పబ్లిక్‌రంగం కేవలం వ్యాపారం కాదు. అది సామాజిక సమీకరణ యంత్రాంగం. లాభాలు లేకున్నా సేవలను విరమించకుండా కొనసాగించగల రంగం ఇదొక్కటే. Also Read అక్రమ బహిష్కరణలు ఆగేదెన్నడు? ప్రైవేటీకరణ పేరుతో పబ్లిక్ రంగాన్ని ముసుగులో హరించడం నేరం. ఒక తరానికి చెందిన సొమ్ము, శ్రమ, కలలతో నిర్మించిన ఈ ఆస్తులు దేశ భవిష్యత్తుకు కేవలం పెట్టుబడులు కాదు, రక్షణ. ప్రస్తుత అసమానతలు మరింత పెరుగుతున్న నేపథ్యంలో పబ్లిక్ రంగం బలోపేతం అత్యవసరం. ఉపాధి తగ్గిపోతున్న సమయంలో పబ్లిక్ రంగ విస్తరణ తప్ప మరే ప్రత్యామ్నాయం లేదు. చిన్న, పెద్ద, మధ్యతరగతి ప్రజలందరూ ఆధారపడే భద్రతావల ఈ రంగమే. కాబట్టి పబ్లిక్ రంగాన్ని రక్షించడం అనేది కేవలం గతాన్ని కాపాడడం కాదు, భవిష్యత్తును కాపాడడం. కానీ పాలకులు ప్రజలకంటే, దేశం అవసరాల కంటే పెట్టుబడి దారుల అవసరాలే మిన్నగా ఉంటున్నాయి. అందుకు ఉదాహరణే ఈ ఇండిగో సంక్షోభం అన్నది వాస్తవం. ఇండిగోలో ఇటీవలే బయటపడిన యాజమాన్య, వాటాదారుల మధ్య అధికార పోరు దేశ విమానయాన రంగం ఎంత అస్థిరంగా మారిందో ప్రత్యక్షంగా చూపిస్తున్న సంఘటన. మార్కెట్‌లో 60 శాతానికి పైగా వాటా ఉన్న సంస్థ ఒక్కరోజు అంతర్గత ఒడిదుడుకులకు లోనైతే దేశవ్యాప్తంగా వేలాది ఫ్లైట్లు రద్దయ్యే ప్రమాదం, ప్రయాణికులు ఇరుక్కుపోయే పరిస్థితి, షేర్ మార్కెట్‌లో కోట్లు ఆవిరయ్యే అనిశ్చితి, ఇవి అన్నీ ఒక్కసారిగా వెల్లువెత్తాయి. ఇది కేవలం ఒక కంపెనీ గొడవ కాదు; ఇది విమానయాన రంగాన్ని పూర్తిగా ప్రైవేటీకరించిన ప్రభుత్వ విధానాల ఘోర వైఫల్యం. Also Read నెలసరి సమస్యలపై గురిపెట్టి..! ఎయిర్ ఇండియాను భారాలు అవుతున్న పబ్లిక్ రంగం అని తక్కువ చేసి, నష్టాలను ఉద్దేశపూర్వకంగా పెంచిన తరువాత అతి తక్కువ ధరకు ప్రైవేటు చేతుల్లో వదిలేసిన ప్రభుత్వం ఇప్పుడు ఇండిగో సంక్షోభం గురించి పెదవి విప్పడానికి కూడా ముందుకు రావడం లేదు. ఒక పబ్లిక్‌రంగ విమానయాన సంస్థ పనిచేసేది కేవలం లాభాల కోసం కాదు; అది జాతీయ అవసరాలను తీర్చే బాధ్యతను కూడా మోసేది. దూరప్రాంతాలకూ, లాభం రానివాటికీ సేవలందించేది. అత్యవసర సమయాల్లో విదేశాల్లో ఇరుక్కున్న భారతీయులను కొలువరించేది. విపత్తుల సమయంలో రక్షణ చర్యల్లో పాల్గొనేది. ఇవన్నీ ప్రైవేట్ రంగం చేయగలదా? వారి బోర్డు సమావేశాల్లో వాటాదారుల ఒత్తిడి ఒక మూలను ఇరుకోబెడితే, ఆ రాత్రే ధరలు ఎగసిపడతాయి; సేవలు నిలిచిపోతాయి. Also Read బాలూ విగ్రహం చుట్టూ.. భావోద్వేగాల చిటపటలు ఇండిగో సంక్షోభం తర్వాత మార్కెట్ ఎలా స్పందించిందో చూస్తే భారత గగనయాన రంగం అనిశ్చితి ఎంత తీవ్రమో అర్థమవుతుంది. షేర్ ధర పతనంతో పెట్టుబడిదారులు ఆందోళన చెందినా, సాధారణ ప్రజల సమస్య మాత్రం మరింత సూటిగా మెదులుతుంది. ప్రయాణ ఖర్చులు పెరగటం, టికెట్లు అకస్మాత్తుగా దొరక్కపోవటం, సేవా నాణ్యత పడిపోవడం, మార్గాల ఎంపిక పూర్తిగా సంస్థల ఖజాన, లాభాల లెక్కల ఆధారంగా నిర్ణయించబడటం. విమానయాన రంగంలాంటి కీలక రంగాన్ని పూర్తిగా ప్రైవేటుకు అప్పగించడం ఒక దేశ భద్రతకు, ఆర్థిక స్థిరత్వానికి ముప్పే. విమాన రూట్ల కేటాయింపు, అత్యవసర ఎయిర్‌లిఫ్ట్‌లు, అభివృద్ధి చెందని ప్రాంతాలకు కనెక్టివిటీ వంటి సేవలను ప్రైవేట్ కంపెనీలు తమ బ్యాలెన్స్ షీట్‌లను చూసుకుని మాత్రమే నిర్వహిస్తాయి. అలా లాభం రాకపోతే, ఆ సేవలు నిలిచిపోతాయి. పబ్లిక్ రంగం ఉన్నప్పుడు మాత్రం లాభనష్టాలతో సంబంధం లేకుండా ప్రజా ప్రయోజనాలే కేంద్రంగా నిలిచేవి. ఇది పబ్లిక్ రంగం ప్రాధాన్యతను సాక్ష్యాలతో రుజువు చేసే ముఖ్యమైన ఉదాహరణ. ఇండిగోలో జరిగిన మేనేజ్‌మెంట్ విభేదాలు, వాటాదారుల మధ్య అధికార యుద్ధాలు, అంతర్గత చెత్త పాలన దేశ విమానయాన రంగంలో ఒకే సంస్థ ఆధీనత ఎలా ప్రమాదకారకమో చూపుతున్నాయి. ప్రైవేట్ సంస్థల అప్రతిహత అధికారం, ప్రభుత్వ మౌన సమ్మతి రెండూ కలిపి ప్రజలకే భారమయ్యాయి. ఒక సంస్థ గందరగోళం కారణంగా దేశవ్యాప్తంగా వందల ఫ్లైట్లు ఆలస్యం కావటం అంటే, కొద్దిమంది పెట్టుబడిదారుల మీద దేశం మొత్తం ఆధారపడి ఉన్నదని అర్థం. ఇది అస్వాభావికమైన ఆర్థిక నిర్మాణం. ఇండిగో సంక్షోభం ఒక సంఘటన కాదు, అది ఒక సందేశం. దేశ విమానయాన రంగాన్ని పూర్తిగా ప్రైవేటు ఆధీనానికి అప్పగించినప్పుడు ఏమి జరుగుతుందో ఇది స్పష్టంగా చెబుతోంది. పబ్లిక్ రంగం మరింత బలపడాల్సిన అవసరం ఉంది. విమానయానాన్ని ప్రజా సేవగా తిరిగి నిర్వచించాల్సిన సమయం వచ్చింది. అప్పుడే ప్రజల ప్రయాణం సురక్షితం, అందుబాటు, సమానత్వం కలిగినదిగా ఉంటుంది. లేకపోతే ఇండిగో నేటి సంక్షోభం రేపటి మరింత పెద్ద దుర్ఘటనలకు పునాది మాత్రమే అవుతుంది.

# హక్కుల హననం మానవతకు వ్యతిరేకం



దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి ఏడున్నర దశాబ్దాలు గడిచిపోయ్యాయి. అయినా నేటికీ ప్రజలు న్యాయం కోసం, హక్కుల కోసం ఎదురుచూస్తూనే ఉన్నారు. కోట్లాదిమంది ప్రజలు ఇంకా దారిద్ర్య రేఖకు దిగువనే జీవనం గడుపుతున్నారు. వీరికి హక్కులు, న్యాయం అందించాల్సిన బాధ్యత ఎవరిది.? ప్రపంచంలో బలవంతులు, బలహీనులు అని రెండురకాల వారున్నారు. గతంలోనూ ఉన్నారు. వర్తమానంలోనూ ఉన్నారు. భవిష్యత్తులోనూ ఉంటారు. సహజంగా మానవ నైజం కోరేదేమిటంటే, బలవంతుడైనవాడు తన శక్తిసామర్థ్యాలను దుర్వినియోగం చేయకూడదు. బలహీనుల పట్ల ప్రేమ, దయ, జాలి, సానుభూతి, సహకార వైఖరిని అవలంబించాలి. బలవంతుడి శక్తి, బలహీనుడి అశక్తతను దూరంచేసి, అతడి బలోపేతానికి, ఎదుగుదలకు దోహద పడాలి. కాని ఎక్కువ సందర్భాల్లో ఇలా జరగడంలేదు. బలవంతుల చేతిలోనే అనేక హక్కులు, అధికారాలు ఉండిపోతున్నాయి. బలహీనుడికి వాటిలో కొంతకూడా ప్రాప్తం కావడంలేదు. అడుగడుగునా అన్యాయం, అభద్రత, హక్కుల ఉల్లంఘనే అతనికి ఎదురవుతున్నాయి. తద్వారా హక్కులు అనుభవిస్తున్నవారు, హక్కుల నిరాకరణకు గురైనవారు వేర్వేరు వర్గాలుగా ఏర్పడ్డారు. ఒకవైపు సమస్త వనరులపై అధికారం కలిగిన బలవంతుల వర్గం, మరోవైపు దేనిపైనా ఏ అధికారమూ లేని బలహీనుల వర్గం. ప్రపంచ చరిత్రలో ఇలాంటి అసమానతా దృశ్యాలు అనేకం గోచరిస్తాయి. నిజానికి భూప్రపంచంపై నివసించే ప్రతి మానవుడికీ సహజంగానే కొన్ని హక్కులున్నాయి. మనిషి మనిషిగా జీవించడానికి ఇవి అత్యంత అవసరం. ఇందులో జాతి, కులం, మతం, భాష, ప్రాంతీయతలకు అతీతంగా మనిషిగా జీవించే హక్కు కలిగి ఉండడమే ప్రధాన ఉద్దేశ్యం. అలాంటి మానవ హక్కుల దినాన్ని 1948 డిసెంబర్ 10న ఐక్యరాజ్య సమితి ప్రకటించింది. అప్పటి నుండి ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా డిసెంబరు 10 వ తేదీని అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవంగా జరుపు కుంటున్నారు. ఏవిధమైనటువంటి వివక్షత లేని మానవ సమాజ నిర్మాణమే ఈ అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవ లక్ష్యం. అంటే 1948 కంటే ముందు మానవహక్కుల భావన లేదని అర్థంకాదు. అది ఐక్యరాజ్యసమితి అధికారిక ప్రకటన మాత్రమే. మానవహక్కుల్లో అన్నిటికన్నా అత్యంత ప్రాధాన్యత కలిగిన మౌలిక హక్కు జీవించేహక్కు. దీన్ని కాదనే హక్కు అధికారం ఎవ్వరికీలేదు. దీనిపైన్నే ఇతర హక్కులన్నీ ఆధారపడి ఉంటాయి. ఒకవేళ ఈ హక్కునే గనక భంగపరిచినట్లయితే, ఇక మరే హక్కులూ మిగలవు. భూప్రపంచంలోని సమస్త ప్రజాస్వామిక చట్టాలు దీన్ని ఒక సహజ సిద్ధమైన, ప్రకృతి సిద్ధమైన ప్రాథమిక హక్కుగా గుర్తించాయి. న్యాయశాస్త్రం, చట్టాల ప్రకారం ఏ ఒక్కరినీ ఈ హక్కుకు దూరంచేయడం సాధ్యంకాదు. మానవుడు తాను నివసించే సమాజంలో చలన రహితంగా జీవితం గడపాలని అనుకోడు. క్రియాశీలంగా, ప్రభావ వంతంగా తన పాత్రను పోషించాలని కోరుకుంటాడు. ఇది అతని సహజమైన హక్కు. సమాజం ప్రగతి పథంలో పయనించాలంటే ఇది అవసరం. ప్రతివ్యక్తి తన శక్తి సామర్థ్యాలకనుగుణంగా కృషి చేసే స్వేచ్ఛాయుత అవకాశాలున్నప్పుడే ఇదిసాధ్యం. నేటి ప్రజాస్వామ్య యుగంలో భావ ప్రకటనా స్వేచ్ఛను మానవుడి ప్రాథమిక హక్కుల్లో ఒకటిగా గుర్తించడం జరిగింది. ప్రతి వ్యక్తికీ తనభావాలను, అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తం చేసే హక్కూ, అధికారం ఉంటుంది. అభిప్రాయాలను ప్రకటించడానికి ఎంత స్వేచ్ఛా, అధికారాలున్నాయో, తిరస్కరించడానికి కూడా అంతే హక్కు ఉంటుంది. అయితే ఈ భావ ప్రకటనా స్వేచ్ఛను హద్దులు మీరి వినియోగిస్తే సమాజానికి హానికరం. మానవుడు తన వైయక్తిక జీవితంలో స్వేచ్ఛ, హక్కు కలిగి ఉండాలన్నది అంగీకృత విషయమే. అందులో బయటి వ్యక్తుల జోక్యం ఏవిధంగానూ ఉండకూడదన్నదీ సర్వసమ్మతమే. ఇది అతని హక్కు. ఇందులో జోక్యం చేసుకునే అధికారం ఎవరికీ ఉండదు. ఈ విధంగా సమాజంలో మానవుడికి అనేక హక్కులు ప్రాప్తమైఉన్నాయి. సాధారణంగా ప్రపంచంలో మానవ హక్కుల భావన మాగ్నాకార్టాతో ప్రారంభమైందని చెబుతారు. కాని వేయిన్నర సంవత్సరాల నాడే నాటి ఆటవిక సమాజంలో మానవ హక్కుల్ని నిర్వచించి, మానవులందరికీ హక్కులు ప్రసాదించారు ముహమ్మద్ ప్రవక్త. జాతి, వర్ణం, లింగం, కులం, మతం, భాష, ప్రాంతం, రాజకీయం ..లేదా ఇతర కారణాలతో ఏవిధమైన వివక్షకు గురికాకుండా ఉండే హక్కు, భావ ప్రకటనా సేచ్ఛహక్కు, తనకిష్టమైన మతధర్మాన్ని ఆచరించే, అనుసరించే, ప్రచారం చేసుకునే హక్కు, చిత్రహింసలు, క్రూరత్వం నుండి రక్షణ పొందే హక్కు, వెట్టిచాకిరీ, బానిసత్వం లాంటి దుర్మార్గాల నుండి రక్షణ పొందే హక్కు , సరైన కారణం, రుజువులు, సాక్ష్యాలు లేకుండా నిర్బంధించబడకుండా ఉండేహక్కు, నేరస్తులని అనుమానమున్నప్పటికీ, నిందితులని తేలే వరకు వారు నిరపరాధులే, కేవలం అనుమానం కారణంగా దోషులుగా, నేరస్తులుగా నిర్ధారించే అధికారం ఎవ్వరికీలేదు. ఇదివారిహక్కు. ఒక అభియోగం ఆపాదించబడినప్పుడు, పక్షపాత రహితంగా విచారణ పొందే హక్కు, స్వేచ్ఛగా స్వదేశంలో గాని, విదేశాల్లో గాని పర్యటించే హక్కు, సురక్షిత ప్రాంతంలో ఏకాంతంగా జీవించే హక్కు, ఇవికాక, జీవించే హక్కు, సామాజిక భద్రతాహక్కు, భావ స్వాతంత్ర్యహక్కు, విద్యాహక్కు, పిల్లలు ఆడుకొనే హక్కు, బంధుత్వహక్కు. ప్రజాస్వామ్య హక్కు, కాపీరైటు హక్కు, జాతీయతా హక్కు, ఏ మత ధర్మాన్నయినా స్వీకరించే, ఆచరించే, ప్రచారం చేసుకునే హక్కు. ఇలాంటి అనేక రకాల హక్కులు మానవులకు ఉన్నాయి. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించినప్పుడు యావద్దేశ ప్రజలూ స్వతంత్ర భారతావనిలో తమ భవిష్యత్తు మహోజ్వలంగా ఉండగలదనీ, సకల జనులకూ ఈ సమస్త హక్కులు లభ్యం కాగలవనీ ఆశించారు. భారత రాజ్యాంగ నిర్మాణ సభ సభ్యులు కూడా ప్రజలు కలలు గన్న ఈ సుందర స్వప్నాన్ని సాకారం చెయ్యడానికి డా. బాబా సాహెబ్ అంబేద్కర్ సారధ్యంలో భారత రాజ్యాంగానికి రూపకల్పన చేశారు. భారత దేశాన్ని ఒక సంక్షేమ రాజ్యంగా తీర్చిదిద్దాలని రాజ్యాంగ ప్రదాతలు దీక్షబూనారు. ఈ బృహత్ సంకల్పంతోనే వారు భారత రాజ్యాంగ్యాన్ని ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగంగా మలిచారు. రాజ్యాంగం ఇంత పెద్ద ఉద్గ్రంధం కావడానికి ముఖ్యకారణం, ఇందులో దేశం, దేశ ప్రజల సంక్షేమానికి సంబంధించిన ఒక్కొక్క అంగాన్ని, శాఖను గురించి విపులంగా చర్చించడమే. ఏ ప్రజాస్వామ్య దేశంలోనైనా అతి ముఖ్యమైన, ప్రధానాంగాలు మూడుంటాయి. అవి : శాసన వ్యవస్థ, పాలనా వ్యవస్థ, న్యాయ వ్యవస్థ. ఈ మూడు అంగాలూ సమన్వయంతో పని చేస్తేనే ఏ దేశమైనా సంక్షేమ రాజ్యంగా ఆవిర్భవిస్తుంది. ఈ మూడు వ్యవస్థలు తమ హక్కులు, బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించినప్పుడే ప్రజల హక్కులు పరిరక్షించ బడతాయి. కాని దురదృష్టం ఏమిటంటే, మన దేశంలో ఈ మూడు వ్యవస్థలే ప్రజలకు ఏమాత్రం జవాబుదారీగా వ్యవహరించడంలేదు. అందుకే మానవ సమాజంలో వివక్ష, అణచివేత, అసమానత, హక్కుల ఉల్లంఘన కనబడుతున్నాయి, కొనసాగుతున్నాయి. కంచే చేను మేసిన చందంగా వ్యవస్థే పక్కదారి పడితే ఇక రక్షణ ఎక్కడ ఉంటుది ? చాలా దేశాల్లో మానవ హక్కులకు పూర్తి భరోసా లేని పరిస్థితులు నేటికీ కనిపిస్తున్నాయి. మణిపూర్ లో, ఫలస్తీనా లో ఏంజరిగిందో, ఏం జరుగుతోందో మనం చూస్తున్నాం. రాచరిక , నియంతృత్వ పాలనలు అంతరించి, ప్రజాస్వామ్యాన్ని పూల మాలగా స్వీకరించిన భారత్ లో సైతం మానవ హక్కుల హననం నిరంతరాయంగా కొనసాగుతోంది. యూపీ సహా అనేక రాష్ట్రాల్లో మనమీ దుర్మార్గాలను చూస్తున్నాం. యుద్ధాలతో విలవిల్లాడుతున్న దేశాల్లో, రాచరిక పాలన కొనసాగుతున్న దేశాల్లో మానవ హక్కులకు భద్రత లేదంటే ఒక అర్ధముంది. కాని, ప్రజాస్వామిక దేశాల్లో కూడా మానవ హక్కుల హననం కొనసాగడం కంటే దారుణం ఇంకేముంటుంది.? అతిపెద్ద ప్రజాస్వామిక దేశమని గొప్పలు చెప్పుకొంటున్న భారత్‌లో కొనసాగుతున్న మానవ హక్కుల హననంపై ఐక్యరాజ్య సమితి లాంటి అంతర్జాతీయ సంస్థలు అక్షింతలు వేసినా మన పాలకుల్లో చలనం రాకపోవడం విడ్డూరం, విషాదం. కాని భారత ప్రజలు చేయగలిగింది, తమకు అన్యాయం జరుగుతోందని, తమ హక్కులు ఉల్లంఘించబడుతున్నాయని భావించినప్పుడు, వాటికి సంబంధించిన ప్రత్యేక కోర్టులను, కమిషన్‌లను ఆశ్రయించవచ్చు. కాని ఇదిఅన్ని వేళలా, అందరికీ సాధ్యమయ్యే విషయం కాదు. ఏది ఏమైనా మానవుల్లో నైతిక స్పృహ జాగృతమైననాడు హక్కుల ఉల్లంఘన గురించి భయపడాల్సిన అవసరం ఉండదు. కోర్టులు, చట్టాలు తాత్కాలిక ఉపశమనమే తప్ప శాశ్వత పరిష్కారాలు కావు. పాలకుల్లో పరివర్తన, ప్రజల్లో చైతన్యం వచ్చి, నైతిక విలువలు పరిఢవిల్లిన నాడే హక్కులు పరిరక్షించబడతాయి.

- యండి. ఉస్మాన్ ఖాన్
సీనియర్ జర్నలిస్టు

# జంతువుల హక్కులను పరిరక్షించడం సామాజిక బాధ్యత

**1976లో జరిగిన రాజ్యాంగ సవరణలోని ఆర్టికల్ 51(ఎ) ప్రకారం వన్యప్రాణి సంరక్షణ పౌరుల ప్రాథమిక విధి. ఆదేశిక సూత్రాల్లో కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విధిగా వన్యప్రాణులను సంరక్షించాలని పేర్కొన్నారు. జాతీయ వన్యప్రాణి చట్టం 1972, వన్యప్రాణులను వేటాడటాన్ని పూర్తిగా నిషేధించింది.**

హక్కులు కేవలం మనిషికే కాదు జంతువులకూ ఉండాలన్న ఉద్దేశ్యంతో యూనివర్సల్ డిక్లరేషన్ ఆఫ్ అనిమల్ రైట్స్‌ని ప్రకటించారు. ఈ డిక్లరేషన్‌ని 1998లో ప్రపంచ దేశాలు ఆమోదించాయి. మానవ హక్కుల దినమైన డిసెంబర్ 10న జంతువుల హక్కుల దినంగా చేయడంద్వారా మనుషులు, జంతువులు ఒకటేనన్న సందేశం అందరికీ అందించడమే ఈ దిన ప్రధాన లక్ష్యం. మాంసం కోసం, వినోదం కోసం మానవులు అనేక రకాలుగా జంతువుల ప్రాణాలు తీస్తున్నారు. తమ వృత్తులకు, అవసరాలకు జంతు వులను ఉపయోగించు కుంటూ వాటిని హింసిస్తున్నారు. ఆవు, మేక, గేదె మొదలైన జంతువులు ఎక్కువ పాలు ఇవ్వడం కోసం రసాయనాల ఇంజెక్షన్లు ఇస్తూ వానిని హింసిస్తున్నారు. జంతు సంక్షేమానికి సంబంధించి 1960లో పార్లమెంటులో చట్టం రూపొందింది. ఈ చట్టం ప్రకారం జంతువులను ఉద్దేశ్యపూర్వకంగా గానీ, నిర్లక్ష్యంగా గానీ బంధించినా, ఇబ్బంది కలిగించినా శిక్షార్హులు అవుతారు. 1960 డిసెంబర్ 26 నుంచి ఈ చట్టం అమలులో ఉంది. భూమి మీద మనుషులతో పాటు ఎన్నో రకాల జంతువులూ ఉన్నాయి. వాస్తవానికి మనిషి కంటే ముందే జంతువులు భూమి మీద జీవించాయని సైన్స్ చెబుతోంది. జీవం నుండి జీవం రావడం మాత్రమే కాదు. ఒక జీవ జాతి అదే జీవ జాతి నుండి మాత్రమే ఉత్పన్నం అవుతుంది. అయితే భూమి ఆవిర్భవించిన తరవాత పుట్టిన చాలా జంతు జాతులు ఇప్పుడు లేవు. ఈ ఆధునిక యుగంలోనూ మనకు తెలిసిన ఎన్నో జంతు జాతులు కనుమరుగై పోతున్నాయి. మానవ మనుగడకు అనివార్యమైన జంతు సంపదను పరిరక్షించడం, వృద్ధి చేయడం, ప్రధానంగా జంతువుల హక్కులను కాపాడటం ఈ దినోత్సవ ప్రధాన లక్ష్యం. మానవుడికి, జంతువులకు మధ్య ఉన్న అవినాభావ సంబంధాన్ని ఈ దినోత్సవం తెలియ జేస్తుంది. భారత దేశంలో పశ్చిమ కనుమలు, నల్లమల కొండలు, శేషాచలం కొండలు, హిమాలయాలు, దేశ ఈశాన్య ప్రాంతం విభిన్న జంతు జీవ జాలానికి నిలయంగా ఉన్నాయి. దేశంలో అడవులు అన్యాక్రాంత మవుతున్నాయి. ఒకప్పుడు విశాలంగా ఎక్కడ చూసినా పచ్చదనంతో బాసిల్లే అటవీ ప్రాంతాలు రాను రాను కనుమరుగై పోతున్నాయి. వన్యప్రాణి సంరక్షణ చట్టానికి తూట్లు పొడుస్తూ అటవీ ప్రాణుల వేట యధేచ్ఛగా జరుగుతుంది. వాస్తవానికి మనం జంతువుల ఆవాసాలను నాశనం చేస్తున్నాం. విచక్షణా రహితంగా అడవులు నరుకుతూ వాటి తావులను, మంచినీటి వనరులను ధ్వంసం చేస్తున్నాం. అందుకే అడవి జంతువులు గ్రామాల్లోకీ, పట్టణాల్లోకి వస్తున్నాయి. ఆహారం కోసం మనుషులపై దాడులు చేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితిని మార్చడం కూడా ఈ జంతు దినోత్సవం లక్ష్యాల్లో ఒకటి. జంతువులకు సహజ సిద్ధమైన ఆవాసాలను కల్పించడం, జంతు జాతులను రక్షించడం, వాటి సంక్షేమాన్ని కాపాడటం ఇవే ప్రధానం. జంతు సంరక్షణ కోసం మన ప్రభుత్వాలు ఏటా కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నాయి. అయితే స్మగ్లర్లు, వేటగాళ్లు.. వన్య ప్రాణులు, అరణ్యాల పాలిట శాపంలా తయారయ్యారు.




వీళ్ల దెబ్బకు కీకరారణ్యాలు సైతం మైదానాలుగా మారుతున్న పరిస్థితి. పరిశ్రమల స్థాపన పేరిట పెద్ద ఎత్తున అటవీ భూముల్లో పారిశ్రామిక కార్యకలాపాలు నిర్వహిస్తుండటం కూడా వన్యప్రాణుల మనుగడుకు ముప్పుగా మారింది. దీంతో గూడు చెదిరిన వన్యప్రాణుల జనారణ్యం లోకి వస్తున్న పరిస్థితి. దేశంలోని జంతు సంపదను పరిరక్షించడానికి మొట్టమొదటి సారిగా 1898లో ఆనాటి బ్రిటీష్ ప్రభుత్వం మొదటి పక్షుల అభయారణ్యాన్ని తమిళనాడు లోని వేదాంతంగల్‌లో ఏర్పాటు చేసింది. ఆ తర్వాత 1935లో మొదటి వన్య ప్రాణి జాతీయ పార్కు 'హేలీ'ని ఉత్తరప్రదేశ్‌లో ఏర్పాటు చేశారు. ఇదే పార్కును ఇప్పుడు జిమ్ కార్బెట్ పార్కు అని పిలుస్తున్నారు. ప్రస్తుతం దేశంలో ఉన్న మొత్తం జాతీయ పార్కుల సంఖ్య 102.

ఆనాటి ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ 1972లో వన్య ప్రాణుల సంరక్షణ చట్టాన్ని ప్రవేశపెట్టారు. ఈ చట్టం ప్రకారం వన్య ప్రాణుల వేట నిషేధం. జంతువులపట్ల జాలి, పరితాపములను చూపాలని భారత రాజ్యాంగం 51 ఎ అధికరణం పౌరుల ప్రాథమిక బాధ్యతలను నిర్వచిస్తున్నది. భారత రాజ్యాంగపు 21వ అధికరణం వ్యక్తిగత స్వేచ్ఛ, జీవన హక్కులను ధృవపరుస్తున్నది. భారత పౌరులకు జంతువులను పెంచి పోషించే హక్కును ఈ అధికరణం ధృవపరుస్తున్నది. భారత పార్లమెంటు రూపొందించిన జంతువులపట్ల క్రూరత్వం నివారణ చట్టం సెక్షన్ 11 (1) నుండి (ఓ), ప్రకారం జంతువులను వేటాడటం, స్వాధీనం లేదా పట్టుకోవడం, ఏ జంతువునైనా అవయవమును తొలగించడం లేదా చంపడంవంటి అనేక ఇతర క్రూర చర్యలకు బాధ్యులైన వారిని చట్టం ద్వారా శిక్షిసారు. జంతు రవాణాలో అనవసర హింసకు పాల్పడే వారికి, జంతువులను కిక్కిరిసినట్టుగా వాహనాల్లో నింపేవారికి, జంతువుల కాళ్ళు కట్టేసి వాహనాలపై తీసుకువెళ్ళే వారికి రూ 100 లేదా మూడు నెలల కారాగార శిక్ష లేదా రెండు శిక్షలూ కలిపి విధించవచ్చు. భారత శిక్షా స్మృతి సెక్షను 428 మరియు 429 కింద జంతువులను భయపెట్టడం గాయ పరచడం చట్టవిరుద్ధం. జంతువులను లేదా జంతు సంరక్షకులను భయకంపితులను చేయడాన్ని 1860 భారత శిక్షాస్మృతి సెక్షన్ 503 ప్రకారం తెలిసి లేదా స్పృహతో చేస్తున్న నేరంగా పరిగణిస్తారు. ఇటువంటి వారిని ఎటువంటి వారంటు లేకుండా అదుపులోకి తీసుకోవచ్చు. జంతుసంపదను పరిరక్షించడం, వాటిని వృద్ధి చేయడంతోపాటు జంతువుల హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత. మానవ మనుగడకు అనివార్యమైన జంతు సంపదను పరిరక్షించడం, వృద్ధిచేయడం, జంతువులకూ తగిన గౌరవాన్ని అందజేయడం అందరి బాధ్యత. జంతువులపట్ల మరింత మానవీయంగా ప్రవర్తించడం, ఈ స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయడం అవసరం, అనివార్యం...

రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# పెన్ను గన్నులతో పోరాడిన యోధుడు రావెళ్ల వెంకట రామారావు

నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేక పోరాటంలో పాల్గొన్న ఎందరో పోరాట యోధులు, త్యాగ ధనులు ఎన్నో పోరాట పంథాలను ఎన్నుకున్నారు. అలాంటి వారిలో రావెళ్ళ వెంకట రామారావు ఎన్నదగిన యోధుడు. తన పెన్ను, గన్ను ద్వారా ప్రజల్లో చైతన్యాన్ని, పోరాట స్ఫూర్తిని కల్పించి ఎందరికో మార్గ నిర్దేశనం చేశాడు. ఆయన తొలితరం కవి. సాయుధ దళ కమాండర్.

రావెళ్ళ వెంకట రామారావు (జనవరి 31, 1927 డిసెంబర్ 10, 2013) తెలంగాణ గర్వించ తగిన సాయుధ పోరాట యోధుడు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించడంతో పాటు, తన రచనలు, పాటల ద్వారా ప్రజలను చైతన్య పరిచాడు.

అయన ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం గోకినేపల్లిలో 1927, జనవరి 31 న రైతు కుంటుంబంలో లక్ష్మయ్య, సుబ్బమ్మ దంపతులకు జన్మించాడు. భూమి కోసం, భుక్తి కోసం, నిజాం రాచరిక పాలనకు చరమగీతం పాడేందుకు, నైజాం దమన కాండ అంతం కోసం తుపాకి పట్టి దళ కమాండర్‌గా ముందుకు దూసుకు వెళ్ళాడు. విద్యార్థి దశలోనే కమ్యూనిస్టు పార్టీ పట్ల ఆకర్షితుడై, రావెళ్ల 1944 లో ఆంధ్ర మహాసభలో చేరాడు. 1947 ప్రాంతంలో "నవభారత", "స్వతంత్ర భారత" పత్రికలలో నైజాంపాలనను విమర్శిస్తూ అభ్యుదయ జానపద శైలిలో రచనలకు శ్రీకారం చుట్టాడు. తెలంగాణ సాయుధ పోరాటం సమయంలో "తొలిదశ కమాండర్"గా పెన్నూ గన్నూ చేతబట్టి బరిలోకి దూకి పీడిత ప్రజల పక్షాన నిలిచి పోరాడాడు. రహస్య జీవితం గడుపుతూ పోరాట ఉద్యమం నిర్వహించాడు. 1948 అక్టోబర్ నుంచి 1952 డిసెంబర్ వరకు గుల్బర్గా, ఔరంగాబాద్, బీడ్, ఢిల్లీ, ఖమ్మం తదితర జైళ్లలో గడిపి...జైళ్లలో దుస్థితిని మార్చాలని 16 రోజులు నిరాహార దీక్ష చేపట్టడం ద్వారా చదవడం, రాయడం సౌకర్యాన్ని సాధించాడు. ఢిల్లీ కేంద్ర కారాగారంలో ప్రముఖ కమ్యూనిస్టు నేత ఇంద్రజిత్ గుప్తా, మణిపూర్ మాజీ ముఖ్యమంత్రి దశరథదేవ్, కే ఎన్ సింగ్, బర్ధన్, కెప్టెన్ మహ్మద్ తదితరులు రావెళ్లకు సహచరులుగా ఉన్నారు. 1952 డిసెంబర్ 8వ తేదీన ఆయన జైలు నుంచి విడుదల అయ్యాడు. నేలకొండపల్లి మండలం బోదుల బండలో క్యాంపు నిర్వహణ సమయాన ఓ సైనికుడు జరిపిన కాల్పుల్లో ఒక తూటా రావెళ్ల శరీరంలోకి దూసు కెళ్లింది. అయినప్పటికీ శక్తినంతటినీ కూడగట్టుకుని ఆయన కాల్పులు సాగించి, సైనికులను పలాయనం చిత్తగించేలా చేశాడు. "జయశ్రీ" అనే కలం



పేరుతో 1947లో తన రచనా వ్యాసంగాన్ని ప్రారంభించి, తర్వాత... పురాతన్, క్రిషిక్, తెలంగాణ్యుడు, ఆర్.వి.ఆర్. పేరుతో ఎన్నో రచనలు చేశాడు. తన ఇంటినే ఓ కవితా కుటీరంగా మలుచు కున్నడు. ఆతరువాత గోకినేపల్లి కవిత కుటీరంలో నిరాడంబర జీవితం గడుపుతూ రచనలు సాగించాడు. రావెళ్ల పద్యరచనతో పాటు అనేక వచన రచనలు కూడా చేశాడు. తెలుగు, ఉర్దూల్లో అద్భుతంగా రాయడంతో పాటు అనర్గళంగా మాట్లాడే వాడు. దాశరథి, ఆరుద్ర, శ్రీశ్రీ తదితర ప్రముఖుల సహచరుడు. రావెళ్ల కవితా ఖండికల్లో పల్లెభారతి, జీవనరాగం, అనలతల్పం, రాగజ్యోతులు, చైతన్య స్రవంతి తదితరాలు ఆయన పేరెన్నిక గన్న రచనలు. "మధుర కవి", "కర్షక కవి" అనే బిరుదులను పొందాడు. అలాగే "గురజాడ సాహితీ అవార్డు", "దాశరథీ సాహితీ పురస్కారం", "జాషువా సాహితీ అవార్డు"లను అందుకున్నాడు.

"కదనాన శత్రువుల కుత్తుకలనవలీల
నుత్తరించిన బలోన్మత్తులేలిన భూమి వీరులకు కాణాచిరా.. తెలంగాణ ధీరులకు మొగసాలరా...
భూగర్భమున నిధులు.. పొంగిపారెడి నదులు
శృంగార వనతతులు.. బంగారముల పంట
నా తల్లి తెలంగాణరా.. వెలలేని నందనోద్యానమ్మురా...
కలుపు మొక్కలు ఏరేస్తేనే చేనుకు బలం..రజాకార్లను తరిమేస్తే తెలంగాణకు వరం"...అంటూ తెలంగాణ వీరులకు కాణాచిగా, తరగని నిధులు, నదులతో రత్నగర్భగా ఉన్న స్థితిని, రజాకార్లను తరిమే యాల్సిన అవసరాన్ని పరమాద్భుతంగా కవిత్వీకరించాడు.

2013, డిసెంబర్ 10 న గ్రామీణ ప్రాంతంలో జీవించిన గొప్ప ప్రజా కవి, గోకినపల్లి లోని తన స్వగృహంలో తుదశ్వాస వదిలాడు.

రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# తెలంగాణ సాంస్కృతిక పునరుజ్జీవ కారకులు రావిచెట్టు రంగారావు

**నిజాం ఇలాకాలో తొలి తెలుగు గ్రంథాలయ స్థాపకులు రావిచెట్టు రంగారావు**

నిజాం రాజ్యంలో తొలి తెలుగు గ్రంథాలయం స్థాపన ఎప్పుడు ఎక్కడ జరిగిందో చాలా మందికి తెలియదు. అప్పటి రాంకోఠిలోగల రావిచెట్టు రంగారావు బంగాళాలో స్థాపించడం జరిగింది. నాటి వ్యవస్థాపక సమావేశానికి పాల్వంచ, భద్రాచలం సంస్థానా ధిపతి రాజా పార్థసారథి అప్పా రావు అధ్యక్షత వహించారు. ఆ గ్రంథాలయం తొలి అధ్యక్షుడుగా రాజానాయని వెంకట రంగారావు బహదూర్, కార్యదర్శిగా రావి చెట్టు రంగారావు ఎన్నికయ్యారు. మరు నాటి నుంచే రంగారావు తెలుగు గ్రంథాలయ ఆవశ్యకతను తెలుగు ప్రజానీకానికి వివరించి చెబుతూ, మంచి గ్రంథాల సేకరణకు ఉపక్రమించారు.

1897 సంవత్సరంలో రంగారావు కొందరు మరాఠీ మిత్రుల సహ కారంతో చతుర్వేదములు, దశోపనిషత్తులు, అష్టాదశ పురాణములు, కావ్యాలు, నాటకాలు, ఇతర సంస్కృత గ్రంథాలతో కూడిన 'శ్రీ శంకర భగవద్ పూజ్య పాద గీర్వాణ మంజూష' అనే గ్రంథాలయాన్ని తమ ఇంటిలోనే నిర్వహించేవాడు. తొలుత కొంతకాలం తమ బంగళా లోనే నిర్వహించబడ్డ భాషా నిలయానికి రావిచెట్టు సహధర్మచారిణి లక్ష్మీ నరసమ్మ సేవలను అందించేది. ఆమెనే శ్రీ కృష్ణ దేవరాయ ఆంధ్రభాషా నిలయముకి అవసరమైన ఇల్లు కొనడానికి 3,000 రూపాయలు విరాళ మివ్వగా, ఆ డబ్బుతో ఇప్పుడు సుల్తాన్ బజార్ లో భాషా నిలయం భవనం ఉన్న చోటనే 1910లో ఒక పెంకుటిల్లు కొని, కొన్ని మార్పులు చేసి అందులో గ్రంథాలయం నెలకొల్పడం విశేషం. రావిచెట్టు రంగారావు (డిసెంబర్ 10, 1877 జూలై 3, 1910) తెలంగాణలో విద్యావ్యాప్తికి విశేష కృషి చేసిన ప్రముఖులు. రంగారావు 1877, డిసెంబర్ 10 న నరసింహా రావు, వేంకమాంబ దంపతులకు నల్లగొండ జిల్లా, దండంపల్లి గ్రామంలో జన్మించారు. తల్లిదండ్రులు చిన్నతనంలోనే మరణించారు. ఆయన వివాహం 13వ యేట లక్ష్మీ నరసమ్మతో జరిగింది. తల్లిదండ్రుల ఆస్తిపాస్తులు మొత్తం రంగారావుకు సంక్రమించగా, తండ్రి నుంచి సంక్రమించిన 'మున్సబుగిరి' స్వీకరించి 'మున్సబుదారు' అయ్యారు. తెలుగుతో పాటు హిందీ, మరాఠీ, ఇంగ్లీషు, సంస్కృతం భాషలు నేర్చుకున్నారు. తెలుగంటే వారికి వల్లమాలిన అభిమానం. మత, సాంఘిక, రాజకీయాల్లోనూ వారికి సరైన అవగాహన ఉండేది. రంగారావు, కొమర్రాజు లక్ష్మణరావుతో కలసి శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయం, పిమ్మట విజ్ఞాన చంద్రికా గ్రంథమండలిని స్థాపించారు. సంస్కృత భాషపై ఆయనకు ఎనలేని గౌరవం. ఒక సంస్కృత గ్రంథాలయాన్ని స్థాపించి, దాని అభివృద్ధికి తోడ్పడి "శ్రీ శంకర భగవత్పూజ్యపాద గీర్వాణరత్న మంజూష" అన్న పేరుతో సంస్కృత గ్రంథాలయాన్ని ఆ గ్రంథాలయంలో కలిపారు. అందులో చతుర్వేదాలు, దశోపనిషత్తులు, అష్టాదశ పురాణాలు, కావ్యాలు, నాటకాలు ఇత్యాది సంస్కృత ప్రబంధాలెన్నో కొనుగోలు చేసి సేకరించి పాఠకుల సౌకర్యార్థం ఉంచారు. ఆ గ్రంథా లయం తాలూకు రెండువేల రూపాయల విలువపై వచ్చే వడ్డీతో ప్రతియేట కొత్తగా వచ్చే సంస్కృత గ్రంథాలు కొనుగోలు చేసేవారు. అలా గ్రంథాలయం మొదట రంగారావు ఇంట్లోనే స్థాపించబడింది. దాదాపు ఐదేండ్లపాటు కార్యదర్శిగా ఉన్నారు. ఎందరో దాతలవద్దకు వెళ్ళి చందాలు వసూలు చేసి, ఆరువందల రూపాయలు నిలువ చేశారు.

హైదరాబాద్ లో శ్రీకృష్ణదేవరాయల పేరిట గ్రంథాలయం స్థాపించినట్టే, 1904 జనవరి 26న రాజానాయిని వెంకటరంగారావు బహద్దూర్ సహకారంతో హనుమకొండ లో 'రాజరాజ నరేంద్ర' గ్రంథాలయాన్ని 1904 లో స్థాపించారు. ఆ గ్రంథా లయం కోసం అనేక ముద్రణా లయాలకు, గ్రంథ విక్రయ శాలలకు లేఖలు వ్రాసి అనేక గ్రంథాలు ఉచితంగా, కొన్ని సగం ధరకు, మరికొన్ని పాతికశాతం ధరకు తెప్పించి ఇచ్చారు. హనుమ కొండలో బ్రిటిష్ పోస్టాఫీసు లేనందున గ్రంథాలను, పత్రికలను తమ పేరున హైదరాబాద్‌కు తెప్పించి హనుమకొండకు పంపేవారు. అంతే కాకుండా భాషా నిలయానికి స్వంత గృహవసతి కల్పించడానికి కూడా రంగారావు చాలా కృషి చేశారు. మునగాల రాజు, కొమర్రాజు లక్ష్మణరావుల సహచర్యంతో రంగారావు మద్రాసుకు తరచూ వెళ్ళేవారు. అక్కడ 1905 లో విజ్ఞాన చంద్రికా గ్రంథ మండలి స్థాపించి పుస్తక ప్రచురణలు ప్రారంభించాలని నిర్ణయించారు. ముద్రణ మద్రాసులో లక్ష్మణరావు పర్యవేక్షణలో ఉండగా పుస్తకాలను చందాదారులకు చేర్చడం, వ్యాపార, రవాణా కార్యక్రమాలను రంగారావు హైదరాబాద్ నుండి స్వయంగా చేపట్టారు. కుటుంబ మంతా మద్రాసుకు తరలి వెళ్లి ఆర్నెల్లపాటు అక్కడే నివసిస్తూ గ్రంథ మండలిని అభివృద్ధికి కృషి చేశారు. రావిచెట్టు స్వదేశీ ఉద్యమాన్ని బలపరిచి, స్వదేశంలో తయారైన వస్తువుల ప్రచారానికి దృఢ సంకల్పంతో పనిచేశారు. భాషా నిలయానికి పత్రికలు, కొత్త గ్రంథాలు తెప్పించినంత మాత్రాన మాతృభాషాభివృద్ధి జరుగదని భావించి, భాషా నిలయానికి అనుబంధంగా ఒక పాఠశాలను నెలకొల్పి కొత్త పద్ధతిలో చరిత్ర, భూగోళం, గణితం మొదలైనవి తెలుగులోనే బోధించాలని ఆలోచన చేశారు. దానితో పది, పన్నెండు వేలమంది విద్యార్థులతో ఒక పాఠశాల ప్రారంభించారు. కానీ సభ్యులు చేసిన వాగ్దానాలు ఆచరణకు నోచుకోలేదు. రంగారావు చొరవ తీసుకుని, చందాల కోసం తిరుగలవలసి వచ్చింది. విద్యార్థులకు పలకలు, బలపాలు, పుస్తకాలు కొనిచ్చారు. ఫలితం లేక ఆ పాఠశాల మూత పడి పోయింది. లక్ష్మీ నరసమ్మ కూడా విద్యా వికాసానికి, సాంఘిక కార్యక్రమాలతో భర్తతో పాటు పాల్గొనేవారు. స్త్రీ విద్యకై ఇద్దరూ పాటు పడ్డారు. స్త్రీలకు కుట్టు పనులు మొదలయినవి నేర్పించి వారిలో నైపుణ్యాన్ని పెంచాలనీ విద్యాభివృద్ధి చేయూత లక్ష్యంతో 'ఆంధ్రమహిళా సంఘాన్ని స్థాపించి లక్ష్మీ నరసమ్మనే దాని మొదటి అధ్యక్షురాలుగా బాధ్యతల్ని చేపట్టారు. ప్రతి శుక్రవారం వారి ఇంట్లోనే స్త్రీ విద్య, శిశుపోషణ, గృహ నిర్వహణ, పాతివ్రత్యము, ఐకమత్యము మొదలయిన అంశాలపై ఉపన్యాస కార్యక్రమాలు నిర్వహించే వారు. 1908 సంవత్సరంలో మూసీనదికి భయంకరమైన వరదలు వచ్చి హైదరాబాదు నగరాన్ని ముంచి వేయగా, ఎంతో ధన, ప్రాణనష్టం జరిగింది. ఆపద కాలంలో రంగారావు హైదరాబాద్ నగర ప్రజలకు సహాయపడి, నిరాశ్రయులైన వారికి, వసతి సౌకర్యాలు కల్పించారు. వీరు ఎంతోమంది పేద విద్యార్థులను తన ఇంట్లో వుంచు కొని ఉన్నత చదువులు చెప్పించారు. అలా వారి సహాయంతో పైకివచ్చిన వారిలో ఆదిరాజు వీరభద్రరావు లాంటి వారు ఉన్నారు. రావిచెట్టు రంగారావు జీవిత చరిత్రను ఆదిరాజు వీరభద్రరావు 1910 లో 'జీవిత చరితావళి' అనే గ్రంథంలో నిక్షిప్తం చేశారు. ఇది విజ్ఞాన చంద్రికా గ్రంథమండలి పక్షాన 1911 లో ప్రచురితమైంది. మాతృభాష, గ్రంథాలయాల అభివృద్ధి కోసం, సర్వస్వము ధారపోసిన రంగారావు తన ముప్ఫై మూడో ఏటనే 1910 జూలై 3వ తేదీన ఆకస్మికంగా కన్నుమూశారు.

.రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# గోవా నైట్‌క్లబ్ ట్రేడ్ లైసెన్స్ 2024లోనే పూర్తి..!



గోవా నైట్‌క్లబ్ అగ్నిప్రమాదం ఈతితీవ) పై దర్యాప్తును అధికారులు ముమ్మరం చేశారు. ఈ క్రమంలో 'బిర్క్ బై రోమియో లేన్' నైట్‌క్లబ్ గురించి కీలక విషయం వెలుగులోకి వచ్చాయి. ఈ క్లబ్‌కు సంబంధించిన ట్రేడ్ లైసెన్స్ 2024లోనే పూర్తయినట్లు తెలుస్తోంది. 2024 మార్చిలోనే ఈ నైట్‌క్లబ్ ట్రేడ్ లైసెన్స్ గడువు ముగిసింది. అయినప్పటికీ.. దీని నిర్వహణ ఇంకా కొనసాగుతుంది.


నిబంధనల ప్రకారం.. దీనిపై చర్యలు తీసుకునే అధికారం అక్కడి పంచాయతీ అధికారులకు ఉంది. అయినా వారు ఆ క్లబ్ గురించి పట్టించుకోకపోవడం గమనార్హం. ఇక, ప్రమాదంలో మరణించిన వారిలో 20 మందిని గుర్తించి వారి స్వస్థలాలకు తరలించినట్లు అధికారులు తెలిపారు. ఇక, ఈ క్లబ్ నిర్వాహకుల మధ్య వివాదాలు ఉన్నాయని, దీని కూల్చివేతకు గతంలో నోటీసులు జారీ చేశామని స్థానిక సర్పంచి రోషన్ రెడ్కర్ ఇప్పటికే పేర్కొన్న సంగతి తెలిసిందే. అయితే, కొంతమంది అధికారులు దానిని అడ్డుకున్నట్లు ఆయన తెలిపారు.

ఇక, ఆదివారం తెల్లవారుజామున క్లబ్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో 25 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై మెజిస్టీరియల్ విచారణకు నలుగురు సభ్యులతో కూడిన కమిటీని ప్రభుత్వం ఏర్పాటుచేసింది. ఈ క్రమంలో రోమియో లేన్ పేరుతో ఉన్న మరో రెండు వాణిజ్య సంస్థలను కూడా అధికారులు సీజ్ చేశారు. ఈ నైట్‌క్లబ్ యజమానులైన గౌరవ్ లూథ్రా, సౌరభ్ లూథ్రాలను అరెస్ట చేసేందుకు అధికారులు ప్రయత్నించారు. అయితే, ఘటన జరిగిన వెంటనే వారు విదేశాలకు పారిపోయినట్లు వెల్లడైంది. వారిని వీలైనంత త్వరగా పట్టుకునేందుకు గోవా పోలీసులు సీబీఐలోని ఇంటర్‌పోల్ విభాగంతో సమన్వయం చేసుకునేందుకు అవసరమైన చర్యలు చేపట్టారు.

## లాభసాటిగా ఉన్నచోట నుంచే భారత్ చమురు కొంటుంది

మాస్కో: భారత్ ఒక సార్వభౌమ దేశమని, ఎక్కడ లాభదాయకంగా ఉందనుకుంటే అక్కడి నుంచి చమురు కొనుగోలు చేసే స్వేచ్ఛ ఆ దేశానికి ఉందని రష్యా అధ్యక్ష భవనం క్రెమ్లిన్ పేర్కొంది. భారత్ తన ఆర్థిక ప్రయోజనాలను కాపాడుకునే విధానానికి కట్టుబడి ఉంటుందని ఆశాభావం వ్యక్తంచేసింది. రష్యా నుంచి చమురు కొంటోందన్న అక్కసుతో అమెరికా.. ఇండియా నుంచి వస్తున్న ఎగుమతులపై అదనంగా 25 శాతం సుంకాలను విధించిన సంగతి తెలిసిందే. ఆ నెల చివరినాటికి దాన్ని 50 శాతానికి పెంచింది. ఇటీవల భారత్‌లో పర్యటించిన రష్యా అధ్యక్షుడు పుతిన్.. ప్రధాని మోదీతో చర్చల అనంతరం విలేకరులతో మాట్లాడుతూ చమురు అంశాన్ని కూడా ప్రస్తావించారు. భారత్‌కు నమ్మకమైన ఇంధన సరఫరాదారుగా రష్యా కొనసాగుతుందని పేర్కొన్నారు. "నాకు తెలిసినంతవరకూ భారత్.. తన ఆర్థిక ప్రయోజనలకు అనుగుణంగా నడుచుకుంటుంది" అని క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రీ పెస్కోవ్ సోమవారం పేర్కొన్నారు.

# భారత్ బియ్యంపై అదనపు సుంకాలు



ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందానికి సంబంధించి భారత్– అమెరికా చర్చలకు సిద్ధమవుతుండగా ఓ కీలక పరిణామం చోటుచేసుకుంది. భారత్ నుంచి దిగుమతయ్యే బియ్యం (ఎనిటతిజీని తీతిఇంవ)పై అదనపు సుంకాలు విధించాలనే యోచనలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (ఆనీనిజీశ్రీట ంతీబీఎజూ) ఉన్నట్లు తెలుస్తోంది. చౌకైన విదేశీ వస్తువులు అమెరికా ఉత్పత్తిదారులను దెబ్బతీస్తున్నాయని అక్కడి రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో ట్రంప్ అదనపు సుంకాల గురించి యోచిస్తున్నట్లు మీడియాలో కథనాలు వస్తున్నాయి. అమెరికా రైతుల కోసం 12 బిలియన్ డాలర్ల బెయిల్ అవుట్ ప్యాకేజీ ప్రారంభానికి వైట్‌హౌస్‌లో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఇందులో పాల్గొన్న ట్రంప్ మాట్లాడుతూ.. పలు దేశాలు చౌక ధరలకే బియ్యాన్ని అమెరికా మార్కెట్‌లోకి డంప్ చేస్తున్నాయంటూ వస్తున్న వాదనలను తమ ప్రభుత్వం పరిశీలిస్తుందన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న కొందరు రైతులు సబ్సిడీ బియ్యం దిగుమతులు అమెరికా మార్కెట్‌లను దెబ్బతీస్తున్నాయని, దేశీయ ధరలను తగ్గిస్తున్నాయని వాదించారు. దీనిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ట్రంప్ మాట్లాడుతూ.. వారు (పలు దేశాలను ఉద్దేశిస్తూ) మోసం చేస్తున్నారని.. సుంకాల విధింపు మార్గాన్ని అనుసరించవచ్చని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా కెనడా నుంచి ఎరువుల దిగుమతుల పైనా ఆయన ప్రస్తావించారు.ఓ రైస్‌మిల్ సీఈఓ మెరిల్ కెన్నెడీ మాట్లాడుతూ.. అగ్రరాజ్యానికి తమ ఉత్పత్తులను డంప్ చేస్తున్న దేశాల్లో భారత్, థాయ్‌లాండ్ (ంష్ట్రజీతిశ్రీజీనిట), చైనాలు ప్రధానంగా ఉన్నాయన్నారు. చైనా (అష్ట్రతినిజీ) వస్తువులు ఏకంగా ప్యూర్టోరికోలోకి కూడా వెళ్తున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. అనేక సంవత్సరాలుగా తామే ప్యూర్టోరికోకు బియ్యం ఎగుమతులు చేయడం లేదని వెల్లడించారు. వీటన్నింటివల్ల దక్షిణాదిలో తాము అనేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు విధించిన సుంకాలు పని చేస్తున్నాయని.. అయితే, వాటిని రెట్టింపు చేయాలని వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో ట్రంప్ మాట్లాడుతూ.. వివిధ దేశాలపై విధించిన సుంకాలను పెంచాలా అని అడిగారు. ఇందుకు రైతులు బదులిస్తూ ఇతర దేశాల నుంచి వచ్చే ఉత్పత్తులను నియంత్రించాలని కోరారు. అమెరికా రైతుల ఉత్పత్తులను దెబ్బతీసేలా ఉన్న దేశాల జాబితాను సమర్పించాలని వాణిజ్య కార్యదర్శి స్కాట్ బెసెంట్‌ను ట్రంప్ ఆదేశించారు. స్కాట్ బెసెంట్ మాట్లాడుతూ.. వీటిలో భారత్, థాయ్‌లాండ్, చైనాలు ముందున్నాయన్నారు. మరిన్ని దేశాలు కూడా ఉన్నాయని, దీనికి సంబంధించి పూర్తి జాబితా అందిస్తామని తెలిపారు. వీటిపై సత్వరం చర్యలు తీసుకుంటామని ట్రంప్ హామీ ఇచ్చారు. భారత్‌తో వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన చర్చల ప్రారంభానికి ముందే ట్రంప్ అదనపు సుంకాల గురించి ఆలోచనలు చేయడం గమనార్హం. ఇక, భారత్– అమెరికాల మధ్య ట్రేడ్ డీల్‌కు సంబంధించిన చర్చలు ఈనెల 10 నుంచి దిల్లీలో జరగనున్నాయి. ఇందులో పాల్గొనేందుకు అమెరికా డిప్యూటీ వాణిజ్య ప్రతినిధి రిక్ స్విట్జర్ నేతృత్వంలోని ప్రతినిధుల బృందం మన దేశంలో పర్యటించనున్నారు. ఈ చర్చల్లో భారత్ తరఫున వాణిజ్య కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ పాల్గొనున్నారు.

# అనంతనాగ్ అడవుల్లో రహస్య స్థావరాలు



దిల్లీ : లో పేలుడు (ఆవశ్రీష్ట్రతి ఃశ్రీజీబలి అజీబవ) కేసును దర్యాప్తు చేసే కొద్దీ అనేక విషయాలు బయటపడుతున్నాయి. ఈ కేసుకు సంబంధించిన ఓ విషయంలో జాతీయ దర్యాప్తు సంస్థ (ఔఎం) మంగళవారం జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా అటవీ ప్రాంతంలో సోదాలు నిర్వహించినట్లు అధికారులు వెల్లడించారు. ఉగ్ర కుట్ర కేసులో అరెస్టైన వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్ నిందితులు డాక్టర్ అదీల్ అహ్మద్, జాసిర్ బిలాల్‌లను పోలీసుల సహాయంతో ఎన్ఐఏ అధికారులు అనంత్‌నాగ్‌కు తీసుకువచ్చినట్లు తెలుస్తోంది.

అనంత్‌నాగ్ జిల్లాలోని మట్టన్ అటవీ ప్రాంతంలో ఉగ్ర ముఠాలు ఆశ్రయం పొందే పలు రహస్య స్థావరాల సమాచారాన్ని నిందితులు అధికారులకు తెలిపినట్లు సమాచారం. వారు వెల్లడించిన వివరాల ఆధారంగా అటవీ ప్రాంతం నుంచి కొన్ని అనుమానిత వస్తువులు స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఇంకా దర్యాప్తు కొనసాగుతోందన్నారు. ఈ కేసుతో సంబంధమున్న మరికొందరిని అదుపులోకి తీసుకునేందుకు స్థానిక పోలీసులు, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (అఖీఖఈ) మద్దతుతో జమ్మూకశ్మీర్‌లోని వివిధ ప్రదేశాల్లో సోదాలు జరుపుతున్నట్లు వెల్లడించారు. మరోవైపు ఈ కేసులో అరెస్టైన అనుమానితులకు సంబంధించిన ప్రదేశాల్లో సోదాలు నిర్వహిస్తున్నారు.

# ఇండిగో సంక్షోభం..

## దేశవ్యాప్తంగా విమానాశ్రయాల్లో తనిఖీలు



ఇండిగో సంక్షోభం (ఎనిటతిఉనీ ఇతీతిబతిబ) ఇంకా కొనసాగుతూనే ఉంది. రెండు, మూడు రోజుల నుంచి పరిస్థితులు మెరుగుపడుతున్నా వందల సంఖ్యలో విమానాలు ఇంకా రద్దవుతూనే ఉన్నాయి. దీంతో దేశవ్యాప్తంగా ఉన్న విమానాశ్రయాల్లో పరిస్థితులను అంచనా వేయడానికి తనిఖీలు చేపట్టాలని (ఔజీబితినీనిలితిటవ ంతితీజూనీతీబి ఎనిబజూవఇబితినీనిబ) సీనియర్ అధికారులకు విమానయాన నియంత్రణ సంస్థ డీజీసీఏ (ఆఉఅం) ఆదేశాలు జారీ చేసింది. విమానాశ్రయాలను వ్యక్తిగతంగా సందర్శించి, విమానాల కార్యకలాపాలను పరిశీలించి, ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని సూచించింది. ఈ తనిఖీలలో భాగంగా ప్రయాణికులు లేవనెత్తే సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించింది.

ఇండిగో సంక్షోభం వంటి పరిస్థితులు భవిష్యత్తులో తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని పౌర విమానయాన శాఖ కార్యదర్శి సమీర్‌కుమార్ సిన్హా పేర్కొన్నారు. ఇండిగో సంక్షోభం తలెత్తిన వెంటనే ప్రభుత్వం స్పందించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని.. ఎయిర్‌లైన్స్, విమానాశ్రయాల్లోని ఇతర అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించడం వల్ల సమస్యను త్వరగా కొంతమేరకు పరిష్కరించగలిగామన్నారు. ఇతర విమానయాన సంస్థలు విమాన ఛార్జీలను పెంచకుండా పరిమితులు విధించినట్లు తెలిపారు. సంక్షోభంపై ప్రస్తుతం జరుగుతున్న దర్యాప్తు నివేదిక 15 రోజుల్లో అందుబాటులోకి వస్తుందన్నారు. హైటెన్షన్ తీగలను ఢీకొని కూలిన 'విమానం'.. అంధకారంలో 90 గ్రామాలు!ప్రస్తుతం చేపట్టిన ప్రత్యేక తనిఖీ డ్రైవ్‌లో భాగంగా పలువురు సీనియర్ అధికారులు ముంబయి, బెంగళూరు, హైదరాబాద్, కోల్‌కతా, చెన్నై, అహ్మదాబాద్, పుణె, గువాహటి, గోవా, తిరువనంతపురం విమానాశ్రయాల్లో ప్రత్యక్ష తనిఖీలు చేపట్టినట్లు పౌర వైమానికశాఖ కార్యదర్శి సమీర్‌కుమార్ సిన్హా తెలిపారు. విమానాల ఆలస్యం, రద్దు వల్ల ప్రభావితమైన ప్రయాణికులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, రిఫండ్ వంటి విషయాలపై సంబంధిత వాటాదారులందరితో సంప్రదింపులు జరిపినట్లు పేర్కొన్నారు.సర్వీసుల్లో స్వల్ప మెరుగుదల..ఎన్నో అడ్డంకులు ఉన్నప్పటికీ తమ సర్వీసుల్లో మెరుగుదల కనిపిస్తుందని విమానయాన సంస్థ ఇండిగో వెల్లడించింది. డిసెంబర్ 8న తమ నెట్‌వర్క్‌లోని అన్ని గమ్యస్థానాల్లో కలిపి దాదాపు 1,800 విమానాలను నడిపినట్లు ప్రకటించింది. విమానాల సర్వీసులపై ప్రయాణికులకు ముందస్తు నోటిఫికేషన్లు పంపుతున్నట్లు తెలిపింది. కార్యకలాపాలను మరింత మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొంది.

## కేంద్రానికి మాత్రమే పుదుచ్చేరి, తమిళనాడు వేర్వేరు

**: టీవీకే అధినేత విజయ్**

పుదుచ్చేరి: కరూర్ తొక్కిసలాట ఘటన అనంతరం టీవీకే అధినేత విజయ్ (ంఎఐ ఇష్ట్రతివట ఎతీతీజీఎ) మొదటిసారి ప్రజల ముందుకు వచ్చారు. పుదుచ్చేరిలో నేడు నిర్వహించిన బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. సభలో విజయ్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వానికి మాత్రమే పుదుచ్చేరి, తమిళనాడు వేర్వేరని.. కానీ తామంతా కలిసే ఉన్నామన్నారు. పుదుచ్చేరికి మద్దతు ఇవ్వడం తన బాధ్యత అని పేర్కొన్నారు. సీఎం రంగసామి నేతృత్వంలోని అక్కడి ప్రభుత్వం డీఎంకే ప్రభుత్వం వంటిది కాదని.. ప్రతిపక్ష పార్టీలతోనూ నిష్పక్షపాతంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రత్యర్థి అయినా తమ పార్టీ నిర్వహిస్తున్న ర్యాలీకి అడగగానే భద్రత కల్పించిందని తెలిపారు. రాష్ట్ర పాలనకు సంబంధించిన విషయాలను తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ పుదుచ్చేరి ప్రభుత్వం నుంచి నేర్చుకోవాలని.. కానీ ఆయన ఎప్పటికీ నేర్చుకోరని విజయ్ అసహనం వ్యక్తంచేశారు. వచ్చే ఏడాది జరగనున్న రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకేకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. దివంగత మాజీ సీఎం ఎం.జి.రామచంద్రన్‌కు పుదుచ్చేరితో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేస్తూ.. ఆ కేంద్ర పాలిత ప్రాంతానికి పూర్తి రాష్ట్ర హోదా ఇవ్వాలని పునరుద్ఘాటించారు. తమకు రాష్ట్ర హోదా కల్పించాలని కోరుతూ పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నో సంవత్సరాల నుంచి 16 తీర్మానాలను ప్రవేశపెట్టినా.. కేంద్రం పట్టించుకోవట్లేదని విమర్శించారు.

# బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ నేతలతో జెలెన్‌స్కీ భేటీ

## శాంతి ప్రణాళికపై చర్చ

లండన్: శాంతి ప్రణాళికకు అంగీకారం తెలపాలంటూ ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒత్తిడి పెంచుతున్న వేళ లండన్‌లో కీలక పరిణామం చోటుచేసుకుంది. బ్రిటన్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్, జర్మనీ ఛాన్సలర్ ఫ్రీడ్రిక్ మెర్జ్‌లతో జెలెన్‌స్కీ భేటీ అయ్యారు. రష్యా–ఉక్రెయిన్ యుద్ధం ముగింపునకు ట్రంప్ ప్రతిపాదించిన శాంతి ప్రణాళికపై వారితో దాదాపు రెండు గంటల పాటు చర్చించారు. ఉక్రెయిన్‌కు ఐరోపాలో ఫ్రాన్స్, జర్మనీ, బ్రిటన్ సన్నిహిత మిత్రదేశాలు. ఐరోపాలో శాంతి నెలకొనేందుకు రాబోయే కొన్ని రోజులు అత్యంత కీలకమని జర్మనీ ఛాన్సలర్ ఫ్రీడ్రిక్ మెర్జ్ పేర్కొన్నారు.

## థాయ్, కంబోడియా సరిహద్దుల్లో మళ్లీ ఉద్రిక్తతలు

బ్యాంకాక్: ఆగ్నేయాసియా దేశాలైన థాయ్‌లాండ్, కంబోడియాల మధ్య మరోసారి ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి. ఇరు దేశాల మధ్య ఆదివారం కాల్పులతో ప్రారంభమైన ఘర్షణ.. సోమవారం వైమానిక దాడులకు దారితీసింది. తాజా ఉద్రిక్తతల్లో ఓ థాయ్ సైనికుడు, నలుగురు కంబోడియా పౌరులు మృత్యువాతపడ్డారు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని తొలుత ఉల్లంఘించింది మీరంటే మీరేనంటూ ఇరు దేశాలు పరస్పరం ఆరోపణలు గుప్పించుకున్నాయి. థాయ్‌లాండ్, కంబోడియాల మధ్య దీర్ఘకాలంగా సరిహద్దు వివాదాలు ఉన్నాయి. వాటి మధ్య ఈ ఏడాది జులైలో ఐదు రోజులపాటు పెద్దఎత్తున ఘర్షణలు చోటుచేసుకోగా.. పదుల సంఖ్యలో సైనికులు, సాధారణ ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్యవర్తిత్వంతో రెండు దేశాల మధ్య అక్టోబరులో శాంతి ఒప్పందం కుదిరింది. అయితే వాటి సరిహద్దుల్లో ఆదివారం మరోసారి కాల్పులు చోటుచేసుకున్నాయి. కంబోడియా సైనికులు తొలుత కాల్పులు జరిపారని, దీంతో తమ సైనికులు ఇద్దరు గాయపడ్డారని థాయ్ ఆరోపించింది. కంబోడియా దళాలు మరోసారి కాల్పులకు పాల్పడటంతో తమ సైనికుడొకరు మరణించారని, మరో 8 మంది గాయపడ్డారని తెలిపింది. తాజా ఉద్రిక్తతల నేపథ్యంలో సరిహద్దు ప్రాంతాల నుంచి 50 వేలమందికిపైగా ప్రజలను సురక్షిత స్థావరాలకు తరలించామని పేర్కొంది.

# విదేశీ వృత్తి నిపుణులకు రష్యా సరికొత్త వీసా



విదేశీ వృత్తి నిపుణులను ఆకర్షించేందుకు రష్యా సరికొత్త వీసాలను ప్రకటించింది. ఈ కొత్త వీసా కింద పలు రంగాల నిపుణులకు ఆ దేశంలో మూడేళ్లపాటు తాత్కాలిక లేదా శాశ్వత నివాసం పొందే అవకాశాన్ని కల్పిస్తోంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇటీవల భారత్‌లో పర్యటించిన సంగతి తెలిసిందే. ఈ పర్యటనకు ముందే పుతిన్ ఈ కార్యక్రమానికి సంబంధించిన ఉత్తర్వులపై సంతకాలు చేసినట్లు అధికార వర్గాలు వెల్లడించాయని మీడియాలో కథనాలు వస్తున్నాయి భారత్– రష్యా మొబిలిటీ ఒప్పందాన్ని బలోపేతం చేసేందుకు ఆ దేశ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ కొత్త వీసా కార్యక్రమం వచ్చే ఏడాది ఏప్రిల్ 15 నుంచి అందుబాటులోకి రానున్నట్లు ఓ అధికారి తెలిపారు. విదేశీయులు, వారి కుటుంబసభ్యులకు సైన్స్, ఆర్థిక, పారిశ్రామిక, విద్యా, సాంస్కృతిక, వ్యాపార, క్రీడలు వంటి పలు కీలక రంగాల్లో నిపుణులైన వారికి ఈ వీసాలు జారీ చేస్తామన్నారు. ఇమిగ్రేషన్ కోటాతో సంబంధం లేకుండా రష్యా భాషకు సంబంధించిన పరీక్షలో ఉత్తీర్ణత సాధించకపోయినా మూడేళ్లు తమ దేశంలో తాత్కాలిక నివాసం కోసం దరఖాస్తు చేసుకోవడానికి వీలు కల్పిస్తామన్నారు.

ఈ వీసా కార్యక్రమం రెండు దశల్లో ఉండనున్నట్లు అధికారులు తెలిపారు. మొదట వీసా కోసం అభ్యర్థులు ఏజెన్సీల్లో అప్లై చేసుకోవాలి. ఆ తర్వాత వారు ఈ వీసా పొందేందుకు అర్హులో, కాదో అధికారులు గుర్తిస్తారు. అర్హులుగా నిర్ణయించిన వారికి మూడేళ్లపాటు రష్యాలో తాత్కాలిక, శాశ్వత నివాసం కోసం వారు దరఖాస్తు చేసుకునే అవకాశం ఇస్తారు. ఏజెన్సీల ఆమోదం ఏడాది పాటు చెల్లుబాటు అవుతుంది. ఈ క్రమంలో విదేశీయులు ఇమిగ్రేషన్ అధికారులకు తమ దరఖాస్తులు సమర్పించాలి. స్వదేశాల్లో ఉన్న అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా ఏజెన్సీల్లో దరఖాస్తులు సమర్పించవచ్చు. వారికి ఆమోదం లభిస్తే.. అభ్యర్థులు, వారి కుటుంబసభ్యులు రష్యాలోకి వచ్చేందుకు ఒక ఏడాదికి గాను బిజినెస్ వీసాను మంజూరుచేస్తారు.

ఈ క్రమంలో వారు ఈ కొత్త వీసా కార్యక్రమానికి దరఖాస్తులు సమర్పించాలి. తాత్కాలిక, శాశ్వత నివాసం కోసం అభ్యర్థులు చేసుకున్న దరఖాస్తు పెండింగ్‌లో ఉంటే.. అలాంటి విదేశీయులకు, వారి కుటుంబసభ్యులకు వర్క్ పర్మిట్ పొందేందుకు అర్హులుగా గుర్తిస్తామని అధికారి తెలిపారు. వీరి దరఖాస్తులను ఇమిగ్రేషన్ అధికారులు 30 రోజుల్లోపు ప్రాసెస్ చేస్తారన్నారు.

# షాంఘైలో భారత కొత్త కాన్సులేట్ భవనం

**ప్రారంభించిన చైనాలోని భారత రాయబారి ప్రదీప్ కుమార్ రావత్**



బీజింగ్ : భారత్ ఆదివారం షాంఘైలో తన కొత్త అత్యాధునిక కాన్సులేట్ భవనాన్ని ప్రారంభించింది. 32 ఏండ్ల తర్వాత షాంఘైలో భారత కాన్సులేట్ స్థానం మారడం ఇదే మొదటిసారి. ఇది షాంఘైలోని భారత వ్యాపారులు, ముఖ్యంగా తూర్పు చైనాలోని యీవూ వంటి నగరాల్లో ఉన్న భారత వ్యాపార సమూహానికి ఈ కాన్సులేట్ సేవలు అందిస్తుంది. చాంగ్‌నింగ్ జిల్లాలోని ప్రముఖ డానింగ్ సెంటర్‌లో 1436 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఈ కొత్త భవనాన్ని చైనాలో భారత రాయబారి ప్రదీప్ కుమార్ రావత్ ప్రారంభించారు. ఈ ఏడాది భారత్–చైనా దౌత్య సంబంధాలకు 75 ఏండ్లు పూర్తయిన సందర్భంగా ఈ మార్పు ప్రత్యేక ప్రాముఖ్యతను కలిగి ఉన్నదని చెప్పారు. ఘనంగా జరిగిన ఈ కార్యక్రమానికి 400 మందికి పైగా అతిథులు హాజరయ్యారు. కాన్సుల్ జనరల్ ప్రతీక్ మాథుర్ మాట్లాడుతూ.. ఈ విస్తరణతో భారతీయులు, చైనా భాగస్వాములకు మరింత సమర్థవంతంగా సేవలు అందించగలమని చెప్పారు. ఇటీవలే భారత్–షాంఘై మధ్య డైరెక్ట్ విమానాలు ప్రారంభమైన నేపథ్యంలో ఈ కొత్త కాన్సులేట్ సామర్థ్యం మరింత సమయోచితమైందని మాథుర్ తెలిపారు.

# జపాన్‌లో భారీ భూకంపం

## సునామీ హెచ్చరిక జారీ



టోక్యో: జపాన్ తీరం సోమవారం భారీ భూకంపంతో వణికింది. దీని తీవ్రత భూకంప లేఖినిపై 7.6గా నమోదైంది. సముద్రపు అలలు 3 మీటర్ల ఎత్తుకు ఎగసిపడ్డాయి.దీంతో జపాన్ వాతావరణ సంస్థ హ్యక్కాయిడో, ఔమోరి, ఇవాటే ప్రాంతాల్లో సునామీ హెచ్చరికలను జారీ చేసింది. భూకంపం ప్రభావం గురించి తెలిపే వీడియోలను సామాజిక మాధ్యమాల్లో పలువురు పోస్ట్ చేశారు.

ఒక నిమిషానికిపైగా భూమి కంపించినట్లు ఓ యూజర్ తెలిపారు. జపాన్‌లో తరచూ భూకంపాలు రావడానికి కారణం ఏమిటంటే, ఈ భూభాగం పసిఫిక్ ప్లేట్, ఫిలిప్పైన్ సీ ప్లేట్, యూరాసియన్ ప్లేట్, నార్త్ అమెరికన్ ప్లేట్ కలిసే చోట ఉంది.

## ఆచూకీలేని బెనిన్ బందీలు

పరారీలోనే సైనిక తిరుగుబాటు నేత

లాగోస్: పశ్చిమ ఆఫ్రికా దేశమైన బెనిన్‌లో ప్రభుత్వంపై తిరుగుబాటుకు యత్నించి పరారైన కమిటీ ఫర్ రీఫౌండేషన్ నేత, లెఫ్టినెంట్ కర్నల్ పాస్కల్ టిగ్రి ఆచూకీ తెలియరాలేదు. తిరుగుబాటుదారులు బంధించిన వారి క్షేమ సమాచారం కూడా తెలియలేదు. బందీల్లో సీనియర్ సైనికాధికారులు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. తుపాకుల గర్జనలతో మార్మోగిన బెనిన్ పరిపాలన నగరం కొటోనౌలో సోమవారం ప్రశాంతత నెలకొంది. వీధుల్లో సైనికుల పహారా కొనసాగుతోంది. కర్నల్ పాస్కల్ టిగ్రి నేతృత్వంలోని కొందరు తిరుగుబాటు సైనికులు బెనిన్ ప్రభుత్వం టీవీ ఛానల్ స్టేషన్‌పై తెల్లవారుజామున దాడి చేసి, అధ్యక్షుడు ప్యాట్రిస్ టాలోన్‌ను తొలగించినట్లు ప్రకటించారు. అయితే, ఈ

# ప్రతి జిల్లాలో మాక్ అసెంబ్లీకి చర్యలు

మంత్రి కందుల దుర్గేష్
ప్రభుత్వంతో చర్చించి నిర్ణయిస్తామని వెల్లడి
బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేద్దామని పిలుపు
నేటి విద్యార్థులే దేశ భవిష్యత్తుకు పునాదులని,
విద్యార్థుల నడవడికను ఉపాధ్యాయులు,
తల్లిదండ్రులు నిరంతరం గమనించాలని సూచన
ఆటపాటలతో కూడిన విద్యా విధానంతో పాటు
విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందేలా
చర్యలు తీసుకోవాలని అభిప్రాయం వ్యక్తం చేసిన మంత్రి దుర్గేష్
విజయవాడ సిద్ధార్థ కాలేజీలో జరిగిన
అమరావతి బాలోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్





విజయవాడ ,డిసెంబర్ 09 (వుదయం ప్రతినిధి): ప్రభుత్వంతో చర్చించి రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఒక మాక్ అసెంబ్లీ జరిగేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. మంగళవారం విజయవాడలోని సిద్ధార్థ కళాశాలలో జరిగిన "అమరావతి బాలోత్సవం"లో సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులకు నిర్వహిస్తున్న వ్యాసరచన, వక్తృత్వ, నృత్య, నాట్య, డ్రాయింగ్ పోటీలను స్వయంగా పరిశీలించారు. కాంతార, భరతమాత, రాణి రుద్రమదేవి, రైతు వేషంలోని చిన్నారులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులను ఉత్సాహపరిచేలా ప్రసంగించారు. ఈ సందర్భంగా వేలాది మంది విద్యార్థులతో అమరావతి బాలోత్సవాన్ని అద్భుతంగా నిర్వహించిన నిర్వాహకులను మంత్రి దుర్గేష్ ప్రశంసించారు. ఈ సందర్భంగా బాలోత్సవ కార్యక్రమాలకు ప్రభుత్వం తరపున ప్రోత్సాహం అందించేందుకు వారధిగా పని చేస్తానని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ "మంచి గాలి కోసం, మంచి జీవితం కోసం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం"అనే నినాదంతో ఈ ఏడాది అమరావతి బాలోత్సవం.. 8వ పిల్లల పండుగ నిర్వహించడం శుభ పరిణామమన్నారు. డిసెంబర్ 9 నుండి 11వ తేదీ వరకు మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ అమరావతి బాలోత్సవం విజయవంతం అవ్వాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానన్నారు. అమరావతి బాలోత్సవం అద్భుత కార్యక్రమమని, ఇందులో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. పిల్లల ఆకాంక్షలకు ఆంక్షలు విధిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో చిన్నారుల్లో సృజనాత్మకత, వ్యక్తిత్వ వికాసానికి, విద్యా ప్రగతికి, విద్యార్థుల్లో ప్రతిభా పాటవాలను వెలికితీసేందుకు, నైతికత పెంపొందించేందుకు బాలోత్సవాలు దోహదపడుతాయని తెలిపారు. నిత్యం తరగతి గదిలో సిలబస్, పరీక్షలు, మార్కులు ఇలా ఒత్తిడితో ఉండే విద్యార్థులకు చదువుతో పాటు ఇతర అంశాల్లో వారి ప్రతిభను పరీక్షించేందుకు ఇలాంటి వేడుకలు నిర్వహించడం మంచి నిర్ణయం అని పేర్కొన్నారు. వారి శక్తి సామర్థ్యాలు, ప్రతిభను పరీక్షించే వేదికగా బాలోత్సవ వేడుకలు నిలుస్తాయనడంలో అతిశయోక్తి లేదన్నారు. విజేతలుగా నిలవడం ముఖ్యం కాదు ముందు ప్రయత్నం చేయడం ముఖ్యమని ఈ సందర్భంగా అకడమిక్, కల్చరల్ అంశాల్లో పాల్గొన్న విద్యార్థులకు అభినందనలు తెలిపారు. కేవలం చదువొక్కటే కాదు ఆటపాటల్లో సైతం విద్యార్థులు పాల్గొనాలని, అప్పుడే తమలో నిగూఢంగా దాగున్న శక్తిసామర్థ్యాలు బయటపడతాయన్నారు. పిల్లల అభిరుచులు తెలుసుకొని తదనుగుణంగా ఉపాధ్యాయులు సైతం తమ బోధనా శైలిని మార్చుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. పిల్లల్లోని ఆసక్తిని తల్లిదండ్రులు గుర్తించి ప్రోత్సహించాలని కోరారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రైవేట్, ప్రభుత్వ విద్యార్థులను ఒకచోట చేర్చి వారి మధ్య ఆట పాటలు నిర్వహించడం, బృంద చర్చలు నిర్వహించడం వల్ల వారిలో స్నేహభావం, ఐకమత్యం, సమానత్వ విలువలు మెరుగుపడుతాయన్నారు. ప్రతి విద్యార్థికి చదువులతో పాటు కళలు, క్రీడలు, ఇతర అంశాల్లో ప్రావీణ్యం ఉంటుందని, తల్లిదండ్రులు తమ ఇష్టాలను పిల్లలపై రుద్దకుండా వారికి ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రోత్సహించాలన్నారు. విద్యార్థుల్లో పట్టుదల, తపన ఉంటే వంద శాతం విజయం సాధించవచ్చని విద్యార్థుల్లో ఉత్సాహం నింపారు. విద్యార్థులు లక్ష్యం వైపు పయనించాలని, విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని, అప్పుడే పరిపూర్ణమైన విద్యార్థిగా ఎదుగుతారని మంత్రి దుర్గేష్ సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నడవడికను, వ్యవహార శైలిని, ఆలోచన ధోరణిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు నిరంతరం గమనించాలని పేర్కొన్నారు. పిల్లల్లో ఉన్న నైపుణ్యాలను వెలికి తీసినప్పుడే సమగ్ర వ్యక్తిత్వ వికాసం బయట పడుతుందని తెలిపారు. విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడమే అందరి లక్ష్యం కావాలన్నారు. ఈ సందర్భంగా బాలల హక్కుల పరిరక్షణకు పాటుపడదామని పిలుపునిచ్చారు. విద్యార్థుల సమగ్రాభివృద్ధే ధ్యేయంగా, విలువలతో కూడిన విద్యే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, ఈ క్రమంలో విద్యాశాఖ వినూత్న ఆలోచనలు, విప్లవాత్మక మార్పులతో ముందుకు వెళ్తోందని మంత్రి కందుల దుర్గేష్ వివరించారు.. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అద్భుత ఆలోచనల నుండి పుట్టిన మాక్ అసెంబ్లీ ఎలా జరిగిందో అందరూ చూశారని, విద్యార్థులకు ప్రజాస్వామ్య ప్రక్రియలు, శాసనసభ పనితీరుపై ప్రత్యక్ష అనుభవాన్ని కల్పించడం, రాజ్యాంగ విలువలు, ప్రభుత్వ కార్యకలాపాలపై అవగాహన పెంచడం, విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించేలా రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మాక్ అసెంబ్లీ నిర్వహించి విజయం సాధించడం గొప్ప విషయమన్నారు. మూడంచెల నాణ్యత తనిఖీతో విద్యార్థినీ విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర పేరుతో కిట్లను పంపిణీ చేసిందన్నారు. కుటుంబంలో ఎంత మంది చదువుతుంటే అంతమందికి తల్లికి వందనం క్రింద ఏటా రూ.15000 ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు.విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంపొందించేందుకు పదో తరగతి, ఇంటర్మీడియట్ లో అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థినీ విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ పేరుతో సత్కరిస్తున్నామన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాల ద్వారా ప్రభుత్వం విద్యార్థులకు సరైన దిశానిర్దేశం చేస్తుండటం గొప్ప పరిణామమన్నారు. తద్వారా విద్యార్థుల బలాలు, బలహీనతలు తెలుస్తాయని, . దాని వల్ల వారిని మంచి మార్గంలో నడిపించేందుకు వీలవుతుందన్నారు.. అంతేకాదు బడి పరిస్థితులు, సమస్యలు అర్థమవుతాయని, వాటిని ఆధునికీకరించేందుకు అవకాశం దొరుకుతుందన్నారు.. చాగంటి కోటేశ్వరావు లాంటి మహానుభావుడితో నైతిక విలువలపై పాఠ్యాంశాలు నేర్పిస్తుండటం గర్వించే అంశమన్నారు.. అంతేకాదు మెగా డీఎస్సీ నిర్వహించి 16,347 పోస్టులను భర్తీ చేశాం. గ్రంథాలయ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని తెలిపారు.అదే విధంగా విద్యాశాఖకు వన్నె తెచ్చే విధంగా బాలోత్సవం కార్యక్రమాలు నిర్వహించడం మంచి నిర్ణయమని, ప్రభుత్వం తరపున ప్రోత్సాహం అందే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి దుర్గేష్ అన్నారు. దేశంలోనే విద్యా రంగాన్ని నెంబర్ వన్ గా చేయాలన్న సత్సంకల్పంతో సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పనిచేస్తున్నారని తెలిపారు. ఏ రంగంలోనైనా నాయకత్వ లక్షణాలు అంది పుచ్చుకునేలా విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులే ఈ దేశ భవిష్యత్తుకు పునాది అని, విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని అంతరి దుర్గేష్ అన్నారు. తరగతి గదిలోనే అది నిర్మితమవుతుందని తెలిపారు. క్రమశిక్షణ, పట్టుదల, విజన్ తో ముందుకు వెళ్తేనే అద్భుతాలు సృష్టించగలమని, ఈ క్రమంలో విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ఆటపాటలతో, ప్రయోగాలతో కూడిన విద్యా విధానం మంచిదని ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత బయట పడుతుందన్నారు...

## నకిలీ మందులను అరికట్టాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి



కర్నూలు ,డిసెంబర్ 09 (వుదయం ప్రతినిధి): నకిలీ మందుల ను అరికట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి పేర్కొన్నారు.మంగళవారం విజయవాడ నుండి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కర్నూలు , విశాఖపట్నం రీజనల్ లేబరేటరీలను మరియు 9 డిప్యూటీ డైరెక్టర్ మరియు ఏడి కార్యాలయాలను వర్చువల్ గా ప్రారంభించారు.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఈ నూతన భవనాలను, లేబరేటరీలను ఏర్పాటు చేయడం జరిగిందని, వీటి ద్వారా మందులను పరీక్షించి, అనవసర మందులు, నకిలీ మందులు నియంత్రించబడి, ప్రజలకు మంచి ఆరోగ్య సేవలు అందుతాయని తెలియజేశారు.కర్నూలులో స్థానిక ప్రభుత్వ ప్రాంతీయ కంటి ఆసుపత్రి సమీపంలో నూతనంగా రూ.2.78 కోట్ల వ్యయంతో నిర్మాణం చేసిన డిప్యూటీ డైరెక్టర్, డ్రగ్స్ కంట్రోల్ మరియు రీజనల్ లేబరేటరీ భవనాలను ఫిజికల్ గా జిల్లా కలెక్టర్, పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఔషధ దుకాణాల యజమానులతో మాట్లాడుతూ. ఔషధ దుకాణాలలో నకిలీ మందులను, కాలం చెల్లిన మందులను అమ్మ రాదన్నారు..ప్రజలు యాంటీ బయాటిక్స్ ను అధిక మోతాదులో, వారి ఇష్టానుసారం దుకాణాల నుండి కొని వాడుతున్నారని, వీటిని అధిక మోతాదులో వాడడం వల్ల రోగనిరోధక శక్తి క్షీణించి, ఇతర రోగాల బారిన పడి చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని కలెక్టర్ తెలిపారు. డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ లేనిదే వాటిని అమ్మరాదని కలెక్టర్ దుకాణాల యజమానులను కోరారు. వైద్యులు ఇచ్చిన ప్రిస్క్రిప్షన్ ల ద్వారానే మందులనే ప్రజలకు అందించాలని కోరారు. మరి కొద్ది రోజుల్లో ఈ లేబరేటరీకి ఇంకా అత్యాధునిక పరికరాలు వస్తాయని తెలిపారు. ఇక్కడకు అన్ని జిల్లాల నుండి వచ్చే మందులను పరీక్షించి, నకిలీ మందులు, కాలం చెల్లిన మందు ల వివరాలు ప్రజలకు తెలియజేసి అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత మాట్లాడుతూ...కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజల ఆరోగ్యానికి అన్ని విధాల కృషి చేస్తూ ఉన్నదని, అందులో భాగంగా పేద ప్రజలకు 25 లక్షల రూపాయల వరకు ఖర్చు అయ్యే వైద్యం ను ఉచితముగా అందిస్తూ ఉందని తెలిపారు.. ప్రస్తుతం ప్రజలు ప్రతి అనారోగ్య సమస్యకు మందులు వాడుతున్నారని, దానిని తగ్గించుకోవాలని , ప్రకృతి పరంగా జబ్బును నయం చేసుకోవడం మంచిదని తెలిపారు. విదేశాలలో డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు కొనే అవకాశమే లేదని కానీ మన దగ్గర విచ్చలవిడిగా మందులు కొని వాడుతున్నారని దీనిని తగ్గించే చర్యలు తీసుకోవాలని ఔషధ దుకాణాల యజమానులను కోరారు.లాబరేటరీ ని ప్రారంభించిన అనంతరం పరికరాలను కలెక్టర్, ఎమ్మెల్యే పరిశీలించారు. అవి ఏ విధంగా వినియోగిస్తారు , వాటి వల్ల ఉపయోగాలను టెక్నిషియన్లు , అధికారులు వివరించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో డిఎంహెచ్వో భాస్కర్ , డిసిహెచ్ఎస్ జఫ్రుల్లా , డిప్యూటీ డైరెక్టర్ డ్రగ్ కంట్రోల్ నాగ కిరణ్ కుమార్ , అసిస్టెంట్ డైరెక్టర్ హరిహర తేజ , డ్రగ్ ఇన్స్పెక్టర్ హనుమన్న , సిబ్బంది మరియు ఔషధ దుకాణ యజమానులు పాల్గొన్నారు.

## ఊర్కొండపేట గ్రామ సర్పంచ్ గా మట్టనికిత గౌడ్ గెలిపించండి

ఇంటింటి ప్రచారం
నిర్వహించిన మట్ట కృష్ణ గౌడ్
టిఆర్ఎస్ సీనియర్ నాయకులు



ఊర్కొండ ,డిసెంబర్ 09 (వుదయం ప్రతినిధి): నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఊర్కొండపేట గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచిన మట్టనికితగౌడ్ కత్తెర గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించించాలని ప్రజలను కోరారు. కత్తెర గుర్తు కి ఓటేసి భారీ మెజార్టీతో గెలిపిద్దాం మన ఊర్కొండపేట గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకుందాం.

## కలెక్టరేట్ లో తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవం తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణ

రంగారెడ్డి జిల్లా ,డిసెంబర్ 09 (వుదయం ప్రతినిధి): మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ (కలెక్టరేట్) ఆవరణలో తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టరేట్ లో నూతనంగా నెలకొల్పిన తెలంగాణ తల్లి విగ్రహాన్నిజిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆవిష్కరించారు. వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొని జయజయహే తెలంగాణ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వరాష్ట్రంలో జిల్లా ప్రజల ఆకాంక్షలు నెరవేరాలని కలెక్టర్ అన్నారు. మలి విడత తెలంగాణ ఉద్యమంలో వివిధ వర్గాలప్రజల తో పాటు ప్రభుత్వ ఉద్యోగులు కూడా మమేకమయ్యారని గుర్తు చేశారు.

## సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు ? విజయానికి మెట్టు

గీతం ఆతిథ్య ఉపన్యాసంలో స్పష్టీకరించిన సింక్రోనీ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ హెడ్ ప్రవేష్ శర్మ







**సంగారెడ్డి జిల్లా, రుద్రారం ,డిసెంబర్ 09 (వుదయం ప్రతినిధి):** విద్యార్థులకు అభిరుచి ఉన్న ఒక సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించడం వల్ల కొత్త వాటికి అనుగుణంగా సులువుగా మారవచ్చని, త్వరగా నేర్చుకోవచ్చని సింక్రోనీలో ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ హెడ్ ప్రవేష్ శర్మ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ లోని ఈఈసీఈ విభాగం విద్యార్థులతో 'వైర్ లెస్ నెట్ వర్కులలో భద్రతా సవాళ్లు, సాంకేతికతలు' అనే అంశంపై ఆయన తన అనుభవాలను పంచుకున్నారు.విద్యార్థి జీవితం నుంచి అనుభవజ్ఞుడైన వృత్తినిపుణుడిగా తన ప్రయాణం యొక్క స్ఫూర్తిదాయకమైన కథనంతో ప్రారంభించి, విద్యార్థులను ప్రశ్నలు అడమని ప్రోత్సహించడమే గాక, చురుకుగా ఉండడం, స్పష్టత కోసం వారిని ప్రేరేపించారు. అభివృద్ధి, రూపకల్పన, విస్తరణ వరకు ? సాంకేతికత యొక్క మొత్తం జీవితచక్రంలో భద్రత యొక్క ప్రాముఖ్యతను శర్మ నొక్కి చెప్పారు.సైబర్ భద్రత వేగంగా విస్తరిస్తోందని, ప్రభుత్వ రంగంతో పాటు మంచి కెరీర్ అవకాశాలు, అధిక వేతనంతో కూడిన మంచి డిమాండ్ ఉన్న రంగమని ప్రవేష్ శర్మ తెలియజేశారు. విద్యార్థులు ఇష్టంతో నేర్చుకోవాలని, విస్తృతంగా అధ్యయనం చేయాలని, ఈ రంగంలో రాణించాలనే ఆసక్తిని పెంపొందించుకోవాలని ఆయన సూచించారు.డేటా సైన్స్, కృత్రిమ మేధస్సులతో సంభవిస్తున్న ప్రధాన మార్పును శర్మ అంచనా వేస్తూ, అభివృద్ధి చెందుతున్న ఐటీ ల్యాండ్ స్కేప్ పై లోతైన అవగాహన కల్పించారు. సాంకేతిక పరిజ్ఞానాలను నిరంతరం నేర్చుకోవడం, కొన్నింటిని వదిలేయడం కూడా అవశ్యమన్నారు. సంచార్ సాథీ యాప్ పై ఒక ప్రశ్నకు జవాబిస్తూ, ప్రజలకు సమర్థవంతమైన డిజిటల్ భద్రతా చర్యలను ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ప్రవేష్ శర్మ వివరించారు. డిజిటల్ సాంకేతికతపై అంతగా అవగాహన లేని సామాన్య ప్రజలను సైబర్ బెదిరింపులకు గురిచేస్తున్నట్టు ఆయన గుర్తించారు. సైబర్ భద్రతా సంఘటనలు, సైబర్ దాడులను నివారించడంలో ముందస్తుగా గుర్తించడం చాలా కీలకమని ఆయన స్పష్టీకరించారు.గీతం అక్రిడిటేషన్, ర్యాంకింగ్ డిప్యూటీ డైరెక్టర్ ప్రొఫెసర్ కె. మంజునాథాచారి అతిథిని విద్యార్థులకు పరిచయం చేయగా, అసిస్టెంట్ ప్రొఫెసర్ షేక్ జానీ బాషా వందన సమర్పణ చేశారు. ఈఈసీఈ విభాగం ప్రొఫెసర్ చెన్నుపాటి సుమంత్ కుమార్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సింగార్ బేస్ లో ఘనంగా అయ్యప్ప పడిపూజ



నారాయణపేట టౌన్ డిసెంబర్9( వుదయం ప్రతినిధి)స్థానిక సింగర్ బేస్ వీధిలోని 12వ పాదం అయ్యప్ప పడిపూజ జంగిటి రాఘవేందర్ ఇంట్లో మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గురుస్వాములు అప్పి,కాకర్ల భీమయ్య, జంగిటి వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప పడిపూజ కార్యక్రమానికి అయ్యప్ప స్వామి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం నుండి అయ్యప్ప నామస్మరణతో మారుమ్రోగింది. ప్రతి సంవత్సరము మాదిరిగానే ఈ సంవత్సరము సైతం అయ్యప్ప 12వ పాదపూజ కార్యక్రమాలు జంగిటి రాఘవేందర్,జంగిటి మల్లేష్ ఇంట్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గురుస్వాములు బాబు, బొంబాయి బాలాజీ, యాదగిరి అంజి, శంకర్ రెడ్డి, ఎస్ సిరి, కాకర్ల అశోక్,రఘు, కాకర్ల మహేష్, అయ్యప్ప, కృష్ణ, సచిన్, బాలు, అశోక్ లతో పాటు అయ్యప్ప స్వామి భక్తులు, సివిల్ స్వాములు, సతీష్ గౌడ్, శివశరణప్ప, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సుధాకర్, సాకలోనిపల్లి అయ్యప్ప స్వామి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కంకోల్ సర్పంచ్ పోటీలో అబ్బెంద మమత



సంగారెడ్డి జిల్లా, మునిపల్లి మండలం ,డిసెంబర్ 09 (వుదయం ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం పరిధిలోని కంకోల్ గ్రామంలో సర్పంచ్ ఎన్నికల వాతావరణం వేడెక్కుతోంది. ఈ ఎన్నికల్లో గ్రామానికి చెందిన అబ్బెంద మమత గారు సర్పంచ్ అభ్యర్థిగా బరిలో దిగడం గ్రామ రాజకీయాల్లో చర్చనీయాంశమైంది.సామాజిక సేవలతో గ్రామస్థుల్లో ఆదరణ సంపాదించిన అబ్బెంద మమత గ్రామ అభివృద్ధికి కట్టుబడి పనిచేయాలని సంకల్పించారు. స్థానిక సమస్యలు, పేదల సంక్షేమం, మహిళల సాధికారత, యువత అభివృద్ధి మరియు గ్రామ సదుపాయాల మెరుగుదల తన ప్రాధాన్యతలుగా ప్రకటించారు.

గ్రామ స్థాయిలో శుభ్రత, రహదారి సదుపాయాలు, పాఠశాల అభివృద్ధి, తాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకునే నాయకత్వం అవసరమని భావిస్తున్న గ్రామ ప్రజలు మమత పోటీకి సానుకూలంగా స్పందిస్తున్నారు.రాబోయే ఎన్నికల్లో అభివృద్ధి అవకాశాన్ని వినియోగించుకోవాలని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## కోనాపురం సర్పంచ్ అభ్యర్థిగా విజయలక్ష్మి



సంగారెడ్డి జిల్లా సదాశివపేట ,డిసెంబర్ 09 (వుదయం ప్రతినిధి): మండలంసంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం కోనాపురం గ్రామంలో స్థానిక రాజకీయాలకు చైతన్యం నింపేలా సర్పంచ్ పదవి పోటీ హోరాహోరీగా సాగుతోంది. ఈ ఎన్నికల్లో 53 ఏళ్ల గల గట్లోళ్ల విజయలక్ష్మి గారు అభ్యర్థిగా రంగంలోకి దిగిన విషయం తెలిసిందే.విజయలక్ష్మి రాజకీయ ప్రవేశం కంటే ముందే సామాజిక సేవా కార్యక్రమాలతో గ్రామంలో మంచి గుర్తింపును సంపాదించుకున్నారు. గత కొంతకాలంగా గ్రామ యువత కోసం క్రికెట్ మరియు వాలీబాల్ టోర్నమెంట్లను నిర్వహిస్తూ క్రీడాభివృద్ధికి తోడ్పడుతున్నారు. విద్య ప్రాముఖ్యతను గుర్తించిన ఆమె గ్రామ పాఠశాల విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేపట్టి, విద్యా వికాసం కోసం తన వంతు సేవను అందించారు.గ్రామ ప్రజల సమస్యలను అర్థం చేసుకోగల నాయకత్వం కలవారిగా ఆమె నిలిచారని గ్రామ పెద్దలు పేర్కొంటున్నారు. ప్రాథమిక సదుపాయాల అభివృద్ధి, పేదల సంక్షేమం, మహిళల సబలీకరణ లక్ష్యంగా పనిచేయాలని విజ్ఞలక్ష్మి సంకల్పించారు.అభ్యర్థి నామినేషన్ సమర్పించుకున్న సందర్భంగా గ్రామస్తులు ఆమెకు భారీగా మద్దతు తెలిపి యూత్ మరియు మహిళా సంఘాలు ఉత్సాహంగా పాల్గొన్నాయి. రాబోయే ఎన్నికల్లో అభివృద్ధి పథాన్ని ఎంచుకునే అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## కిష్టపురం గ్రామ ఉరుసు ఉత్సవాల గోడ పత్రికలను ఆవిష్కరించిన

సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు



**అలంపూర్** డిసెంబర్ 09 (వు దయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు చేతుల మీదుగా కిష్టపురం గ్రామంలో త్వరలో జరగబోయే శ్రీ శ్రీ శ్రీ అల్లీ సాహెబ్ తాతా ఉరుసు ఉత్సవాల గోడ పత్రికలను ఆవిష్కరించారు. తదనంతరం గ్రామ ప్రజలు త్వరలో జరగబోయే శ్రీ శ్రీ శ్రీ అల్లీ సాహెబ్ తాతా ఉరుసు ఉత్సవాలకు ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఉరుకుందు, తిమ్మప్ప, గ్రామ ప్రజలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి లక్ష్యంగా జోరుగా సర్పంచ్ అభ్యర్థి రషీద్ ప్రచారం

గెలుపు లక్ష్యంగా పనిచేస్తూ ఇంటింటి ప్రచారం సీనియర్ నాయకులు





ఊర్కొండ ,డిసెంబర్ 09 (వుదయం ప్రతినిధి): నాగర్ కర్నూల్ జిల్లా ఉరుకొండ మండలం ఊరుకొండ పేట గ్రామంలో జోరుగా సర్పంచ్ అభ్యర్థి రషీద్ ప్రచారం?.ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించండి.. గ్రామాన్ని మరింత అభివృద్ధి బాటలో తీసుకెళ్తానని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని ఎవరికి ఎలాంటి సమస్య ఉన్న అందుబాటులో ఉండు మీాకు సేవకుడిలా సేవలు అందిస్తానని ఊర్కొండపేట సర్పంచ్ అభ్యర్థి ఎండి రషీద్ అన్నారు.గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ మీ దయ ఉంటే గెలుపు సాధ్యం అవుతుందని, మీ శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

# ప్రతీ జిల్లాలో మాక్ అసెంబ్లీకి చర్యలు





- మంత్రి కందుల దుర్గేష్
- ప్రభుత్వంతో చర్చించి నిర్ణయిస్తాం
- బాలల హక్కుల పరిరక్షణకు కృషి
- నేటి విద్యార్థులే దేశ భవిష్యత్తుకు పునాదులని, విద్యార్థుల నడవడికను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు నిరంతరం గమనించాలి
- విజయవాడ సిద్దార్థ కాలేజీలో జరిగిన అమరావతి బాలోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి

**విజయవాడ డిసెంబర్ 9 ఉదయం ప్రతినిధి** ప్రభుత్వంతో చర్చించి రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఒక మాక్ అసెంబ్లీ జరిగేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. మంగళవారం విజయవాడలోని సిద్ధార్థ కళాశాలలో జరిగిన "అమరావతి బాలోత్సవం"లో సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులకు నిర్వహిస్తున్న వ్యాసరచన, వక్తృత్వ, నృత్య, నాట్య, డ్రాయింగ్ పోటీలను స్వయంగా పరిశీలించారు. కాంతార, భరతమాత, రాణి రుద్రమదేవి, రైతు వేషంలోని చిన్నారులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులను ఉత్సాహపరిచేలా ప్రసంగించారు. ఈ సందర్భంగా వేలాది మంది విద్యార్థులతో అమరావతి బాలోత్సవాన్ని అద్భుతంగా నిర్వహించిన నిర్వాహకులను మంత్రి దుర్గేష్ ప్రశంసించారు. ఈ సందర్భంగా బాలోత్సవ కార్యక్రమాలకు ప్రభుత్వం తరఫున ప్రోత్సాహం అందించేందుకు వారధిగా పని చేస్తానని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.

## మూడు రోజుల అమరావతి బాలోత్సవం

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ "మంచి గాలి కోసం, మంచి జీవితం కోసం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం"అనే నినాదంతో ఈ ఏడాది అమరావతి బాలోత్సవం.. 8వ పిల్లల పండుగ నిర్వహించడం శుభ పరిణామమన్నారు. డిసెంబర్ 9 నుండి 11వ తేదీ వరకు మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ అమరావతి బాలోత్సవం విజయవంతం అవ్వాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానన్నారు. అమరావతి బాలోత్సవం అద్భుత కార్యక్రమమని, ఇందులో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. పిల్లల ఆకాంక్షలకు ఆంక్షలు విధిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో చిన్నారుల్లో సృజనాత్మకత, వ్యక్తిత్వ వికాసానికి, విద్యా ప్రగతికి, విద్యార్థుల్లో ప్రతిభా పాఠవాలను వెలికితీసేందుకు, నైతికత పెంపొందించేందుకు బాలోత్సవాలు దోహదపడుతాయని తెలిపారు. నిత్యం తరగతి గదిలో సిలబస్, పరీక్షలు, మార్కులు ఇలా ఒత్తిడితో ఉండే విద్యార్థులకు చదువుతో పాటు ఇతర అంశాల్లో వారి ప్రతిభను పరీక్షించేందుకు ఇలాంటి వేడుకలు నిర్వహించడం మంచి నిర్ణయం అని పేర్కొన్నారు. వారి శక్తి సామర్థ్యాలు, ప్రతిభను పరీక్షించే వేదికగా బాలోత్సవ వేడుకలు నిలుస్తాయనడంలో అతిశయోక్తి లేదన్నారు. విజేతలుగా నిలవడం ముఖ్యం కాదు ముందు ప్రయత్నం చేయడం ముఖ్యమని ఈ సందర్భంగా అకడమిక్, కల్చరల్ అంశాల్లో పాల్గొన్న విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

కేవలం చదువొక్కటే కాదు ఆటపాటల్లో సైతం విద్యార్థులు పాల్గొనాలని, అప్పుడే తమలో నిగూఢంగా దాగున్న శక్తిసామర్థ్యాలు బయటపడతాయన్నారు. పిల్లల అభిరుచులు తెలుసుకొని తదనుగుణంగా ఉపాధ్యాయులు సైతం తమ బోధనా శైలిని మార్చుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. పిల్లల్లోని ఆసక్తిని తల్లిదండ్రులు గుర్తించి ప్రోత్సహించాలని కోరారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రైవేట్, ప్రభుత్వ విద్యార్థులను ఒకచోట చేర్చి వారి మధ్య ఆట పాటలు నిర్వహించడం, బృంద చర్చలు నిర్వహించడం వల్ల వారిలో స్నేహభావం, ఐకమత్యం, సమానత్వ విలువలు మెరుగుపడుతాయన్నారు. ప్రతి విద్యార్థికి చదువులతో పాటు కళలు, క్రీడలు, ఇతర అంశాల్లో ప్రావీణ్యం ఉంటుందని, తల్లిదండ్రులు తమ ఇష్టాలను పిల్లలపై రుద్దకుండా వారికి ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రోత్సహించాలన్నారు. విద్యార్థుల్లో పట్టుదల, తపన ఉంటే వంద శాతం విజయం సాధించవచ్చని విద్యార్థుల్లో ఉత్సాహం నింపారు. విద్యార్థులు లక్ష్యం వైపు పయనించాలని, విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని, అప్పుడే పరిపూర్ణమైన విద్యార్థిగా ఎదుగుతారని మంత్రి దుర్గేష్ సూచించారు.

మూడంచెల నాణ్యత తనిఖీతో విద్యార్థినీ విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర పేరుతో కిట్లను పంపిణీ చేసిందన్నారు. కుటుంబంలో ఎంత మంది చదువుతుంటే అంతమందికి తల్లికి వందనం క్రింద ఏటా రూ.15000 ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు.విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంపొందించేందుకు పదో తరగతి, ఇంటర్మీడియట్ లో అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థినీ విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ పేరుతో సత్కరిస్తున్నామన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాల ద్వారా ప్రభుత్వం విద్యార్థులకు సరైన దిశానిర్దేశం చేస్తుండటం గొప్ప పరిణామమన్నారు. తద్వారా విద్యార్థుల బలాలు, బలహీనతలు తెలుస్తాయని, . దాని వల్ల వారిని మంచి మార్గంలో నడిపించేందుకు వీలవుతుందన్నారు.. అంతేకాదు బడి పరిస్థితులు, సమస్యలు అర్థమవుతాయని, వాటిని ఆధునికీకరించేందుకు అవకాశం దొరుకుతుందన్నారు.. చాగంటి కోటేశ్వరావు లాంటి మహానుభావుడితో నైతిక విలువలపై పాఠ్యాంశాలు నేర్పిస్తుండటం గర్వించే అంశమన్నారు.. అంతే కాదు మెగా డీఎస్సీ నిర్వహించి 16,347 పోస్టులను భర్తీ చేశాం. గ్రంథాలయ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని తెలిపారు.

---



## అగ్నిప్రమాద బాధితులకు అండగా

*గద్దె రామమోహన్, గద్దె క్రాంతి*

**విజయవాడ డిసెంబర్ 9 (వుదయం ప్రతినిధి):–** కృష్ణలంక, 20వ డివిజన్ రణదీవే నగర్‌లో ఇటీవల జరిగిన అగ్నిప్రమాద ఘటనలో నష్టపోయిన కుటుంబాలను టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ మంగళవారం ఉదయం పరామర్శించి నిత్యావసర సరుకులు, దుప్పట్లు, చీరలు, కండువాలతో పాటు ఇతర వస్త్రాలు అందించి అండగా నిలిచారు. సోమవారం ఇదే బాధితులను ఎమ్మెల్యే గద్దె రామమోహన్ కూడా పరామర్శించి, తన సొంత నిధుల నుంచి రూ.15,000 ఆర్థిక సహాయం అందించారు. ఎమ్మెల్యే ఆదేశాలు మేరకు ఆయన కుమారుడు గద్దె క్రాంతి కూడా బాధితులను పరామర్శించి వారికి నెలరోజులకు సరిపడా నిత్యావసర సరుకులు, అలాగే దుప్పట్లు, చీరలు, కండువాలు, లుంగీలు మరియు ఇతర అవసరమైన వస్త్రాలు అందించారు. అవసర సమయంలో ప్రజలకు అండగా నిలవడం తమ బాధ్యత అని గద్దె క్రాంతి కుమార్ తెలిపారు. ప్రభుత్వం తరఫున కూడా తగిన సాయం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అగ్నిప్రమాదంతో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు గద్దె కుటుంబం అందించిన ఈ సహాయం అక్కడి ప్రజల్లో నమ్మకాన్ని, ధైర్యాన్ని నింపింది. కార్యక్రమంలో డివిజన్ టీడీపీ అధ్యక్షులు గల్లా శ్రీనివాస్, మోటేపల్లి చిన్నా, పొనమాల లక్ష్మీ, బండారు కుమారి, వన్నెంరెడ్డి రాధా, రేమాల సత్యనారాయణ, గుండు శ్రీను, పోలుకొండ రామమోహన్, పోదూరు పవన్, కొక్కెర తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

---



## దేశాన్నే ఆకట్టుకున్న బీరం విద్యార్థుల సృజనాత్మక ప్రతిభ

**ఖాజీపేట, డిసెంబర్ 09 , (వుదయం ప్రతినిధి)** ముంబైలోని జాతీయ స్థాయి విద్యా మరియు మానవ వనరుల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛ భారత్ అంశంపై జరిగిన జాతీయ స్థాయి చిత్రలేఖన, అందమైన అక్షరాల రాత పోటీలలో బీరం శ్రీధర్ రెడ్డి విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు దేశవ్యాప్తంగా తమ ప్రతిభను చాటుకుని ఘన విజయం సాధించారు.స్వచ్ఛ భారత్ అంశాన్ని ఆధారంగా చేసుకుని నిర్వహించిన ఈ పోటీలలో మొత్తం 26 మంది విద్యార్థులు ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచారు. వీరిలో విజయం సాధించిన విద్యార్థులు రానున్న జనవరి నెలలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం మరో విశేషం. ఈ సందర్భంగా వారికి ప్రశంసాపత్రాలు, షీల్డులు, జ్ఞాపికలు అందజేశారు.ఈ సందర్భంగా బీరం విద్యాసంస్థల అధినేత, కడప జిల్లా భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు బీరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ,"ఏ పోటీలోనైనా గెలుపు సాధించాలంటే ముందుగా వినిపించేది బీరం విద్యార్థుల పేరే. చేతిరాత మన వ్యక్తిత్వానికి, శ్రద్ధకు, సహనానికి, సృజనాత్మకతకు అద్దంలాంటిది" అంటూ విద్యార్థులను అభినందించారు.అలాగే సంస్థ చైర్‌పర్సన్ సరస్వతమ్మ, డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్, ప్రిన్సిపల్ శ్వేత మాట్లాడుతూ,"రాబోయే రోజుల్లో ఏ పోటీ జరిగినా గెలుపు పేరు మొదట వినిపించేది మా బీరం విద్యార్థులదే" అని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

---

## శాస్త్రీయబద్ధంగా మండలాల విభజన చేయాలి

**కర్నూలు డిసెంబర్ 9 వుదయం న్యూస్ ప్రతినిధి :** ఆదోని కేంద్రంగా ప్రత్యేక జిల్లాను ఏర్పాటు చేయాలని, ప్రజలకు ఇబ్బందులు లేని విధంగా ఆదోని మండలాన్ని పునర్విభజన చేయాలని కోరుతూ మంగళవారం రోజు కర్నూలు లోని జన విజ్ఞాన వేదిక కార్యాలయంలో ప్రెస్ మీట్ జరిగింది. పెద్ద హరివాణం మండలం సాధన కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ప్రెస్ మీట్ కార్యక్రమానికి ఆదినారాయణ రెడ్డి అధ్యక్షత వహించారు. సంఘీభావంగా రాయలసీమ విద్యావంతుల వేదిక, రైతు కూలీ సంఘం నాయకులు, ప్రజాస్వామ్య సంఘాల ఐక్య వేదిక, జన విజ్ఞాన వేదిక సభ్యులు పాల్గొన్నారు. ముందుగా ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ, అత్యంత వెనుకబడిన ప్రాంతం, కరువు వలసలతో సతమత మవుతూ వున్న పశ్చిమ ప్రాంతాన్ని ఆదోని కేంద్రంగా ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయాలని, అతి పెద్ద మండలం గా ఉన్న ఆదోని మండలాన్ని శాస్త్రీయంగా విభజించి, అన్ని సౌకర్యాలతో ఉన్న పెద్ద హరివాణం ను ప్రత్యేక మండలంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కమిటి కో కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, ఆదోని మండలం లో వివాద రహితంగా గ్రామాలను విలీనం చేయాలని, సుదూర గ్రామాలను సమీప మండల కేంద్రాలలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. సుధాకర్ మాట్లాడుతూ, ప్రజల నుండి, ఆదోని మండలం లోని పలు గ్రామాలనుండి వ్యతిరేకత లేకుండా అందరికీ ఆమోదయోగ్యంగా పెద్ద హరివాణం మండలం ఏర్పాటు చేయాలని, సుదూర గ్రామాలను మినహాయించాలని, అవసరమైతే ప్రజల అభీష్టం మేరకు పెద్ద హరివాణం తో పాటు అదనంగా మండల కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.




---

# భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగొద్దు






## కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

**కర్నూలు డిసెంబర్ 9 వుదయం న్యూస్ ప్రతినిధి :** మంత్రాలయం పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీ చేసిన. జిల్లా ఎస్పీ ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలి. మంత్రాలయం పోలీస్ స్టేషన్ ను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మంగళవారం వార్షిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. మంత్రాలయం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తులు, వాటి పురోగతి పై కేసుల ఫైళ్ళను క్షుణ్ణంగా పరిశీలించారు. రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల గురించి ఆరా తీశారు. మంత్రాలయం పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. డ్రంకెన్ డ్రైవ్, ఒపెన్ డ్రింకింగ్ లపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేపట్టాలన్నారు. కేసులు నమోదు చేసి , శిక్షలు పడేవిధంగా చేయాలన్నారు. ప్రాపర్టీ కేసులను చేధించాలన్నారు. రికవరీలు చేయాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ చేయాలన్నారు. బాధితులు పోలీసు స్టేషన్ ను ఆశ్రయించినప్పుడు వారి సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. సైబర్ నేరాల పై, మహిళల చట్టాల పై ప్రజలకు అవగాహన చేయాలన్నారు. మంత్రాలయం రాఘవేంద్ర స్వామి దర్శనార్థం వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు. పార్కింగ్ ప్రదేశాలను పకడ్బందీగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ తో పాటు ఎమ్మిగనూరు డిఎస్పీ ఎమ్. ఎన్. భార్గవి, డిసిఆర్ బి సిఐ గుణశేఖర్ బాబు, మంత్రాలయం సిఐ రామాంజులు, ఎస్సై శివాంజల్ ఉన్నారు.

---




### మహిళలు స్వశక్తితో ఎదగాలి

# భవిష్యత్ తరానికి స్ఫూర్తి కావాలి

*రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ*

**కర్నూలు, డిసెంబర్ 9 వుదయం న్యూస్ ప్రతినిధి :** మహిళలు తమ ప్రతిభ, ఆత్మవిశ్వాసం, కృషితోనే సామాజికంగా, ఆర్థికంగా పైస్థాయికి ఎదగాలని, తద్వారా భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలవాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డా. రాయపాటి శైలజ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని సూర్యభవన్ దేవాలయం సమీపంలోని శక్తి సదన్ ను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె వసతి గృహం లో ఉన్న మాట్లాడి వారి పరిస్థితులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ అవసరమైన వారికి లీగల్ కౌన్సిలింగ్, సైకలాజికల్ సపోర్ట్ అందించాలని అధికారులకు సూచించారు. వసతి గృహం నిర్వహణ విధానం, రోజువారీ రికార్డులు, హాజరు పట్టికలు, మూమెంట్ రిజిస్టర్లు తదితరాలను సమీక్షించారు. సదుపాయాల పరిశీలన – మౌలిక వసతులపై సూచనలు చేశారు. వంటగది, పడకగదులు, చేతి అల్లిక యూనిట్లు, కుట్టు మిషన్లు, శిక్షణ విభాగాలను పరిశీలించారు. మహిళా స్వశక్తీకరణలో భాగంగా ప్రభుత్వం జమ చేస్తున్న జన్–ధన్ ఖాతాలో నెలకు ₹500 డిపాజిట్లు సరైన విధంగా చేరుతున్నాయో లేదో పరిశీలించి, ఖాతాల వివరాలు అప్డేట్ చేయాలని ఆదేశించారు. ధైర్యం, విద్య, ఉపాధి – మహిళల పురోగతికి మూలాధారాలు అన్నారు. ప్రభుత్వం మహిళల భద్రత, విద్య, ఉపాధి కోసం సమగ్ర చర్యలు తీసుకుంటోందని, మహిళలు ధైర్యంగా ఉండాలని, తమ ప్రతిభను నమ్ముకొని ముందుకు సాగాలని, స్వశక్తితో పైకి రావడమే వారి జీవిత విజయానికి పునాది అని తెలిపారు. శక్తి సదన్ ద్వారా చదివి, ఉద్యోగాలు సాధించిన మహిళలపై ప్రశంసలు కురిపించారు. వసతి గృహం నుంచే చదివి నలుగురు పోలీస్ శాఖలో, నలుగురు నర్సింగ్ రంగంలో, ఐసిడిఎస్ విభాగంలో ఉద్యోగాలు సాధించారని పేర్కొంటూ, వారు స్ఫూర్తిదాయక వ్యక్తులని అభివర్ణించారు. ప్రస్తుతం పలువురు యువతులు డీఎస్సీ, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారని ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఎన్జీవో ప్రతినిధులు వసతి గృహానికి స్వంత భవనం కోసం స్థల కేటాయింపు అవసరమని విజ్ఞప్తి చేయగా, సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సానుకూల చర్యలు తీసుకుంటామని చైర్ పర్సన్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయ శక్తి ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి విజయరాజు, అధికారులు పాల్గొన్నారు.

---

## రాష్ట్రస్థాయి హాకీ పోటీలను ప్రారంభించిన మా రెడ్డి లతా రెడ్డి





**పులివెందుల, డిసెంబర్ 09, (వుదయం ప్రతినిధి)** పులివెందులలోని క్రీడా మైదానంలో అండర్–17 రాష్ట్రస్థాయి హాకీ పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను అధికారికంగా ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్న ఆమె, వారిలో స్ఫూర్తిని నింపుతూ మాట్లాడారు. గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్రస్థాయికి ఎదిగిన క్రీడాకారులను ఆమె అభినందించారు. క్రీడాకారులను ప్రోత్సహించే దిశగా, ఈ టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలకు తన వంతు సహకారంగా ₹10,000 నగదు బహుమతిని మొదటి బహుమతి గా ప్రకటించారు. రెండో బహుమతిగా రిటైర్డ్ పిఈటి విజయ ప్రసాద్ రెడ్డి 5,000,హాకీ అసోసియేషన్ మూడో బహుమతిగా 3000,బెస్ట్ ప్లేయర్స్ కి 6000 మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ ప్రకటించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి వచ్చిన క్రీడాకారులకు మారెడ్డి లతా రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్‌ఫైడ్ డైరెక్టర్ శశిభూషన్ రెడ్డి పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ , ఎంఈఓ 2 రామానాయుడు పుష్పగిరి స్కూల్ కస్పాడెంట్ ,టీడీపీ నాయకుడు ఓబుల్ రెడ్డి బిజెపి నాయకుడు భాను ప్రకాష్,అధికారులు, హాకీ అసోసియేషన్ సభ్యులు శ్రీకాంత్ శేఖర్ పాల్గొన్నారు.

---

## కోటి సంతకాల సేకరణకు అనూహ్య స్పందన

*మాజీ ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి*



**ఆత్మకూరు డిసెంబర్ 9 తేదీ (వుదయం ప్రతినిధి )**మెడికల్ కళాశాలల ప్రైవేటికరణను నిరసిస్తూ వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూరు నియోజకవర్గంలో చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించిందని, ప్రజల మద్దతుతో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని ఆత్మకూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలకు వైద్యం, విద్యార్థులకు వైద్యవిద్య అందించాలనే మహోన్నత సంకల్పంతో గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 17 మెడికల్ కళాశాలలను రాష్ట్రంలో ఏర్పాటు చేసేలా ప్రణాళిక సిద్ధం చేశారని, వాటిలో 7 కళాశాలలు పూర్తి కాగా మిగిలినవి నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. ఈ ప్రభుత్వ వైద్యశాలలు పూర్తయితే ఆ ప్రాంతంలో వైద్యంతో పాటు అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని, అయితే ప్రస్తుత కూటమి ప్రభుత్వం వీటిని పీపీపీ విధానంలో ప్రైవేటికరణ చేసి తమ వాళ్లకు దోచి పెట్టాలని చూస్తోందని, ప్రైవేటికరణ చేస్తే వైద్య విద్యార్థులపై ఫీజుల భారంతో పాటు పేదలకు వైద్యం కూడా అందుబాటులోకి రాదని, దీని వల్ల అన్ని విధాలుగా నష్టపోతామని పేర్కొన్నారు. పార్టీ ఆదేశాల మేరకు బుధవారం (10వతేది) వాటిని నియోజకవర్గ కేంద్రమైన ఆత్మకూరు నుండి జిల్లా పార్టీ కార్యాలయానికి ప్రత్యేక వాహనం ద్వారా పంపే ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఆత్మకూరు నియోజకవర్గ వ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ చేసిన ముమ్మరంగా చేపట్టి విజయవంతం చేసిన నాయకులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

అదే విధంగా ఈ నెల 15వ తేది జిల్లా కేంద్రంలో భారీ ర్యాలిలు నిర్వహించి సంతకాల సేకరణ పత్రాలు జిల్లా కేంద్రాల నుంచి కేంద్ర కార్యాలయానికి పంపించే, కార్యక్రమం జరుగుతుందని, జిల్లా కేంద్రంలో జరిగే ర్యాలీ కార్యక్రమానికి ఆత్మకూరు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి అత్యధిక సంఖ్యలో వైఎస్సార్సీపీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

---



## శాంతినగర్ లో కోటి సంతకాల సేకరణ

**ఆత్మకూర్ డిసెంబరు 9వ తేదీ వుదయం ప్రతినిధి** మెడికల్ కళాశాలల ప్రైవేటికరణను నిరసిస్తూ ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధి ఒకటవార్డు శాంతినగర్ లో ఒకటవ వార్డు ఇంచార్జ్ నంద బ్రహ్మానాయుడు సుబ్బారెడ్డి వైఎస్సార్సీపీ నాయకులు ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 1వ వార్డులో సోమవారం ముమ్మరంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి యువత అనూహ్యంగా స్పందించడం గమనార్హం. యువత స్పందిస్తూ మా పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తును, పేదోళ్లకు అందవలసిన ఉచిత వైద్యమును ఈ కూటమి ప్రభుత్వం నాశనం చేస్తుందని గొప్ప వాళ్లకు మాత్రమే ఈ ప్రభుత్వం పట్టం కడుతుందని కనుక మెడికల్ కాలేజీ ప్రైవేటుకరణను మేము పూర్తిగా వ్యతిరేకిస్తు సంతకాలు చేస్తున్నామని వాళ్లు తెలియజేశారు. పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి ఆదేశాలతో పట్టణ అధ్యక్షులు నాగులపాటి ప్రతాప్ రెడ్డి సూచనలతో వైఎస్సార్సీపీ నాయకులు సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహించారు. 1వ వార్డు ఇన్ చార్జి నందా బ్రహ్మానాయుడు, కోటంరెడ్డి సుబ్బారెడ్డి, మహేష్, నాగరాజు, పెంచలస్వామి, బాలరాజు, శేఖర్, అశ్విని, జ్యోతి తదితరులు సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

---

### సోమశిల పరిధిలోని హత్య కేసులో ..

## ఏడుగురు ముద్దాయిలకి జీవిత ఖైదు, ఒక్కొక్కరికి 5000/- జరిమానా

**ఆత్మకూరు డిసెంబరు 9వ తేదీ (వుదయం ప్రతినిధి)** జిల్లా యస్.పి. డా. అజిత వేజెండ్ల ఐపీఎస్ ఆదేశాల మేరకు, అడిషనల్ యస్.పి. సూచనల మేరకు, గుడ్ ట్రయల్ మానిటరింగ్ వ్యవస్థను బలోపేతం చేసి ముద్దాయిలకి కఠిన శిక్షలు పడేలా చేస్తున్న నెల్లూరు పోలీసులు. 05.11.2014 న అనంతసాగరం మండలం పరిధిలో పీకే పాడులో, పంచాయితీ కుళాయి వద్ద జరిగిన వివాదం, పాత కక్ష్యలు మనసులో పెట్టుకొని, మృతురాలిని ఇనుప రాడ్ తో తలపై 8 మంది ముద్దాయిలు కొట్టగా మృతి చెందినట్లు, బావ నారయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమశిల స్టేషన్ నందు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేయడమైనది. తగిన సాక్ష్యాలను పొందుబరచగా ప్రాసిక్యూషన్ వారు నేరం రుజువుచేయడంతో నేడు నెల్లూరు 8 ఏడీజె కోర్టు వారు 7 మంది ముద్దాయిలకి జీవిత ఖైదు జైలు శిక్ష రూ. 5000 జరిమానా విధించడం జరిగింది. ఈ కేసును అప్పటి ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ ఎమ్ డీకే అల్తాఫ్ హుస్సేన్ గారు దర్యాప్తు చేసి చార్జి షీటు దాఖలు చేయగా, ప్రస్తుతం ఉన్న ఆత్మకూరు సీఐ శ్రీ జి. గంగాధర్ గారు సాక్ష్యాలను పొందుపరిచినారు.ఎవరైనా నేరాలకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించిన నెల్లూరు జిల్లా ఎస్పీ బాధితులకు, ఫిర్యాదుదారులకు ఖచ్చితమైన న్యాయం జరిగేలా సాక్ష్యాధారాలను సేకరించి, నేర నిరూపణ చేస్తున్న జిల్లా పోలీసులు. జిల్లా పోలీసుల విశేష కృషి వల్ల ఇప్పటికే చాలా కేసులలో నేరస్థులకు శిక్షలు పడుతున్నవైనం.

# గోదావరి డెల్టాకు పూర్వవైభవం

- ఉభయగోదావరి జిల్లాల ముంపు నివారణకు లైడార్ సర్వే
- జగన్ హాయాంలో గోదారి డెల్టాకు తీవ్ర నష్టం
- డెల్టా ఆధునీకరణకు చర్యలు
- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు



**అమరావతి డిసెంబర్ 9 వుదయం ప్రతినిధి** గోదావరి డెల్టా ముంపు సమస్య పరిష్కరించడంతో పాటు, ఇరిగేషన్ సమస్యలను పరిష్కరించేలా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని, దీని కోసం డెల్టా ప్రాంతంలో లైడార్ సర్వే కోసం రూ.13.4 కోట్ల రూపాయలు మంజూరు చేశామని తెలిపారు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు. మంగళ వారం అమరావతి సచివాలయంలో గోదావరి డెల్టా ఆధునీక రణ పనులపై సంబంధిత ఇరిగేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ డిసెంబర్ కు గోదావరి జిల్లాల్లో ముంపు సమస్య మరియు లాకులు, గేట్ల మరమ్మత్తు లకు సమగ్ర డిపిఆర్ తయారు చేయాలని ఏజెన్సీని ఆదేశిం చారు.గత 5ఏళ్ళ వైసిపి పాలనలో గోదావరి డెల్టా మోడ్రనైజే షన్ కు నిధులు ఉన్నా పనులు చేయకపోవడమే కాకుండా సగంలో ఉన్న పనులను ప్రీక్లోజర్ చేసి, 150 ఏళ్ళలో గోదావరి డెల్టాకు ఎవరూ చేయలేనంత ద్రోహం చేసి, డెల్టా అభివృద్ధికి, ఆధునీకరణ పనులకు సైంధవుడిలా జగన్ అడ్డు పడ్డారని మంత్రి నిమ్మల ఎద్దేవా చేశారు. ఆధునీకరణ పనులు మధ్యలోనే నిలిపేయడంతో ఉభయ ఉమ్మడి గోదావరి జిల్లాల్లో ముంపు సమస్య తలెత్తడంతో పాటు లాకులు గేట్లు మరమ్మత్తుల పనులు, డ్రైన్ల లో పూడిక తీత పనులు, ఏటిగ ట్లను బలోపేతం చేసే పనులు నిలిచిపోయి, పంటలు నాశన మైపోయిన పరిస్థితి వచ్చిందని అన్నారు.

దీని కారణంగా ఒకప్పుడు ఆంధ్రప్రదేశ్ కు ధాన్యాగారంగా ఉన్న గోదావరిడెల్టా లో ఇప్పుడు మొదటి పంట వేయలేని పరిస్థితి వచ్చిందని, రెండో పంట మాత్రమే వేయాల్సి వస్తోందని, ఇలా డెల్టా రైతులు తీవ్రంగా నష్టపోతు న్నారని, గోదావరి డెల్టాకు పూర్వవైభవం తీసుకొచ్చేలా వెంటనే లైడార్ సర్వే పూర్తి చేసి, డెల్టా ఆధునీకరణ పనులు మొదలుపెట్టేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశిం చారు మంత్రి నిమ్మల రామానాయుడు. గత ప్రభుత్వంలో నిధులు ఉన్నా కూడా కాలువలు, డ్రైన్లలో మట్టితీయకపోగా, లాకులు షట్టర్ల కు కనీసం గ్రీజు పెట్టడానికి ఒక్కరూపాయి కూడా విడుదల చేయలేదని, మంత్రి నిమ్మల ఎద్దేవా చేశారు. ఇప్పటికే ధవళేశ్వరం బ్యారేజి కి కొత్త గేట్లను ఏర్పాటు చేయ డానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ.150 కోట్లును మంజూరు చేశారని ఈసందర్భంగా గుర్తుచే శారు.ఈ సమావేశంలో ఇరిగేషన్ అడ్వైజర్ ఎం. వెంకటేశ్వ రరావు, ఈఎన్సీ నరసింహామూర్తి, గోదావరి డెల్టా సిస్టమ్ సిఈ, ఎస్ఈ,ఈఈలు, ఏజెన్సీ ప్రతినిధులు మరియు ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.



## అవినీతికి అంతమెప్పుడు?

**మురళీమోహన్ రాజు**

**ప్రొద్దుటూరు, డిసెంబర్ 09, (వుదయం ప్రతినిధి)** దేశాన్ని పట్టి పీడిస్తున్న పెద్ద సమస్య అవినీతి, దీనికి అంతమెప్పుడని పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియే షన్ అధ్యక్షుడు కె.మురళీమోహన్ రాజు పేర్కొన్నారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం ప్రొద్దుటూరు రామేశ్వరం లోని ఎస్.పి.సి.ఎన్.మున్సిపల్ ఉన్నత పాఠశాల నందు అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం సందర్భంగా వకృత్వ పోటీలు నిర్వహించి, పోటీలో గెలు పొందిన విజేతలకు ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా మురళీమోహన్ రాజు మాట్లాడుతూ అవినీతి ప్రపంచ దేశాలన్ని ంటినీ ప్రభావితం చేస్తున్న ఒక సామాజిక, రాజకీయ, ఆర్థిక సమస్య. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థల్ని బలహీనపరుస్తుందని వివరించారు.ప్రాధ్యానోపాధ్యా యులు సత్య బాబు మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ, చట్టాల అమలు, పాలనా రంగంలో నిర్ణయాలను ప్రభావితం చేసి, ప్రజాస్వామ్య సంస్థల పునాదుల్ని ఈ అవినీతి బలహీన పరుస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు సుబ్బయ్య, వెంకటేశ్వర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## అగ్ని బాధిత కుటుంబానికి ఇంటినిర్మాణ సామాగ్రి వితరణ

**చింతూరు. డిసెంబర్ 07 వుదయం న్యూస్ :** మండలం లోని పేగ పంచాయతీ లోని వంక గూడెం గ్రామానికి చెందిన కరక ముత్తమ్మ అనే ఆదివాసి మహిళ ఇల్లు గత ఆదివారం అగ్నిప్రమాదానికి గురై కాలిపోయింది.కూలి నాలి చేసుకొంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న ముత్తమ్మ భర్త కూడా కాలం చేయటం తో ముగ్గురు పిల్లలను తన కష్టం తో పోషించు కొంటు వచ్చింది. తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న నేపద్యం లో అగ్ని ప్రమాద ఘటన జరిగింది.ఆమె పరిస్థి తిని గ్రామస్తులు స్థానిక తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జే.కే. సి టి చైర్మన్ జమాల్ ఖాన్ దృష్టికి తీసుకు రాగా ఆయన స్పందించి ముత్తమ్మ ఇంటి నిర్మాణానికి కావల సిన సిమెంట్ రేకులు,ఇనుప పైపులను అందజేశారు.ఈ కార్యక్రమంలో పి. సాల్మన్ రాజు.రియాజ్, పేగ గ్రామ స్తులు కరక ముత్తయ్య,కరక భద్రయ్య పాల్గొన్నారు.

# 21న అమరవీరుల సభను జయప్రదం చేయండి

**సిపిఎం జిల్లా కార్యదర్శి బొప్పన కిరణ్**



**చింతూరు, డిసెంబర్ 09 వుదయం న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో 1980 తర్వాత దోపిడి గురవుతున్న గిరిజను లను చైతన్యవంతం చేస్తూ, దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తూ, ఆదివాసి సమాజాన్ని కదిలిస్తూ, అటు చట్ట సభల్లో కూడా గిరిజనుల గొంతును వినిపిస్తూ ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి పాటుపడిన అమరవీరులను స్మరించుకునేందుకు ఈనెల 21న చింతూరు కేంద్రంలో సిపిఎం అమరవీరుల సభను నిర్వహించడం జరుగుతుందని ఈ సభను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బొక్కెన కిరణ్ పిలు పునిచ్చారు. ఆదివారం నాడు చింతూరులో ముర్రం రంగమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1980 కాలంలో గిరిజనులను వెట్టి చాకిరీ చేయించుకుంటూ, ఫారెస్ట్ అధికారులు కాంట్రాక్టర్లు గిరిజ నుల శ్రమను దోచుకుంటూ గిరిజనులను అడవిలోకి పోకుండా మేకలు ఆవులు మేపుతున్న సందర్భంలో కేసులు పెడుతూ, బిపిఎల్ లాంటి సంస్థలు ఆదివాసులను దోపిడీ చేస్తున్న క్రమంలో ఎర్రజెండా చేతబట్టి గిరిజనుల ఐక్యం చేసి, దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం చేసి నేలకొరిగిన వీరులు అనే కమంది ఉన్నారని, వారిని స్మరించుకునేందుకు ఈనెల 21న అమరవీరుల సభ నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈ సభను అందరూ జయప్రదం చేయాలన్నారు. సమావేశంలో సీసం సురేష్, చింతా రాంబాబు, మొట్టమ్ రాజయ్య, లక్ష్మణ్, సుబ్బారావు,బీవీ రమణ, మల్లేశ్,మడకం చిన్నయ, పట్రా రమేష్, సోడి దుర్గరావు, చిన్నక్క,పాల్గొ న్నారు.



## ఘనంగా వైయస్ భారతి రెడ్డి జన్మదిన వేడుకలు

**పులివెందుల, డిసెంబర్ 09, (వుదయం ప్రతినిధి)** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సతీమణి వైయస్ భారతి రెడ్డి 49వ జన్మదిన వేడుకలను పులివెందుల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. భాకరాపురం సమీపంలోని జగన్ క్యాంపు కార్యాలయంలో వైయస్ భారతీ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మున్సిపల్ ఇంచార్జ్ వైస్ మనోహర్ రెడ్డి మున్సిపల్ వరప్రసాద్ పట్టణ అధ్యక్షుడు హల్ గంగాధర్ రెడ్డి ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప మున్సిపల్ మాజీ చైర్మన్ రుక్మిణి దేవి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కార్యకర్త లకు మంచి పెట్టారు. కార్యక్రమంలో కౌన్సిలర్ లక్ష్మీ ప్రసన్న కో ఆప్షన్ నెంబర్ చంద్రమౌళి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చంద్రమౌళి కలందర్ విజయ్ బాబ్జాన్ పద్మనాభ రెడ్డి కనక గంగరాజు మల్లెల పుల్లయ్య రసూల్ కార్తీక్ కృష్ణమూర్తి కోళ్ల భాస్కర్ సూరి తొండూరు రమేష్ సాక్షి శీను సంపత్ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**మన వృద్ధాశ్రమంలో జరిపిన కోడుమూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అనంతరత్నమ్**

**కర్నూలు డిసెంబర్ 9 వుదయం న్యూస్ ప్రతినిధి :** కోడుమూరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ అనంతరత్నంమ్ ఆధ్వర్యంలో మరియు కాంగ్రెస్ పార్టీ కర్నూల్ మండల అధ్యక్షురాలు బొగ్గుల హైమావతి కాంగ్రెస్ నాయకులు డబ్లు సత్యరాజు కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ కార్యదర్శి శేషయ్య అందరు కలిసి మంగళ వారం రోజు ఉదయం 11 గంటలకు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షురాలు, ఇండియా కూటమి చైర్మన్ కాంగ్రెస్ పార్టీ అధినాయకురాలు సోనియా గాంధీ బర్త్ డే వేడుకల సందర్భంగా కర్నూల్ బి క్యాంప్ లాస్ట్లో ఉన్న మన వృధాశ్రమంలో ఉయో వృద్ధుల సమక్షంలో సోనియా గాంధీ బర్త్ డే కేక్ కట్ చేసి ఓయో ఉరవృద్ధులకు ఆపిల్ పండ్లు అందించడం జరిగింది ఈ సందర్భంగా అనంత రత్నమ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి నాయకత్వంలో త్యాగశీలి సోనియ గాంధీ బర్త్ డే ను మన వృద్ధుల ఆశ్రమంలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉన్నది కావున ప్రతి ఒక్కరూ ఎవరికీ తోచినంతగా వారు ఇలాంటి వారికి సహాయ సహకా రాలు అందిస్తే బాగుంటుందని మాట్లాడారు.

# పేదవారి డాక్టర్ కలను దూరం చేస్తున్న కూటమి ప్రభుత్వం

**రాష్ట్ర అధికార ప్రతినిధి ఎమ్మెల్యే రాచమల్లు**



**ప్రొద్దుటూరు, డిసెంబర్ 09, (వుదయం ప్రతినిధి)** ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేస్తే పేదవారి డాక్టర్ కల దూరమవుతుందని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రైవేటు పాలనలో ఫీజులు పెరిగిపోగా, వైద్యం కూడా లాభాల వ్యాపారమవుతుందని విమర్శించారు. ప్రజల ప్రయోజనాలు దెబ్బతినే నిర్ణయాలను ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే చరిత్రలో తప్పు నిర్ణయం తీసుకున్న నేతలుగా మిగిలిపోతారని హెచ్చరించారు.రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయాలనే ప్రయత్నాన్ని మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి తీవ్రంగా ఎద్దేవా చేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాల కలలైన డాక్టర్ అవ్వాలనే అవకాశాన్ని దూరం చేసే నిర్ణయం ఇది అని ప్రభుత్వ ఆలోచన విధానంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రైవేట్ పాలనలో మెడికల్ విద్య ఖర్చులు భారీగా పెరిగిపోతాయి. సూపర్ స్పెషాలిటీ హాస్పిటళ్లలో చికిత్స సాధారణ ప్రజలకు అందని ఖర్చుతో కూడుకున్న వైద్యంలా ఉంటుందని తక్కువ సిబ్బంది, ఎక్కువ ఫీజులతో వ్యాపార ధోరణి పెరిగి విద్య, వైద్యం లాభాల వ్యాపారంగా మారిపోతుందని విమర్శించారు. ప్రభుత్వం నడిపే మెడికల్ కాలేజీల వల్లే పేదలు కూడా డాక్టర్లు అవుతున్నారు. ఆరోగ్య సేవలు అందుబాటులోకి వస్తున్నాయి.అలాంటి కాలేజీలను ప్రైవేటులకు అప్పగిస్తే పేదవారి కలలు కలలుగానే మిగిలిపోతాయి అని వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు.దేశంలో జరుగుతున్న విమాన సమస్యలు, ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రస్తావిస్తూ బాధ్యతాయుతమైన పరిపాలన ఎలా ఉండాలో లాల్‌బహదూర్ శాస్త్రి వంటి మహానుభావుల నుంచి నేర్చుకోవాలని సూచించారు. తప్పిదం జరిగితే నైతిక బాధ్యత వహించే నేతలు ఈ దేశానికి అవసరమని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రజలపై ప్రభావం చూపే ప్రతి నిర్ణయం గురించి ప్రభుత్వం ఆలోచిం చాలన్నారు. విద్య, వైద్య రంగాలను ప్రైవేటు చేతుల్లో పెట్టడం వల్ల ప్రజలకు కలిగే నష్టాన్ని అర్థం చేసుకొని సీఎం చంద్రబాబు నాయుడు తెలుసుకోవాలని అన్నారు. లేదంటే చరిత్రలో తప్పు నిర్ణయాలు తీసుకున్న నేతగా నిలిచిపోతారని హెచ్చరించారు.




## మల్లికార్జునపురంలో తాగునీటి సమస్య

- బోరు బావులు దగ్గరికి వెళ్లి నీళ్లు తెచ్చుకుంటున్నాం
- ప్రజలు పట్టించుకోని అధికారులు

**పులివెందుల, డిసెంబర్ 09, (వుదయం ప్రతినిధి)** పులివెందుల మండల పరిధిలోని ఎర్రబల్లె పంచాయితీ మల్లికార్జునపురం గ్రామంలో గత వారం రోజుల నుంచి నీటి కోసం గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలో ఉన్న బోరుకు సంబంధించి మోటర్లు చెడిపోవడంతో వారం రోజులుగా నీరు సరఫరా కాలేదు. దీంతో గ్రామ ప్రజలు నీటి కోసం గ్రామ సమీపంలో ఉన్న తోటల దగ్గరున్న బోరు బావులు దగ్గరికి వెళ్లి నీరు తెచ్చుకుంటు న్నారు. వారం రోజుల నుంచి నీరు రాకున్నప్పటికీ సంబంధిత అధికారులకు తెలియజేసిన చూసి చూడనట్లు వివరిస్తున్నారు తప్ప ఎటువంటి చర్యలు తీసుకో వడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ఉన్న మోటర్లు మరమ్మతులు గురికావడంతో వాటిని తయారు చేసే నాధుడే లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ సెక్రటరీకి తెలియజేసిన ఆయన నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని వారు ఆపోతున్నారు.

# మున్సిపల్ పెట్రోల్ బంక్ స్వలాభం కోసం ఏర్పాటు

**టిడిపి పట్టణ అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్**



**ప్రొద్దుటూరు, డిసెంబర్ 09, (వుదయం ప్రతినిధి)** చల్లా రాజగోపాల్ యాదవ్ మంగళవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని టిడిపి కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావే శంలో మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో ప్రొద్దుటూరు 3 టౌన్ పోలీసు స్టేషను ప్రక్కన మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేశారని, ప్రస్తుతం అక్కడ పనిచేసె ఓ ఉద్యోగి బదిలీపై వెళ్తూ తెలిపిన వివరాల ప్రకారం దాదాపు 1 కోటి 30 లక్షల రూపాయల మొత్తం మున్సిపల్ ఖజానాకు చేరలేదని, ఈ పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసే సమయంలో ఎమ్మెల్యే గా రాచమల్లు శివప్రసాద్ రెడ్డి వుండేవారని, మున్సిపల్ పాలకవర్గం మొత్తం అప్పుడూ, ఇప్పుడు వైసీపీ దే అని, ఈ తరుణంలో ఈ మొత్తం ఎవరికి చేరిందో తెలిపాల న్నారు. ఇటీవల ఎగ్జిబిషన్ గుత్తేదారు వర్షాల కారణంగా నష్టపోయి ఎగ్జిబిషన్ వేలం మొత్తం చెల్లించేందుకు సమయం కోరితే రిలే దీక్షలు చేసిన వైసీపీ నాయకులు ప్రస్తుతం ఏమి సమాధానం చెబుతారన్నారు.

పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి నల్లబోతుల నాగరాజు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సీజన్ కు ఒక దేవుడిని పూజిస్తారని, ఆయన చేసే ప్రమాణా లకు దేవుళ్లు సైతం భయాందోళనలకు గురయ్యే పరిస్థితి ఏర్ప డిందన్నారు. 10వ వార్డు కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మీదేవి అవినీతి చిట్టా కూడా తమ వద్ద వుందని తెలిపారు. సుబ్బిరెడ్డి కొట్టాల రామాలయం చందాల ద్వారా వచ్చిన మొత్తంతో గరి శపాటి వడ్డీ వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే రాచమల్లు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు ముని రెడ్డి ఇరువురికి శివాలయం రూముల వేలం పాట విషయంలో గతంలో డబ్బు అందినట్లు మాజీ శివాలయం చైర్మన్ ద్వారా ఇటీవలే తెలిసిందన్నారు. అనంతరం కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ వైస్ చైర్మన్ పాతకోట బంగారు ముని రెడ్డి ప్రమాణాలు చేయాలని పదేపదే చెబుతున్నారని ఆయన నందం సుబ్బయ్య హత్య విషయంలో ప్రమాణం చేయడానికి సిద్ధమా అని ప్రశ్నించారు. మున్సిపల్ పెట్రోల్ బంక్ స్వలాభం కోసం ఏర్పాటు చేసుకున్నారని, అదేవిధంగా సిరిపురి కాంప్లెక్స్ లో రూములు వారి అనునయులకే కేటా యించారని విమర్శించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులను ఓడించి ప్రొద్దుటూరు ప్రజలు వీరికి మరోసారి బుద్ధి చెప్పాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో టౌన్ బ్యాంక్ చైర్మన్ బొగ్గుల వెంకట సుబ్బారెడ్డి, టిడిపి నాయకులు బాబు తదితరులు పాల్గొన్నారు.

## తీపర్రులో స్కూల్ బస్సు ప్రమాద ఘటనపై మంత్రి కందుల దుర్గేష్ ఆరా

- ఆర్టీఏ నిబంధనలకు అనుగుణంగా స్కూల్ బస్సులు లేకపోతే కఠిన చర్యలు ఉంటాయని యాజమాన్యాలకు హెచ్చరిక
- స్కూల్ బస్సులు నాణ్యత ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ



**నిడదవోలు డిసెంబర్ 9 ఉదయం ప్రతినిధి** పెరవలి మండలం తీపర్రులో స్కూల్ బస్సు ప్రమాద ఘటనపై మంత్రి కందుల దుర్గేష్ ఆరా తీశారు. విజయ వాడ పర్యటనలో ఉన్న మంత్రి కందుల దుర్గేష్ కు తీపర్రు గ్రామంలో ఏటిగట్టు పై నుండి ఉదయం తాడిపర్రు జ్యోతి కాన్వెంట్ స్కూల్ బస్సు బ్రేక్ ఫెయిల్ అయి బోల్తా పడిందని తెలియగానే ఈ విషయంపై వెంటనే స్పందించి వాకబు చేసారు. అనంతరం స్వల్ప గాయాలతో స్కూల్ పిల్లలందరూ క్షేమంగా బయటపడ్డారన్న వార్త తెలియగానే ఊపిరి పీల్చుకున్నారు. వెంటనే సంబంధిత యాజమాన్యంతో, అధికారులతో మాట్లాడారు. గాయపడిన చిన్నారులకు తక్షణ వైద్య సదుపాయం అందించాలని ఆదేశించారు. తక్షణమే అధికారులను ఘటనా స్థలానికి వెళ్లి పరి శీలించమని ఆదేశించారు. ప్రమాదాలు జరగకుండా వాహనాన్ని సకాలంలో మరమ్మతు చేయించాలని స్కూల్ యాజమాన్యానికి సూచించారు. స్కూల్ బస్సులు నాణ్యత ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.ఆర్టీఏ నిబంధనలకు అనుగుణంగా స్కూల్ బస్సులు లేకపోతే కఠిన చర్యలు ఉంటాయని స్కూల్ యాజమాన్యాలను హెచ్చరించారు. ప్రమాదం జరిగినప్పుడు బయటకు వెళ్లడానికి ఎమర్జెన్సీ ఎగ్జిట్‌లు ఉండాలని, వాటి వాడకంపై పిల్లలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. డ్రైవర్లకు సరైన శిక్షణ, నిర్దిష్ట రూల్స్ పాటించడం పై అవగాహన కల్పించాలని ఆదేశించారు.. పాఠశాలలు, కళాశాలలకు విద్యార్థులను తీసుకెళ్లే స్కూల్ బస్సుల్లో ఏదైనా లోపం కనిపిస్తే సంబంధిత యాజమాన్యంపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.తల్లిదండ్రులు సైతం పిల్లల్ని స్కూలుకు బస్సుల్లో పంపించేటప్పుడు ఆయా బస్సుల పరిస్థితిని కూడా గమనించాలన్నారు. ఏదైనా లోపాలు ఉంటే సంబంధిత కళాశాలకు, పాఠశాలలకు వెంటనే ఫిర్యాదు చేయాలన్నారు. పిల్లల ప్రాణాలతో చెలగాటమాడతామంటే చూస్తూ ఊరుకోమని మంత్రి కందుల దుర్గేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.



## కోడుమూరులో టీడీపీకి షాక్

**వైఎస్ఆర్ సీపీ పార్టీలో చేరిక**

**కర్నూలు డిసెంబర్ 9 వుదయం న్యూస్ ప్రతినిధి :** కోడుమూరునియోజకవర్గంలో టీడీపీకి ఎదురుదెబ్బ తగిలింది. సి. బెలగల్ మండలం కంపాడు గ్రామానికి చెందిన 150 కుటుంబాలు మంగళవారం టీడీపీని వీడి వైసీపీలో చేరాయి. కొత్తగా చేరిన వారికి కోడుమూరు సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి ఆదిమూలపు సతీష్ కండువాలు కప్పి ఆహ్వా నించారు. టీడీపీ పాలనలో అభివృద్ధి, సంక్షేమం ఆగి పోవడంతో ప్రజలు వైసీపీ వైపు మొగ్గుచూపుతున్నారని నాయకులు తెలిపారు.

## కర్నూలు డీఈవోగా సుధాకర్ నియామకం

**కర్నూలు డిసెంబర్ 9 వుదయం న్యూస్ ప్రతినిధి :** కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈవో)గా ఎల్.సుధాకర్ను నియమిస్తూ రాష్ట్ర విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి కోన శశిధర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం విశాఖ జిల్లా భీమునిపట్నంలోని డేట్ కళాశాలలో సీనియర్ లెక్చరర్గా విధులు నిర్వహిస్తున్న సుధాకర్, త్వరలో బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తు తం డీఈవోగా పనిచేస్తున్న శామ్యూల్ పాలు ఎఫ్ఎసీ విధులకు నుంచి రిలీవ్ చేస్తూ ఉత్తర్వులలో పేర్కొన్నారు.



# మండల దీక్షతో ఆధ్యాత్మిక అయ్యప్పస్వాముల శబరిమల యాత్ర

**ఆత్మకూరు డిసెంబర్ 9వ తేదీ (వుదయం ప్రతినిధి )**ఆత్మ కూరు అలఘనాథ స్వామి దేవాలయం నుంచి మండల దీక్షను భక్తిశ్రద్ధలతో పూర్తిచేసుకున్న స్థానిక అయ్యప్ప స్వాములు శబరిమలై యాత్రకు మంగళవారం బయలుదే రారు. ఇదుముడి కట్టుకునే కార్యక్రమం ఆలయ ప్రాంగణంలో వేదఘోషల మధ్య నిర్వహించబడింది. శబరి మలై యాత్రకు బయలుదేరిన స్వాములు కేత మస్తాన్ రెడ్డి,కా పావెంకట సుబ్బా నాయుడు, లక్కు శ్రీను, లక్కు మోక్షిత, జనార్దన్ రెడ్డి, కంచి విజిల్ రెడ్డి స్వాములు.

స్వాములను ఆశీర్వాదాలతో తరించి పంపిన వారిలో 20వ వార్డు కౌన్సిలర్ సురా భాస్కర్ రెడ్డి, కేతా రవీంద్ర రెడ్డి, మనోహర్, దాసరి మధు, వెంకటేశ్వర్లు నాయుడు, విజయ్ భాస్కర్ రెడ్డి, సుబ్బరాజు, సొసైటీ కొండయ్య, ఇంజనీర్ కిష్టయ్య, సాయిబాబా, జమ్మల సుబ్బారెడ్డి, బి. వెంకటేష్, మన్న వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు. యాత్ర సాఫల్యంగా సాగాలని, అయ్యప్పస్వామి కటాక్షం లభించాలన్న ఆకాంక్షతో బంధుమిత్రులు, భక్తులు శుభాకాం క్షలు తెలియజేశారు.

# ఉమ్మడి కర్నూలు జిల్లాలో 5 వేలకు పైగా నిరుద్యోగ యువత

- రెండేళ్లు అయినా ఉద్యోగాలు ఇవ్వని పరిస్థితి
- "యువత మేలుకో" కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి

**కర్నూలు డిసెంబర్ 9 వుదయం న్యూస్ ప్రతినిధి :** కర్నూలు నగరంలోని హ్యాంగౌట్ హోటల్ కే ఎస్ ఆర్ కన్వెన్షనల్ నందు యువత మేలుకో కార్యక్రమం నిర్వహించారు ఆనంతరం యువతను ఉద్దేశించి ప్రసంగించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ వంటి హామీలను గాలికి వదిలేసిన కూటమి ప్రభుత్వం. అధికారంలోకి రావడానికి సూపర్ సిక్స్ అనే అబద్ధపు హామీలిచి రాష్ట్ర ప్రజలను మోసం చేయడం జరిగింది. జగన్ మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన వాలంటీర్లు ను మోసం చేసి ఎలక్షన్లల ముందర వాలంటిర్ లకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే 10వేల రూపాయలు ఇస్తామని చెప్పి వాలంటీర్ల వ్యవస్థను తొలగించింది ఈ కూటమి ప్రభుత్వం అని అన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 5వేలకు పైగా నిరుద్యోగ యువత ఉన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దగ్గర దగ్గర రెండు సంవత్సరాలు కావస్తుంది. ఎటువంటి నిరుద్యోగ భృతి ఇవ్వని పరిస్థితి. కాటసాని రాంభూపాల్ రెడ్డి చేసిన అభివృద్ధి ప్రజలకు తెలుసు నియోజకవర్గంలో ఏ రైతుకు అన్యాయం జరకుండా అధికార్లతోనూ, మంత్రులతో మాట్లాడి నియోజకవర్గం లో ప్రత్యేక చొరవ తీసుకుని అభివృద్ధి కి కృషి చేశాను.కూటమిలో రైతులకు గిట్టుబాటు ధర కల్పించలేక ఉల్లి, మామిడి, వేరుశనిగ వంటి పంటలు రోడ్డుపై పొసే పరిస్థితి రాష్ట్రంలో నెలకొందన్నారు. కూటమి ప్రభుత్వం ఏ రైతుకు గిట్టుబాటు ధర ఇచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. కాటసాని రాంబుపాల్ రెడ్డి నియోజకవర్గం లో జిల్లా కలెక్టర్లను మొదలుకొని అధికారులను పిలిపించి,రైతులకు పనులు చేయించారన్నారు. నన్నూరు నుంచి నాగలాపురం వరకు రోడ్లు హుసేనాపురం నుంచి గడివేముల వరకు రోడ్లు వేయించామన్నారు. మేము చేసిన పనులకు మీరు భూమి పూజలు చేస్తున్నారు. రైతుల నుంచి మొక్కజొన్న పంటను 2300 ఇచ్చి కొనే పరిస్థితులలో కూటమి ప్రభుత్వం లేదన్నారు. మా పార్టీ మీద, మా నాయకుల మీద అబండాలు వేయడం సిగ్గుచేటన్నారు. 42వేల మెజారిటీతో గెలిచిన నేతను నేను నాపై మాట్లాడే అర్హత కూటమి నాయకులకు లేదు. ఇండిపెండెంటుగా పోటీ చేసి చూడండి నా సత్తా ఏంటో మీకు తెలుస్తుందన్నారు. మందు తాగేవాళ్ళే మీ ప్రభుత్వాన్ని తిట్టే పరిస్థితికి వచ్చిందన్నారు. బెల్టు షాపులను గ్రామాల్లో ఏర్పాటు చేసి అమ్మేదాకా వచ్చారు కూటమి ప్రభుత్వ లీడర్లు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలు నగర మేయర్ బి వై రామయ్య , డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక వైఎస్ఆర్సీపీ కార్పొరేటర్లు,కర్నూలు జిల్లా, నియోజకవర్గ,మండల స్థాయి యువజన విభాగం అధ్యక్షులు, నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## పదో తరగతి పరీక్ష ఫీజు గడువు పొడిగింపు

**పుట్టపర్తి, డిసెంబర్ 8(జి.ఎన్.ఎస్):** సత్యసాయి జిల్లా ఆఇ క్రిష్టప్ప సోమవారం తెలిపిన వివరాల ప్రకారం, 2026 మార్చి–ఏప్రిల్లో నిర్వహించనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు చెల్లించే ఫీజు తేదీల గడువును పెంచారు. ఎలాంటి అపరాధ రుసుం లేకుండా డిసెంబర్ 9 వరకు ఫీజు చెల్లించవచ్చని తెలిపారు. రెగ్యులర్ విద్యార్థులు రూ. 125లు, ఒకేషనల్ విద్యార్థులు ఫీజుతో పాటు అదనంగా రూ. 60లు, తక్కువ వయస్సు కోసం రూ. 300లు చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అన్ని పాఠశాలల యాజమాన్యం ఈ విషయాన్ని గమనించాలని సూచించారు.

## మరమత్తులు కోసం గుంజేపల్లె రైల్వే గేట్

**ధర్మవరం, డిసెంబర్ 9(ఎ.ఎం.ఎస్):** డిసెంబర్ 10, 11 తేదీల్లో ముదిగుబ్బ మండలం గుంజేపల్లె సపంలోని కృష్ణాపురం రైల్వే లెవెల్ క్రాసింగ్ గేట్ (నం. 21)ను మూసివేయనున్నట్లు రైల్వే అధికారులు సోమవారం ప్రకటించారు. ట్రాక్ మెయింటెనెన్స్, సాంకేతిక తనిఖీల కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎస్ఎస్ఈ శివం మాతూర్ తెలిపారు. ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు, ప్రజలు ఆ రెండు రోజులు తప్పనిసరిగా ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించాలని అధికారులు కోరారు.

## ప్రైవేట్ పాఠశాల బస్సుకు తప్పిన పెను ప్రమాదం

**కళ్యాణదుర్గం, డిసెంబర్ 9(ఎ.ఎం.ఎస్):** కళ్యాణదుర్గం మండలం తిమ్మగానిపల్లి–మల్లాపురం గ్రామాల మధ్య సోమవారం ఓ ప్రైవేటు పాఠశాల బస్సుకు పెను ప్రమాదం తప్పింది. 42 మంది విద్యార్థులతో బయలుదేరిన బస్సు మార్గమధ్యలో వెనక రు ఊడిపోయింది. దాదాపు 500 టర్లు రు లేకుండా బస్సు ముందుకు కదిలింది. ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## పట్టుచీరకు జరీ ధరాఘాతం

**ధర్మవరం, డిసెంబర్ 9(ఎ.ఎం.ఎస్):** ధర్మవరం పట్టుచీరల తయారీలో ఉపయోగించే జరీ ధరలు అమాంతం పెరగడం చేనేత కార్మికులకు భారంగా మారింది. వెండి, బంగారం ధరలకు రెక్కలు రావడమే దీనికి కారణం. ఒక్కో జరీ మార్కుపై రూ.150 అదనంగా చెల్లించాల్సి వస్తోంది. పట్టుచీర తయారీలో పట్టుదారంతో పాటు జరీ వాడుతారు. ఒక్కో చీరకు రెండు నుంచి మూడు జరీ మార్కులు అవసరమవుతాయి. దీనివల్ల ఒక్కో చీరకు రూ.300 నుంచి రూ.400 వరకు తయారీదారుడు అదనంగా వెచ్చించాలి. ఇప్పటికే ముడిపట్టు కిలో రూ.6500కు చేరడంతో ఒక్కో పట్టు చీరపై రూ.వెయ్యి, జరీతో అదనంగా మరో రూ.400 భారం పడుతోంది. మరోవైపు విపణిలో చీర ధర పెరగడం లేదు. ఫలితంగా అటు చేనేత ఇటు మరమగ్గాలపై చీరలు రూపొందిస్తున్న కార్మికులపై ఆర్థిక భారం పడుతోంది.

## బస్టాండ్‌లోకి రాకముందే బస్సులన్నీ ఫుల్

**అనంతపురం, డిసెంబర్ 9(ఎ.ఎం.ఎస్):** జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండు నిత్యం ప్రయాణికులతో కిటకిటలాడింది. కావడంతో మహిళలు పెద్ద ఎత్తున ఆలయాలకు వెళ్లడానికి బస్టాండుకు వచ్చారు. వచ్చిన ప్రతి బస్సూ నిండిపోయింది. సీటు దొరక్కపోయినా ఫర్వాలేదు.. నిలబడటానికి చోటు ఉంటే చాలు అన్నట్లు ఎగబడ్డారు. కళ్యాణదుర్గం, రాయదుర్గం, గుంతకల్లు, కదిరి ప్రాంతాల నుంచి బస్సులు స్టాండులోకి రాకమునుపే ప్రయాణికులు ఎదురెళ్లి బస్సుల్లో ఎక్కడానికి ప్రయత్నించారు. బస్సులను చుట్టుముట్టి, చిన్నపిల్లలను కిటికీల్లో సీట్లలోకి తోశారు. అక్కడ నియంత్రించే సిబ్బంది లేరు. తగినన్ని బస్సులు నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

**కుప్పం, డిసెంబర్ 9(ఎ.ఎం.ఎస్):** కుప్పం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద సోమవారం విభిన్న ప్రతిభవంతులు సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సీఎం చంద్రబాబు విభిన్న ప్రతిభవంతులను గుర్తించి అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు మురళి, కొత్తపేట ఇంచార్జ్ అప్పు మరియు తదితరులు పాల్గొన్నారు. సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

## అపస్మారక స్థితిలో గుర్తుతెలియని వృద్ధురాలు

**పీలేరు, డిసెంబర్ 9(ఎ.ఎం.ఎస్):** కుప్పం ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో అపస్మారక స్థితిలో ఉన్న సుమారు 60 ఏళ్ల వృద్ధురాలిని స్థానికులు 108 అంబులెన్స్ ద్వారా కుప్పం ఏరియా ఆసుపత్రికి తరలించారు. రెండు రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నప్పటికీ, ఆమె ఎవరితోనూ మాట్లాడటం లేదని అర్బన్ సీఐ శంకరయ్య తెలిపారు. ఆమె ఆచూకీ తెలిసినవారు కుప్పం పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## నూతన సీసీ రోడ్డుకు భూమి పూజ

**చిత్తూరు, డిసెంబర్ 9(ఎ.ఎం.ఎస్):** కుప్పం మున్సిపల్ పరిధిలోని 22వ వార్డులో సోమవారం ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ రూ. 5.16 కోట్ల వ్యయంతో నూతన సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. గుడిపల్లి రోడ్డు సర్కిల్ నుండి పెద్ద ప్రతి గుంట గ్రామం వరకు ఈ రోడ్డు నిర్మించబడుతుంది. ఈ కార్యక్రమంలో పికేయం ఉడా చైర్మన్ సురేష్ బాబు, టిటిడి బోర్డు మెంబర్ శాంతారామ్, రెస్కో చైర్మన్ ప్రతాప్, పాల్గొన్నారు.




## రైతుల సమస్యలపై కూటమి ప్రభుత్వాన్ని నిలదీత

### మాజీ ఎమ్మెల్యే కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎస్.వి. మోహన్ రెడ్డి

**కర్నూలు డిసెంబర్ 9 వుదయం న్యూస్ ప్రతినిధి:** రైతులు ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఇబ్బందులు, పంటలకు సరైన ధరలు రాకపోవడం, సాగునీటి సమస్య, మార్కెట్ వ్యవస్థలో అవినీతి వంటి ముఖ్యాంశాలపై ఈ రోజు కర్నూలులో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే ఎస్.వి. మోహన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ రైతుల కోసం ఎల్లప్పుడూ పార్టీవైపు రైతు అన్నదాత బలపడితేనే రాష్ట్రం బలపడుతుందని ఎస్.వి. మోహన్ రెడ్డి తెలిపారు. రైతుల హక్కుల కోసం ఎల్లప్పుడూ పార్లమెంట్, అసెంబ్లీ, ప్రజా వేదిక–ఎక్కడైనా నిస్సంకోచంగా పోరాడతామని తెలిపారు. సాగునీటి లోటుపై తీవ్ర ఆందోళన ప్రస్తుతం రైతులు నీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొంటూ, సాగునీటి పంపిణీలో ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాలువల పునరుద్ధరణ, సాగునీటి షెడ్యూల్‌పై నిర్లక్ష్యం అంగీకారమే కాదన్నారు. పంటకు కనీస మద్దతు ధర తప్పనిసరి పంటల భరోసా ధరల్లో ప్రభుత్వం వైఫల్యం రైతులను దెబ్బతీస్తోందని, పంటల యం ఎస్ పి ను కేంద్రం ముందుకు తీసుకురావడంలో రాష్ట్ర ప్రభుత్వం చురుకైన పాత్ర పోషించాలని ఆయన పేర్కొన్నారు.

### పంట నష్టం – రైతుకు న్యాయం

వర్షాభావం, వరదలు, పురుగుల బెడదలతో నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం విడుదల చేయాలని, నిల్వ ఉన్న బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. మార్కెట్ యార్డుల్లో దళారుల దందా, కొలతలలో మోసం, పంట కొనుగోళ్లలో ఆలస్యం వంటి అంశాలపై రైతుల నుండి పెద్ద ఎత్తున ఫిర్యాదులు వస్తున్నాయని, వీటిపై ప్రభుత్వం వెంటనే విచారణ చేపట్టాలని చెప్పారు.

రైతు హక్కుల కోసం నిరంతర పోరాటం రైతుల కోసం అవసరమైతే పెద్ద ఎత్తున ఉద్యమాలు, రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించడానికి సిద్ధమని ఎస్.వి. మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. కార్యక్రమంలో రైతు విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ భరత్ కుమార్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి షరీఫ్,అంజి,నర్సింహులు యాదవ్, ట్రేడ్ యూనియన్ జనరల్ సెక్రటరీ కిషన్, హనుమంత్ రెడ్డి, రాజశేఖర్ టౌన్ ప్రెసిడెంట్ మోహన్ గౌడ్, అస్లామ్,రాము రైతు సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు మరియు మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## బిల్డింగ్ అప్రూవల్, ల్యాండ్ అప్రూవల్ 3 రోజుల్లో తీసుకోవాలి

**కర్నూలు డిసెంబర్ 9 వుదయం న్యూస్ ప్రతినిధి :**బిల్డింగ్ అపూవల్, ల్యాండ్ అప్రూవల్ 3 రోజులలో తీసుకోవాలనీ లేని పక్షంలో కుడా ఆధ్వర్యంలో ప్రభుత్వపరమైన చర్యలు తీసుకుంటామనీ కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు హెచ్చరించారు. ఈ రోజు వారు పత్రికల వారితో మాట్లాడుతూ కుడా ఛైర్మన్ అయిన తర్వాత మ్మడి కర్నూలు జిల్లాలో కుడా పరిధిలోకి వచ్చే కర్నూలు జిల్లాలోని 14 నియోజకవర్గంలో కూడా పరిధిలోని అన్నిప్రాంతాలను సందర్శించడము జరిగినది అయితే కొంతమంది భవన నిర్మాణములను కూడా వారి అనుమతి లేకుండా అప్రూవల్ లేకుండా బిల్డింగులు నిర్మించుకోవడం జరిగింది. ముఖ్యంగా మంత్రాలయంలో చాలామంది ఇంటి నిర్మాణాలతో పాటు లార్జీలను నిర్మించారు ఇలాంటి వారికి గతంలో కూడా చెప్పడం జరిగింది కూడా అప్రూవల్ తీసుకొని భవన నిర్మాణాలను చేపట్టవలసిందిగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అయితే నేటి వరకు కూడా కొంతమంది అనాధరైజుడ్ గా నిర్మాణాలు చేపట్టడమే కాక గతంలో పంచాయతీ ద్వారా అనుమతులు పొందిఉన్నామని బుకాయిస్తున్నారు పంచాయతీ అనుమతి సంబంధం లేకుండా కూడా పరిధిలోని వారంతా కూడా అప్రూవల్ తీసుకొని ప్రభుత్వానికి సహకరించాలని ఈ సందర్భంగా భవన యజమానులకు లాడ్జి యజమానులకు విజ్ఞప్తి చేస్తున్నాను గతంలో ప్రభుత్వము మూడు మాసాలు సమయం ఇచ్చినప్పటికిని కొంతమంది నిర్లక్ష్య ధోరణితో నేటి వరకు కూడా కు చెల్లించవలసిన



మొత్తాన్ని చెల్లించకుండా నిర్లక్ష్యతోనే ఉన్నారు .ఇప్పటివరకు వారు అప్రూవల్ కోసం అనుమతి తీసుకుంటారని వేచి చూశాను కానీ వారు ముందుకు రావడం లేదు ఇక రెండు మూడు రోజుల టైం ఇస్తున్నాము ఈలోగా కర్నూలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీకార్యాలయం దగ్గరకు వచ్చి అప్రూవల్ రుసుమును చెల్లించి వారి నిర్మాణాలను కొనసాగించుకోవాలని అట్లు చెల్లించని వారిని వారి యొక్క నిర్మాణ పనులను కూల్చివేయడం జరుగుతుందని హెచ్చరిస్తున్నాను దీనివల్ల ప్రభుత్వానికి నష్టం కలుగుతున్నందువల్ల తప్పనిసరిగా రుసుమును చెల్లించి కూడా అప్రూవల్ తీసుకోవాల్సిందిగా కోరుచున్నాను.

## శ్రీసిటీ హైటెక్ పోలీస్ స్టేషన్‌కి ఎస్ఐగా ప్రియాంక



**సత్యవేడు, డిసెంబర్ 9(ఎ.ఎం.ఎస్):** శ్రీసిటీ హైటెక్ పోలీస్ స్టేషన్‌కు నూతన సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా ప్రియాంక సోమవారం బాధ్యతలు స్వీకరించారు. తిరుపతి స్పెషల్ బ్రాంచ్‌లో సేవలందిస్తున్న ప్రియాంక తాజాగా వచ్చిన బదిలీపై ఇక్కడ చేరారు. ఆమెతో పాటు, చంద్రగిరి పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న తరుణ్, బుచ్చినాయుడుకండ్రిగ పోలీస్ స్టేషన్‌లో సేవలందిస్తున్న సుధీర్‌కుమార్ రెడ్డి కూడా శ్రీసిటీ హైటెక్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐలుగా చేరి బాధ్యతలు స్వీకరించారు.

## ఆర్టీసీ డిపో మేనేజర్ వైఖరికి నిరసన

**కర్నూలు, డిసెంబర్ 9(ఎ.ఎం.ఎస్):** కర్నూలు ఆర్టీసీ రెండవ డిపో మేనేజర్ వైఖరికి నిరసనగా ఉద్యోగులు సోమవారం ధర్నా చేపట్టారు. డ్రైవర్ పుల్లయ్య సస్పెన్షన్ అక్రమమని, వెంటనే ఎత్తివేయాలని యూనియన్ కార్యదర్శి మహేశ్వరరావు డిమాండ్ చేశారు. మెడికల్ లీవ్ సర్టిఫికెట్ సమర్పించినా డ్యూటీపైకి తీసుకోకపోవడం ఆమోదయోగ్యం కాదని జిల్లా కార్యదర్శి ఏ.వి.రెడ్డి అన్నారు. గ్యారేజీలో నీటివసతి, రెస్ట్ రూమ్ సమస్యలు పరిష్కరించాలని, లేదంటే ఆందోళన కొనసాగుతుందని ఉద్యోగులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఆదోని జిల్లా సాధించే వరకు పోరాడుదాం

**ఆదోని, డిసెంబర్ 9(ఎ.ఎం.ఎస్):** జిల్లాలో వెనుకబడిన ప్రాంతమైన ఆదోని డివిజన్ కేంద్రాన్ని ఆదోని జిల్లాగా ప్రకటించాలని.. అప్పటి వరకు ఆందోళనలు కొనసాగిద్దామని ఆదోని జిల్లా సాధన ఐకాస నాయకులు రఘురామయ్య, ఆదినారాయణరెడ్డి, కృష్ణమూర్తిగౌడు, శ్రీనివాస ఆచారి, లలితమ్మ, విరుపాక్షి, సాయిరాం, కోటి, కోదండ, దస్తగిరినాయుడు తదితరులు పిలుపునిచ్చారు. ఆదోని పట్టణంలో ఆదోని జిల్లా సాధన ఐకాస ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**కడప, డిసెంబర్ 9(ఎ.ఎం.ఎస్):** కడప – తాడిపత్రి హైవే చదిపిరాళ్ల వద్ద సోమవారం జరిగిన ప్రమాదంలో జంగంపల్లికి చెందిన పాలెం చిన్న రాయుడు కుమారుడు ప్రభు కుమార్ మృతి చెందారు. ఇతను ఇటుకల ఫ్యాక్టరీలో పనిచేస్తున్నట్లు సమాచారం. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ప్రమాదం ఎలా జరిగిందనే పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## వైఎస్ఆర్‌సీపీ బీసీ నాయకుడు విజయ భాస్కర్‌పై దాడి-నేతల పరామర్శ

**రాయచోటి, డిసెంబర్ 9(ఎ.ఎం.ఎస్):** సోమవారం, రాయచోటిలోని ఎన్‌జీఓ కాలనీలో టిడిపి వర్గీయుల దాడిలో గాయపడ్డ వైఎస్ఆర్‌సీపీ బీసీ నాయకుడు విజయ భాస్కర్‌ను మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథ్ రెడ్డి కలిసి పరామర్శించారు. దాడి జరిగిన పరిస్థితులపై వారు విజయ భాస్కర్‌తో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఆయన ఆరోగ్య స్థితిని పరిశీలించిన అనంతరం, ఈ దాడి హేయమైనదని, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని నాయకులు వ్యాఖ్యానించారు.

## సరికొత్త రికార్డు సృష్టించిన విశాఖ పోర్టు

**విశాఖపట్నం, డిసెంబర్ 9(ఎ.ఎం.ఎస్):** విశాఖ పోర్టు సరకుల రవాణాలో చరిత్ర సృష్టించింది. 2025–2026 ఆర్థిక సంవత్సరంలో కేవలం 249 రోజుల్లోనే 60 మిలియన్ మెట్రిక్ టన్నుల మైలురాయిని అధిగమించింది. గత ఏడాదితో పోలిస్తే 24 రోజులు ముందుగానే ఈ లక్ష్యాన్ని చేరడం విశేషం. ఈ ఘనతపై పోర్టు ఛైర్మన్ డాక్టర్ అంగముత్తు హర్షం వ్యక్తం చేశారు. సిబ్బందిని, భాగస్వాములను అభినందించారు.

## గాజువాక వద్ద రోడ్డు ప్రమాదం

**గాజువాక, డిసెంబర్ 9(ఎ.ఎం.ఎస్):** సోమవారం గాజువాక సపంలోని లంకెలపాలెం పెట్రోల్ బంకు కూడలి వద్ద బిస్లరీ బాటిల్స్ లోడుతో వెళ్తున్న టాటా?407 వాహనం, డ్యూటీకి వెళ్తున్న సైకిలిస్ట్‌ను ఢీకొట్టడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. అతివేగంగా, మద్యం మత్తులో వాహనం నడపడమే ప్రమాదానికి కారణమని సమాచారం.



## పొదలకూరు సర్కిల్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ చేసిన గుంటూరు రేంజ్ ఐజి త్రిపాటి

**పొదలకూరు డిసెంబర్ 9 (వుదయం ప్రతినిధి)** నెల్లూరు జిల్లా నెల్లూరు జిల్లా పొదలకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ నిమిత్తం గుంటూరు రేంజ్ ఐజి త్రిపాటి మరియు జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల రావడం జరిగింది. స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ శివరామకృష్ణ రెడ్డి,సబ్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ హనీఫ్ లను సర్కిల్ సంభందించిన పెండింగ్ కేసుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు,పలు రికార్డుల పరిశీలించి తగు సూచనలు చేశారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.ఈ తనిఖీల్లో జిల్లా ఎస్పీ అజిత వేజండ్ల, రూరల్ డీఎస్పీ శ్రీనివాసరావు,స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ శ్రీనివాసరావు కూడా ఉన్నారు,



## పెండ్యాల పంపింగ్ స్కీం నీరు విడుదల చేసిన దుర్గేష్

### హర్షం వ్యక్తం చేసిన రైతాంగం

**నిడదవోలు డిసెంబర్ 9 వుదయం ప్రతినిధి** పెండ్యాల పంపింగ్ స్కీం ద్వారా రైతాంగానికి నీరు అందించడం సంతోషంగా ఉందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. మంగళవారం నిడదవోలు నియోజకవర్గంలోని విజ్జేశ్వరం గ్రామంలో పెండ్యాల పంపింగ్ స్కీమ్ ద్వారా సాగునీటి విడుదల కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మోటారు స్విచ్ ఆన్ చేసి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ పెండ్యాల పంపింగ్ స్కీం ద్వారా అన్నదాతలకు సాగునీటి అవసరాలకు నీరు విడుదల చేయడం సంతోషంగా ఉందన్నారు. సకాలంలో మరమ్మతులు చేయకపోవడం వల్ల, మోటార్లు సరిగ్గా పనిచేయకపోవడం వల్ల నీటి విడుదల కార్యక్రమం ఆలస్యమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎట్టకేలకు సాగునీటి సంఘం సహకారంతో నీరు విడుదల చేసి రైతుల కళ్ళల్లో ఆనందం నింపడం సంతృప్తిగా ఉందని తెలిపారు. ఇప్పటికే మరమ్మత్తుల ఖర్చుల నిమిత్తం నిధులు విడుదల చేయాలని కోరుతూ జల వనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడుకు సాగునీటి సంఘం రాసిన లేఖను అందించానని గుర్తు చేశారు. ఇందుకు దాదాపు రూ. 7.5 లక్షలు ఖర్చు అవుతుందని అన్నారు. ఈ విషయమై ఇప్పటికే కమాండ్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (కాడా)తో మాట్లాడామని, అక్కడి నుండి అనుమతి రావాల్సి ఉందన్నారు. గతంలో తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ గా పని చేసి ప్రస్తుతం రీహాబిలిటేషన్ అండ్ రీసెటిల్మెంట్ (ఆర్ అండ్ ఆర్) లో విధులు నిర్వర్తిస్తున్న ప్రశాంతితో ఈ అంశం పై మాట్లాడానని చెప్పారు. ఈ అంశాన్ని ఆమె ఫాలోఅప్ చేస్తున్నట్లుగా మంత్రి వివరించారు. త్వరలోనే శుభవార్త వింటామని అన్నారు. స్థానిక అధికారులు ఈ విషయంపై మరింత శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా సామర్థ్యవంతమైన నీటి నియంత్రణతో కూడిన నీటిపారుదల వ్యవస్థ పునరుద్ధరణకు, నిరంతర పర్యవేక్షణ నిర్వహణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. మంత్రి కందుల దుర్గేష్, సాగునీటి సంఘాల చొరవతో సాగునీటి సౌకర్యం లభించడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.



## ప్రొద్దుటూరులో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలి

**ప్రొద్దుటూరు, డిసెంబర్ 09, (వుదయం ప్రతినిధి)** ప్రొద్దుటూరులో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ రాయలసీమ ఇంచార్జ్ ఎండి అయూబ్ ఖాన్ ఆధ్వర్యంలో ప్రతినిధులు కోరారు. మంగళవారం వారు ఈ విషయమై ట్రాఫిక్ ఎస్సై భాస్కర్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ పట్టణంలో ట్రాఫిక్ పరిస్థితి రోజురోజుకు దిగజారుతోందని, ముఖ్యంగా బివిఎస్ థియేటర్, పాత బస్టాండ్, అన్వర్ థియేటర్ ప్రాంతాల్లో వాహనాల రద్దీ తీవ్ర ఇబ్బందులకు దారితీస్తోందని తెలిపారు. స్థానిక బివిఎస్ థియేటర్ దగ్గర భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడి వాహన దారులు ఆగిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. బస్సులు ఒకేసారి స్టాండ్ వద్ద నిలిపివేయడం, బస్సుల పక్కనే ఆటోలను అడ్డం పెట్టడం కారణంగా పూర్తి రహదారి నిర్బంధమై ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అదేవిధంగా త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ కూడలిలో సిగ్నల్ లేకపోవడం మదూరు రోడ్, కొర్రపాడు రోడ్, బస్టాండ్ వైపు వెళ్తున్న వాహనదారులను పూర్తిగా గందరగోళానికి గురి చేస్తోందని తెలిపారు. అన్వర్ థియేటర్ వద్ద కూడా ఎప్పుడూ ట్రాఫిక్ రద్దీ తీవ్రంగా ఉండడం ప్రజలలో ఆందోళనకు కారణమవుతోందన్నారు. ఈ సమస్యపై వెంటనే ట్రాఫిక్ పోలీసులు స్పందించాలని కోరారు. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ సమస్యలను వెంటనే పరిష్కరించి మూడు కీలక సెంటర్లలో ట్రాఫిక్ కానిస్టేబుల్ విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిజే పట్టణ అధ్యక్షుడు హుస్సేన్ భాష, నాయకులు ఎస్పీ ముక్తియార్, ఫరాన్ తదితరులు పాల్గొన్నారు.



## వై ఎస్. భారతి జన్మదిన వేడుకలు

**కర్నూలు డిసెంబర్ 9 వుదయం న్యూస్ ప్రతినిధి:** వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి సతీమణి వైయస్ భారతమ్మ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కర్నూలు మేయర్ బీవై రామయ్య ఆధ్వర్యంలో, జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు ఎస్.వి. మోహన్ రెడ్డి , రాష్ట్ర మహిళ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.వి. విజయ మనోహరి , వైఎస్సార్సీపీ నాయకుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి , పార్టీ నాయకులు మనీ గాంధీ , శ్రీదేవి , డిప్యూటీ మేయర్ శ్రీమతి రేణుక రెడ్డి తదితర ప్రముఖ నాయకులు కలిసి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కుటుంబ బాధ్యతలను శ్రద్ధగా నిర్వర్తిస్తూ, ప్రతి అడుగులోనూ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి బలమైన తోడుగా నిలుస్తూ, వ్యాపార రంగంలో విశిష్టమైన విజయాలను సాధిస్తున్న వైయస్ భారతమ్మ జీవిత పయనం అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. నిబద్ధత మహిళలకు మరియు పార్టీ కార్యకర్తలకు స్ఫూర్తినిస్తోందని అన్నారు. కర్నూలు జిల్లా నాయకుల తరపున వైయస్ భారతమ్మ ఆయురారోగ్యాలు, సుఖ శాంతులు, సమృద్ధి నిండిన జీవితాన్ని హార్దికంగా కోరుకుంటున్నామని తెలిపారు.

# బిజినెస్

# దలాల్ స్ట్రీట్‌కు ఎఫ్ఐఐ సెగలు

- సెన్సెక్స్ 600 పాయింట్ల పతనం
- రూ.7 లక్షల కోట్ల సంపద ఆవిరి
- ఇండిగో షేర్ల కుదేలు




ముంబయి : భారత స్టాక్ మార్కెట్లపై విదేశీ మదుపర్లు ముఖం చాటేస్తోన్నారు. వరుస అమ్మకాలతో దలాల్ స్ట్రీట్‌కు సెగ లు పుట్టిస్తున్నారు. రూపాయి రికార్డ్ పతనం, భారత్-అమెరికా వాణిజ్య ఒప్పం దంపై సానుకూల సంకేతాలు కానరాక పో వడం, విదేశీ సంస్థాగత మదుపర్ల (ఎఫ్ఐ ఐ) అమ్మకాలతో సెన్సెక్స్, నిఫ్టీ లు కుప్పకూలాయి. బీఎస్ఈ సెన్సెక్స్ రోజ ంతా నష్టాల్లోనే కొనసాగి.. తుదకు 610 పాయింట్లు లేదా 0.71 శాతం పతనమై 85,103కు పరిమితమయ్యింది. ఎన్ఎస్ ఈ నిఫ్టీ కూడా 226 పాయింట్లు లేదా 0.86 శాతం కోల్పోయి 25,961 వద్ద ముగిసింది. సెన్సెక్స్ ఓ దశలో 800 పాయి ంట్లకుపైగా నష్టపోయింది. బీఎస్ఈలో లిస్టెడ్ కంపెనీల మార్కె ట్ విలువ దాదా పు రూ.7 లక్షల కోట్లపైగా ఆవిరై రూ. 463 లక్షల కోట్లకు తగ్గింది. దీంతో ఒక్క పూటలోనే ఇన్వెస్టర్ల సంపద రూ.7లక్షల కోట్లు కరిగిపోయినట్లయ్యింది. సెన్సెక్స్ 30సూచీలో టెక్ మహీంద్రా, రిలయన్స్, హెచ్‌డీఎఫ్‌సీ మినహా మిగిలిన 27 షేర్లూ ప్రతికూలతను చవి చూశాయి. బీఈఎల్, ఎటెర్నెల్, ట్రెంట్, టాటా స్టీల్, బజాజ్ ఫైనాన్స్ స్టాక్స్ అధికంగా నష్టపో యాయి. యూఎస్ ఫెడ్ ఈ నెల 10న వడ్డీ రేట్లను తగ్గించనుందనే అంచనాలతో మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరించా రు. భారత ఈక్విటీ మార్కెట్ల నుంచి శుక్ర వారం ఒక్క పూటలోనే రూ.439 కోట్ల ను ఉ పసంహరించుకోగా డిసెంబర్‌లో ఇప్పటి వరకు రూ.6,584 కోట్ల విలువైన స్టాక్స్‌ను తరలించుకుపోయారు. ఇది మార్కెట్లపై మరింత ఒత్తిడిని పెంచిందని నిపుణులు భావిస్తున్నారు. ఇండిగోలో నెలకొన్న సంక్షో భంతో దాని మాతృసంస్థ ఇంటర్‌గ్లోబ్ ఏవి యేషన్ లిమిటెడ్ షేర్లు స్టాక్ మార్కెట్లలో భారీగా క్షీణించాయి.

. ఇప్పటికే గత ఐదు సెషన్లలో 9శాతానికి పైగా నష్టపోగా.. సోమవారం సెషన్‌లో ఏకంగా 8.28 శాతం లేదా రూ.444.75 నష్టంతో రూ.4,926.55 వద్ద ముగిసింది.

# అనంత్ అంబానీకి గ్లోబల్ హ్యుమానిటేరియన్ అవార్డ్



వాషింగ్టన్ డీసీ: వంతారా పేరిట వన్యప్రాణుల సంరక్షణ కేంద్రాన్ని నిర్వహిస్తున్న అనంత్ అంబానీకి (ఒనిజీనిబి ఒఎఐజీనితి) అరుదైన గౌరవం లభించింది. అమెరికాకు చెందిన గ్లోబల్ హ్యూమన్ సొసైటీ ఆయనకు గ్లోబల్ హ్యుమానిటేరియన్ అవార్డును ప్రదానం చేసింది. వన్యప్రాణుల సంరక్షణ కోసం ఆయన చేస్తున్న కృషిని గుర్తిస్తూ ఈ అవార్డును అందజేసింది. ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును అందుకున్న పిన్న వయస్కుడిగా, ఆసియాకు చెందిన మొదటి వ్యక్తిగా అనంత్ అంబానీ నిలిచారు. వాషింగ్టన్ డీసీలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయనకు ఈ అవార్డును ప్రదానం చేశారు. వన్యప్రాణుల సంరక్షణలో అత్యంత ప్రముఖంగా భావించే ఈ అవార్డు అనంత్ అంబానీకి దక్కడం ప్రాధాన్యం సంతరించుకుంది. గతంలో అమెరికా అధ్యక్షులుగా పనిచేసిన జాన్ ఎఫ్ కెన్నడీ, బిల్ క్లింటన్‌లకు ఈ అవార్డును ప్రదానం చేశారు. షెర్లే మెక్‌లైన్, జాన్ వేన్, బ్రెట్టీ వైట్ వంటి ప్రముఖ నటులనూ ఈ అవార్డు వరించింది. వంతారాను స్థాపించడంతో పాటు వన్యప్రాణులపై ఆయనకున్న ప్రేమ, కరుణ అనంత్ అంబానీకి ఈ అవార్డును తెచ్చిపెట్టాయి. వంతారాను అత్యుత్తమ వన్యప్రాణుల సంరక్షణ కేంద్రంగా తీర్చిదిద్దమే కాకుండా.. వాటికి సకల సౌకర్యాలు, వైద్యం అందించడంలో అనంత్ అంబానీ అంకిత భావం కనిపిస్తోందని గ్లోబల్ హ్యూమన్ సొసైటీ అధ్యక్షుడు, సీఈఓ డాక్టర్ రాబిన్ గాంజెర్ట్ అన్నారు. వంతారా ద్వారా ఆయన ఓ బెంచ్‌మార్క్‌ను సృష్టించారని ఆమె కొనియాడారు.

# ఫిబ్రవరి వరకు సర్వీసులు తగ్గించండి

## ఇండిగోకు డీజీసీఏ ఆదేశం?

ఫిబ్రవరి వరకు రోజువారీ విమాన సర్వీసులను తగ్గించుకోవాల్సిందిగా ఇండిగోను విమానయాన నియంత్రణ సంస్థ డీజీసీఏ కోరే అవకాశం ఉంది. పైలట్ల కొరత కారణంగా తలెత్తిన సమస్యలతో ఈ నెలలో ఇప్పటివరకు 5000కు పైగా ఇండిగో విమాన సర్వీసులు రద్దయ్యాయి. తన దగ్గర ఉన్న విమానాలతో, ఇంతకుముందు వరకు రోజుకు 2300 సర్వీసులను ఇండిగో నడిపింది. తాజా పరిస్థితుల నేపథ్యంలో శీతాకాల షెడ్యూల్ కింద రోజుకు 300 విమాన సర్వీసులను తగ్గించుకోమని డీజీసీఏ ఆదేశించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. మార్చి చివరి వరకు శీతాకాల షెడ్యూల్ నడవనుంది. ఫిబ్రవరి కల్లా 158 మంది పైలట్లను అదనంగా నియమించుకుంటామని ఇండిగో తెలిపినందున, అప్పటివరకు సర్వీసులు తగ్గించుకోవాలని డీజీసీఏ కోరనుందని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. అయితే శీతాకాలంలో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంటుంది కనుక, డిమాండ్‌కు అనుగుణంగా విమాన సర్వీసులు పెంచాల్సిందిగా ఎయిరిండియా, ఇతర విమానయాన సంస్థలను కేంద్రం ఆదేశించొచ్చని అంటున్నారు. సిబ్బంది కొరతతో పాటు నిర్వహణ పరమైన అంశాల కారణంగా నవంబరులో 755 సర్వీసులు, ఈ నెలలో ఇప్పటికే 5,000 సర్వీసులను రద్దు చేసిన దేశీయ విమానయాన సంస్థ ఇండిగో.. ఆదాయపరంగా నష్టపోతోంది. రద్దయిన సర్వీసులకు సంబంధించి, ప్రయాణికులకు టికెట్ల రిఫండ్ కింద రూ.610 కోట్లు జారీచేస్తున్నట్లు సంస్థ ఆదివారం ప్రకటించడం గమనార్హం. పైలట్లు అలసిపోకుండా, సర్వీసులకు అనుగుణంగా మరింతమందిని నియమించుకోవాలని 22 నెలల క్రితమే తెలిసినా, కొత్త వారిని నియమించుకోవడంలో ఇండిగో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించింది. ఈనెలలో అసాధారణ స్థాయిలో రోజూ వందల సంఖ్యలో విమాన సర్వీసులు రద్దయి, కంపెనీ ఆదాయ నష్టం చవిచూస్తోంది. లక్షల మంది ప్రయాణికులను ఇబ్బంది పెట్టినందుకు, ప్రభుత్వ జరిమానాకు కూడా సంస్థ గురికావాల్సి వస్తుందని మూడీస్ రేటింగ్స్ సోమవారం పేర్కొంది. ఈ పరిస్థితులన్నీ సంస్థ రుణ రేటింగ్‌కు ప్రతికూలమని పేర్కొంది. నూతన నిబంధనల అమలు నుంచి ఇండిగోకు తాత్కాలికంగా ఉ పశమనం లభించినా, కొత్త విమానయాన నిబంధనలను





సమర్థంగా అమలు చేయడంలో కంపెనీ వైఫల్యం.. రేటింగ్‌కు ప్రతికూలమని విశ్లేషించింది. 'విమానాల రద్దు, ప్రయాణికులకు టికెట్ ఛార్జీల రిఫండ్ – ఇతర పరిహారాల కారణంగా ఇండిగో ఆదాయం గణనీయంగా తగ్గనుంది. ఇవన్నీ రుణ రేటింగ్‌పై ప్రభావం చూపుతాయి. డీజీసీఏ విధించబోయే పెనాల్టీలు ఇందుకు తోడవ్వనున్నాయి' అని మూడీస్ వివరించింది. ప్రస్తుత పరిస్థితికి ఇండిగో ప్రణాళికలు, పర్యవేక్షణ, వనరుల నిర్వహణలో లోపాలు కారణమయ్యాయని తెలిపింది. ప్రయాణికులకు ఎయిరిండియా బాసటఇండిగో సర్వీసులు రోజూ వందల సంఖ్యలో రద్దవుతూ, వేలమంది ఇబ్బంది పడుతున్న తరుణంలో.. ప్రయాణికులు బాసటగా నిలిచేందుకు ఎయిరిండియా, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ ముందుకొచ్చాయి. అర్హత గల ప్రయాణికులకు తేదీల మార్పిడి, కేన్సిలేషన్ ఫీజుపై వన్-టైం మినహాయింపు ఇస్తున్నట్లు తెలిపాయి. డిసెంబరు 4 వరకు టికెట్లు బుక్ చేసుకుని, డిసెంబరు 15 వరకు ప్రయాణాలు ఉన్నవారికి ఎటువంటి చెల్లింపులు లేకుండా ప్రయాణ తేదీలను మార్చుకునే వీలు కల్పిస్తున్నట్లు తెలిపాయి. పూర్తి రిఫండ్‌తో టికెట్ రద్దుకూ అవకాశం ఇచ్చాయి. డిసెంబరు 8 వరకు తేదీల మార్పు, రద్దుకు ఈ ప్రయోజనాలు అందుతాయి. ఒక వేళ మార్చిన ప్రయాణ తేదీలో ఎక్కువ ధర ఉంటే ఆ తేడాను ప్రయాణికులు చెల్లించాలి. ఇందు కోసం తమ 24నీ 7 కాల్ సెంటర్లు లేదా ట్రావెల్ ఏజెంట్లను ప్రయాణికులు సంప్రదించొచ్చని తెలిపింది. ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ కస్టమర్లు తమ చాట్‌బాట్ టియానూ వినియోగించుకునే అవకాశం ఉందని వివరించింది.

విద్యార్థులు, సీనియర్ సిటిజన్లు, సాయుధ దళాల సిబ్బందికి ప్రస్తుతం అందిస్తున్న తగ్గింపు ధరలు కొనసాగుతాయని ఎయిరిండియా స్పష్టం చేసింది. నష్టపోయిన ఇండిగో షేరువిమాన సర్వీసుల రద్దు, టికెట్ ఛార్జీలను భారీగా రిఫండ్ ఇస్తున్న నేపథ్యంలో ఇండిగో మాతృ సంస్థ ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ షేరు బీఎస్ఈలో సోమవారం 8.28% నష్టపోయి రూ.4,926.55 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో ఒక దశలో రూ.4,842.20 స్థాయిని తాకింది. గత 6 ట్రేడింగ్ రోజుల్లో ఈ షేరు 16.4% క్షీణించి, సంస్థ మార్కెట్ విలువ రూ.37,000 కోట్ల మేర తగ్గింది.

# ఇండస్ట్రీలో మొదటి సారిగా పర్సనలైజ్ డ్ డిస్కౌంట్ క్రియేషన్ ఫీచర్ ను ఆవిష్కరించిన రెడ్ బస్

హైదరాబాద్ : ప్రపంచం లోనే అతి పెద్ద ఆన్ లైన్ బస్ టికెటింగ్ ప్లాట్ ఫామ్ అనగానే మన అందరికి గుర్తుకు వచ్చేది రెడ్ బస్. ఇప్పటికే ఎంతో మంది వినియోగదారులకు అత్యుత్తమ సేవలు అందిస్తున్న రెడ్ బస్.. ఇప్పుడు తాజాగా, 'కూపన్ క్రియేటర్'ను ప్రారంభించింది. ఇది వినియోగదారులు వారి సొంతంగా పర్సనలైజ్ డ్ రెడ్‌బస్ కూపన్‌లను సృష్టించడానికి మరియు ఇతరులకు పంచుకోవడానికి అనుమతించే మొట్టమొదటి పర్సనలైజ్ డ్ డిజిటల్ ఫీచర్. దీనిద్వారా, మన ప్రయాణాన్ని ప్రత్యేక సందర్భాలను జరుపుకోవడానికి కొత్త మార్గంగా మార్చుకోవచ్చు. ఉదాహరణకు, వధువులు, వరులు లేదా వారి స్నేహితులు అతిథుల కోసం కూపన్‌లను సృష్టించవచ్చు, వారి వివాహ హ్యాష్‌ట్యాగ్‌లను సరిపోల్చడం ద్వారా వారు సులభంగా ప్రయాణించడానికి సహాయపడుతుంది; లేదా విద్యార్థులు కళాశాల ఉత్సవాలకు ప్రయాణించడానికి స్నేహితులను ఆహ్వానించవచ్చు. రెడ్‌బస్ ఆండ్రాయిడ్ యాప్‌లో ప్రత్యేకంగా అందుబాటులో ఉన్న ఈ ఫీచర్ ఏ వినియోగదారుడైనా కస్టమ్ కూపన్ కోడ్‌ను సృష్టించి, బహుళ గ్రహీతలతో పంచుకోవడానికి అనుమతిస్తుంది. ప్రతి కూపన్ పంపినవారికి ఎటువంటి ఖర్చు లేకుండా సృష్టించబడుతుంది. గ్రహీతలకు ఆకర్షణీయమైన తగ్గింపులను అందిస్తుంది. కొత్త వినియోగదారులకు 15% తగ్గింపు (?400 వరకు) మరియు రిపీటెడ్ వినియోగదారులకు 2% తగ్గింపు (?400 వరకు) వస్తుంది. కూపన్ క్రియేటర్‌తో, రెడ్‌బస్ ప్రయాణం ద్వారా జీవిత వేడుకలను పంచుకోవడానికి సరళమైన కానీ ఆలోచనాత్మకమైన మార్గాన్ని పరిచయం చేస్తుంది. పుట్టినరోజులు మరియు వివాహాలు లేదా కళాశాల ఉత్సవాలు లేదా సాధారణ వేడుకల వరకు ప్రయాణ సందర్భం ఆధారంగా థీమ్‌ను ఎంచుకోవడం ద్వారా వినియోగదారులు కొన్ని దశల్లో సులభంగా వ్యక్తిగతీకరించిన కూపన్‌ను సృష్టించవచ్చు. ప్రత్యేకమైన కూపన్ కోడ్‌ను సృష్టించడం మరియు స్నేహితులు లేదా కుటుంబ సభ్యులతో తక్షణమే భాగస్వామ్యం చేయడం ద్వారా వారి బస్సు ప్రయాణాలలో ఆదా చేయడంలో వారికి సహాయపడుతుంది. ప్రతి వినియోగదారు నెలకు ఒక కూపన్‌ను మాత్రమే సృష్టించగలరు, ప్రత్యేకత మరియు అర్థవంతమైన ఉపయోగాన్ని నిర్ధారిస్తారు, అయితే క్రియేట్ చేసి కూపన్ సృష్టించబడిన తేదీ నుండి 30 రోజుల వరకు చెల్లుబాటులో ఉంటుంది.రెడ్‌బస్‌లో కూపన్‌ను ఎలా సృష్టించాలి




మీ పర్సనలైజ్ డ్ ప్రయాణ కూపన్‌ను సృష్టించడానికి మరియు భాగస్వామ్యం చేయడానికి ఈ సాధారణ దశలను అనుసరించండి:

1. రెడ్‌బస్ ఆండ్రాయిడ్ యాప్‌ను తెరవండి.
2. హోమ్ పేజీలో "కూపన్ క్రియేటర్" ఫీచర్‌కి వెళ్లండి
3. ఆఫర్ కార్డ్ లను అనుకూలీకరించడం, సందర్భ థీమ్‌ను ఎంచుకోండి? పుట్టినరోజు, వివాహం, కళాశాల ఉత్సవం మరియు వేడుకలు వంటి ఎంపికల నుండి ఎంచుకోండి.
4. మీ ప్రత్యేకమైన ఆఫర్ కోడ్‌ను సృష్టించండి (ఉదాహరణకు, ట్రావెల్‌హోమ్) మరియు మీ కాంటాక్ట్ నంబర్‌ను ఇవ్వండి.
5. మీ కూపన్‌ను మీ స్నేహితులు లేదా కుటుంబ సభ్యులతో తక్షణమే షేర్ చేయండి, తద్వారా వారు చిప్త్రజీబిబంజూజూ ద్వారా తమ బస్సు ప్రయాణాల్లో డబ్బు ఆదా చేసుకోవచ్చు.

ఒక వినియోగదారుడు రెడ్ బస్ లో కూపన్ కోడ్‌ను సృష్టించినప్పుడు, అది ప్లాట్‌ఫామ్ యొక్క బ్యాకెండ్ సిస్టమ్ ద్వారా సురక్షితంగా ప్రాసెస్ చేయబడుతుంది. ఇది క్రియేటర్ మరియు గ్రహీత వివరాలను ట్రాక్ చేసి సజావుగా డిస్కౌంట్ ను అందిస్తుంది. ఈ సాంకేతికత కొత్త మరియు ఇప్పటికే ఉన్న వినియోగదారుల మధ్య తేడాను ఆటోమేటిగ్గా చూపుతుంది, తదనుగుణంగా సంబంధిత తగ్గింపును వర్తింపజేస్తుంది.

ఈ సందర్భంగా రెడ్ బస్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ పల్లవి చోప్రా గారు మాట్లాడారు. ఆమె మాట్లాడుతూ?: రెడ్ బస్ లో, మేము టిక్కెట్లను మాత్రమే కాకుండా అనుభవాలను పంచుకోవడం అంటే ఏమిటో తిరిగి ఊహించుకుంటున్నాము. కూపన్ క్రియేటర్‌తో, మేము అత్యంత వ్యక్తిగతీకరించిన కూపన్ సృష్టి మరియు భాగస్వామ్య అనుభవాన్ని అందించే పరిశ్రమలో మొదటి ఫీచర్‌ను ప్రారంభిస్తున్నాము. ఈ సమర్పణ కొత్తది ఎందుకంటే వినియోగదారులు ప్రత్యేకమైన కోడ్‌లను సృష్టించగలరు, ఇవి వ్యక్తి, కుటుంబం లేదా స్నేహితుల సమూహ స్థాయిలో వారికి అర్థవంతంగా ఉంటాయి, హైపర్-వ్యక్తిగతీకరించిన అనుకూలీకరణలో అంతిమతను అందిస్తాయి. మార్గదర్శక మరియు ఇంతకు ముందు ఎన్నడూ చూడని లక్షణాలను ప్రారంభించడానికి సాంకేతికతను ఉపయోగించడంలో రెడ్ బస్ ఎల్లప్పుడూ ముందంజలో ఉంది. ఈ ఆవిష్కరణ కస్టమర్ ఎంగేజ్ మెంట్ కు కొత్త మార్గాన్ని తెరుస్తుంది, భారతదేశం యొక్క అభివృద్ధి చెందుతున్న డిజిటల్ ప్రయాణ పర్యావరణ వ్యవస్థను రూపొందించడంలో తీవటఃబీబ పాత్రను మరింతగా పెంచుతుంది, అదే సమయంలో ప్రజలు బ్రాండ్‌తో ఎలా కనెక్ట్ అవుతారో బలోపేతం చేస్తుంది. ఈ ప్రారంభంతో, రెడ్‌బస్ ప్రయాణ రంగంలో ఆవిష్కరణలకు నాయకత్వం వహిస్తూనే ఉ ంది, ప్రజలను మరింత వ్యక్తిగత మరియు చిరస్మరణీయ మార్గాల్లో అనుసంధానించే సాంకేతికత ఆధారిత లక్షణాలను పరిచయం చేస్తుంది.





## వడ్డీ రేట్లు తగ్గించిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, పీఎన్‌బీ

భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) ఇటీవల రెపో రేటులో కోత విధించిన నేపథ్యంలో బ్యాంకులు ఈ మేరకు ప్రయోజనాలను ఖాతాదారులకు బదిలీ చేస్తున్నాయి. తాజాగా ప్రైవేట్ రంగ దిగ్గజం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకుతో పాటు పంజాబ్ నేషనల్ బ్యాంక్(పీఎన్‌బీ) వడ్డీ రేట్లను సవరించాయి. దీనివల్ల రుణగ్రహీతలకు ఇళ్ల రుణాలపై కొంత ఉపశమనం లభిస్తుంది. గత శు క్రవార ఆర్‌బీఐ కీలక రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించి 5.50 శాతం నుంచి 5.25 శాతానికి చేర్చింది. బ్యాంకులు తమ ఆర్‌ఎల్ఎల్ఆర్, ఆర్‌బీఎల్ఆర్, ఎంసీఎల్ఆర్ రేట్లను తగ్గించడంతో చాలా మంది కస్టమర్లకు ఈఎంఐ భారం తగ్గనుంది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు అధికారిక వెబ్‌సైట్ ప్రకారం, బ్యాంకు మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ ఆధారిత లెండింగ్ రేట్లను(ఎంసీఎల్ఆర్) 5 బేసిస్ పాయింట్లు తగ్గించింది. ఈ బెంచ్‌మార్క్‌తో అనుసంధానం ఉన్న రుణాలపై వడ్డీ దిగివస్తుంది. సవరించిన తర్వాత బ్యాంకు ఎంసీఎల్ఆర్ రేట్లు కాలవ్యవధిని బట్టి 8.30 శాతం నుంచి 8.55 శాతానికి చేరాయి.


ఇదివరకు ఈ రేట్లు 8.35–8.60 శాతం మధ్య ఉండేది. ఇక, పంజాబ్ నేషనల్ బ్యాంకు సైతం తన రెపో లింక్డ్ లెండింగ్ రేటు(ఆర్‌ఎల్ఎల్ఆర్)ను 8.35 శాతం నుంచి 8.10 శాతానికి తగ్గించింది.

## బడ్జెట్ స్మార్ట్‌ఫోన్ కోసం చూస్తున్నారా?




చైనాకు చెందిన షావోమీ సబ్‌బ్రాండ్ పోకో తన సీ సిరీస్‌లో మరో కొత్త స్మార్ట్‌ఫోన్‌ను లాంచ్ చేసింది. సీ85 5జీ పేరిట కొత్త ఫోన్‌ను భారత మార్కెట్‌లోకి విడుదల చేసింది. 50 ఎంపీ కెమెరా, బిగ్ డిస్‌ప్లేతో ఈ ఫోన్‌ను తీసుకొచ్చింది. బడ్జెట్ ధరలో ఫోన్ కోసం చూసేవారు దీనిపై ఓ లుక్కేయొచ్చు. ఈ ఫోన్ ఆండ్రాయిడ్ 15తో కూడిన హైపర్ ఓఎస్ 2.2తో వస్తోంది. 6.9 అంగుళాల ఫ్లాట్ హెచ్‌డీ+ డిస్‌ప్లే ఇచ్చారు. 120ఊళి రిఫ్రెష్ రేటు ఉంది. ఐపీ64 రేటింగ్‌తో కూడిన డస్ట్, స్ప్లాష్ రెసిస్టెన్స్‌తో వస్తోంది. మీడియాటెక్ డైమెన్‌సిటీ 6,300 చిప్‌సెట్ అమర్చారు. వెనకవైపు 50 ఎంపీ కెమెరా, క్యూవీజీఏ కెమెరా ఇచ్చారు. ముందువైపు సెల్ఫీల కోసం 8 ఎంపీ కెమెరా ఇచ్చారు. సైడ్ మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ సెన్సర్ ఇచ్చారు. ఇందులో 6,000 ఎంఏహెచ్ బ్యాటరీ ఇచ్చారు. ఇది 33చి ఫాస్ట్ ఛార్జింగ్‌కు సపోర్ట్ చేస్తుంది. 10చి రివర్స్ ఛార్జింగ్ సదుపాయం కూడా ఉంది. 5 , 4 ఎల్‌టీఈ, వైఫై 5, బ్లూటూత్ 5.4, 3.5 ఎంఎం ఆడియో జాక్, యూఎస్‌బీఐ టైప్–సి పోర్ట్ ఉన్నాయి. ఈ ఫోన్ మొత్తం మూడు వేరియంట్లలో లభిస్తుంది. 4జీబీ+128జీబీ వేరియంట్ రూ.12,499, 6J;+128J వేరియంట్ ధర రూ.13,499, 8J;+128J; వేరియంట్ ధర రూ.14,999గా కంపెనీ నిర్ణయించింది. పరిచయ ఆఫర్ కింద ఈ మోడళ్లను రూ.10,999, రూ.11,999, రూ.13,399కు కొనుగోలు చేయొచ్చని పేర్కొంది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ, ఎస్‌బీఐ క్రెడిట్ కార్డ్, డెబిట్ కార్డులపై రూ.1000 డిస్కౌంట్ పొందొచ్చని తెలిపింది. డిసెంబర్ 16 నుంచి ఫ్లిప్‌కార్ట్ వేదికగా కొనుగోలు చేయొచ్చు. మిస్టిక్ పర్పుల్, స్ప్రింగ్ గ్రీన్, పవర్ బ్లాక్ రంగుల్లో లభిస్తుంది.

## మళ్లీ పెరిగిన వెండి ధర.. బంగారం ధరలు



మన ఇంట్లో ఏ చిన్న శుభకార్యం జరిగినా బంగారం కొనుగోలు చేస్తుంటారు. ఇక అందులోనూ మన దేశంలో గోల్డ్‌కి మరింత పాపులారిటీ ఎక్కువ. ఇక ఈ మధ్య కాలంలో బంగారం ధరల్లో హెచ్చుతగ్గులు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఒకరోజు రేట్లు తగ్గి కాస్త ఊరటనిస్తుంటే మరో రోజు పెరిగి అమ్మో అనిపిస్తున్నాయి. అయితే గత కొన్ని రోజులుగా పెరుగుతూ వస్తున్న బంగారం ధరలు రెండు రోజుల నుంచి కాస్త తగ్గుముఖం పట్టాయి. దీంతో పసిడి ప్రియులు కాస్త ఊపిరి పీల్చుకునే లోపే మళ్లీ బంగారం ధరలు పెరుగుతున్నాయి.

ఈ క్రమంలో నేడు బంగారం ధరలు స్వల్పంగా తగ్గాయి. ఇక ప్రధాన నగరాలైన హైదరాబాద్, విజయవాడలో నిన్న రూ.1,19,550 ఉన్న 22 క్యారెట్ల బంగారం ధర పై నేడు రూ.300 తగ్గి రూ. 1,19,250గా ఉంది. అలాగే నిన్న రూ.1,30,420 ఉన్న 24 క్యారెట్ల బంగారం ధర పై నేడు రూ.330 తగ్గి రూ.1,30,090 గా ఉంది. ఇక అటు వెండి ధర రూ.1000 పెరిగి కిలో రూ. 1,99,000గా ఉంది. దాదాపు రెండు తెలుగు రాష్ట్రాల్లో బంగారం వెండి ధరలు ఇవే ఉన్నాయి.

నేటి బంగారం ధర హైదరాబాద్‌లో ఎంతంటే?
22 క్యారెట్ల బంగారం ధర–రూ.1,19,250
24 క్యారెట్ల బంగారం ధర–రూ.1,30,090
నేటి బంగారం ధర విజయవాడలో ఎంతంటే?
22 క్యారెట్ల బంగారం ధర–రూ.1,19,250
24 క్యారెట్ల బంగారం ధర–రూ.1,30,090




## స్టార్‌లింక్ నెల చార్జి రూ.8,600

న్యూఢిల్లీ: అమెరికా కుబేరు డు ఎలన్ మస్క్ తన 'స్టార్‌లింక్' శాటిలైట్ ఇంటర్నెట్ సేవలకు భారత్‌లో భారీగా వసూళ్లు చేయాలని నిర్ణయించారు. నెలకు వేలల్లోనే చార్జి చేయనుంది.

నివా స నెలవారీ ప్లాన్ ధర రూ. 8,600గా చెల్లించాల్సి ఉంటుంద ని ఆ సంస్థ సోమవారం వెల్లడిం చింది.అదనంగా హార్డ్‌వేర్ ఉపక రణాల ధరను రూ. 34,000 నిర్ణ యించింది. ఈ ప్లాన్‌లో అపరిమి త డేటా లభిస్తుందని స్టార్‌లింక్ పేర్కొంది. 30రోజుల పాటు ఉచి త ట్రయల్స్‌ను ఇస్తున్నట్లు తెలి పింది. ఆ తర్వాత వసూళ్లను ప్రారంభించనుంది. ఇంత ధర చెల్లిస్తోన్నప్పటికీ ఎంత స్పీడ్‌తో నెట్ సేవలందించేదీ మాత్రం వెల్లడించలేదు. అదే విధంగా బిజినెస్ సబ్‌స్క్రిప్షన్ వివరాలు వెల్లడి కావాల్సి ఉంటుంది. నియ ంత్రణ సంస్థల నుంచి మరిన్ని అనుమతులు రావాల్సి ఉందని స్టార్‌లింక్ పేర్కొంది.

# కోపం వస్తోందా!



కోపం సర్వసాధారణమైన భావన. ప్రతి ఒక్కరికీ ఏదో ఒక సందర్భంలో కోపం కట్టలు తెంచుకొని బయటకు రావటం ఖాయం. ఎంతో ప్రశాంతంగా, కూల్‌గా, సంయమనంతో ఉన్న వ్యక్తికి కూడా ఎక్కడో అక్కడ కోపం రాకుండా ఉండదు. కొంత మందికి మరీ ఎక్కువగా వస్తుంటుంది. మరికొందరు ఎంత ట్రైచేసినా దాన్ని కంట్రోల్ చేసుకోలేరు. ఇది వినటానికి చిన్న సమస్యే అయినా కొన్ని సందర్భాల్లో కోపం వల్ల మానసిక ఆరోగ్యం కోల్పోవడమే కాక, బీపీ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అయితే ఈ కోపానికి హార్మోన్లు కారణమని ఎంతమందికి తెలుసు? సాధారణంగా మనకు కోపం వచ్చినప్పుడల్లా.. శరీరంలోని రెండు ప్రధాన హార్మోన్లు, అడ్రినలిన్ కార్టిసాల్ అధిక మోతాదులో ఉత్పత్తి అవు తాయి. విపరీతమైన ఒత్తిడికి గురైనా లేదా క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు ఈ హార్మోన్లను విడుదల అవుతాయి. వీటివల్ల హృదయ స్పందన రేటు పెరుగుతుంది. కండరాలు ఉద్రిక్తంగా మారతాయి. ఆరోగ్యానికి చేటు చేసే ఈ కోపాన్ని తగ్గించుకోవడం చాలా మంచిది. ఎలా నియంత్రించుకోవాలంటే..

కోపం రాగానే లోతైన శ్వాస తీసుకోని నెమ్మదిగా గాలిని బయటకు వదలాలి. ఇలా చేయడం వల్ల మనస్సుకు ప్రశాంతం లభిస్తుంది. దీనివల్ల మెదడుకు పుష్కలంగా ఆక్సిజన్ అందుతుంది.

క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల శారీరక ఆరోగ్యం మెరుగుపడి, ఒత్తిడి తగ్గుతుంది. తద్వారా కోపం వచ్చే అవకాశాలు తగ్గిపోతాయి. మానసిక ప్రశాంతత కూడా తోడవుతుంది.

తరచూ కోపానికి గురవుతుంటే మాత్రం, ఆ భావన ఎందుకు కలుగుతుందన్న విషయంపై లోతుగా ఆలోచించాలి. అంతలా ఇబ్బంది పెడుతోన్న అంశాన్ని తెలుసుకొని దాన్ని అధిగమించేందుకు ప్రయత్నించాలి.

భావోద్వేగాలను అదుపులో ఉంచుకుంటే ఈ సమస్య నుంచి తేలికగా బయటపడవచ్చు.

## చక్కని ఆరోగ్యం

# జిడ్డు సమస్య వేధిస్తోందా?



ఎంత శుభ్రం చేసుకున్నా, ఎన్ని జాగ్రత్తలు పాటించినా సరే.. కొంత మంది ముఖం జిడ్డుగానే ఉంటుంది. మాయిశ్చరైజర్‌తోపాటు మార్కెట్‌లో దొరికే అనేక రకాల క్రీములు వాడినా ఫలితం ఉండదు. ఇక జిడ్డు చర్మానికి తోడు మొటిమలు, మచ్చలు ఇబ్బందిపెడుతుంటాయి. అయితే జిడ్డు సమస్యతో ఇబ్బందిపడేవారు.. ఈ టిప్స్ పాటించడం వల్ల ఈజీగా బయటపడొచ్చని చెబుతున్నారు నిపుణులు. అవేంటో ఈ స్టోరీలో తెలుసుకుందాం.గ్రీన్ టీ: గ్రీన్ టీ కేవలం ఆరోగ్యానికే కాకుండా జిడ్డును తొలగించడానికి కూడా ఎంతగానో సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. గ్రీన్ టీలో పుష్కలంగా ఉండే యాంటీ ఆక్సిడెంట్లు.. సీబమ్ ఉత్పత్తిని తగ్గిస్తాయని.. తద్వారా జిడ్డు తగ్గుతుందని చెబుతున్నారు.ఇవీ కూడా: గ్రీన్‌టీ మాత్రమే కాకుండా పాలు కూడా జిడ్డు తొలగిస్తాయని నిపుణులు అంటున్నారు. అందుకోసం పాలను ముఖానికి అప్లై చేసుకొని పావుగంటయ్యాక కడిగేసుకోవాలని.. ఫలితంగా చర్మంపై జిడ్డుదనం తొలగిపోతుందని నిపుణులు చెబుతున్నారు. అలానే జిడ్డుకు కారణమయ్యే సీబమ్ ఉత్పత్తి కూడా అదుపులోకి వస్తుందని వివరిస్తున్నారు.వీటితోపాటు ముఖాన్ని శుభ్రపరుచుకునే నీళ్లలో నిమ్మరసం కలుపుకొన్నా.. నిమ్మరసంతో చేసిన ఐస్‌క్యూబ్‌తో ముఖాన్ని రుద్దుకున్నా మంచి ఫలితం ఉంటుంది.ఇవే కాకుండా కొబ్బరి పాలను ముఖానికి రాసుకొని అరగంట తర్వాత శుభ్రం చేసుకోవడం వల్ల జిడ్డుదనం తగ్గుతుందని చెబుతున్నారు. అందులో ఉండే రసాయనాలు చర్మాన్ని పొడిబారేలా చేస్తాయన్నారు. కాబట్టి సాధారణ నీటితోనే రోజుకు రెండు లేదా మూడుసార్లు ఫేస్ క్లీన్ చేసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు. తద్వారా కూడా జిడ్డుదనం అదుపులోకి వస్తుందని చెబుతున్నారు.



# ప్రతిరోజూ ఈ పండు జ్యూస్ తాగడం వల్ల ఉపయోగాలు

ప్రస్తుతం ఉన్న ఉరుకులపరుగుల జీవితంలో ఆరోగ్యం పై శ్రద్ధ చాలా తగ్గిపోతుంది. దీంతో 40 ఏళ్లలోనే అనేక రోగాల బారిన పడి హాస్పిటల్స్ చుట్టూ తిరగాల్సి వస్తుంది.అయితే ప్రస్తుతం చిన్నా పెద్దా అని తేడా లేకుండా హార్ట్ ఎటాక్ బారిన పడి లక్షల మంది చనిపోతున్నారు. అయితే ఈ జ్యూస్ తాగడం వల్ల మనం ఆ సమస్య నుంచి బయట పడవచ్చని నిపుణులు అంటున్నారు. మరి ఆ జ్యూస్ ఏంటిదో ఇప్పుడు మనం చూద్దాం. మనకు అరుదుగా లభించే దానిమ్మ జ్యూస్ గుండె రక్షణకు సహజ నివారణగా పనిచేస్తుంది. రోజూ ఒక గ్లాసు దానిమ్మ జ్యూస్ తాగడం గుండె ఆరోగ్యానికి ఒక వరం లాంటిది అని నిపుణులు అంటున్నారు దానిమ్మ జ్యూస్ యాంటీ-ఇన్ఫ్లమేటరీ, యాంటీ-క్యాన్సర్ లక్షణాలను కలిగి ఉంటుంది. ఇవి కొన్ని రకాల క్యాన్సర్ ఇతర దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయం పడతాయి. అలాగే దానిమ్మ జ్యూస్ రక్తపోటును తగ్గించడానికి మరియు చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి సహాయపడుతుంది,మరి ఆ జ్యూస్ ఏంటిదో ఇప్పుడు మనం చూద్దాం. మనకు అరుదుగా లభించే దానిమ్మ జ్యూస్ గుండె రక్షణకు సహజ నివారణగా పనిచేస్తుంది. ఇవి రెండూ గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. మరి ఆ జ్యూస్ ఏంటిదో ఇప్పుడు మనం చూద్దాం. మనకు అరుదుగా లభించే దానిమ్మ జ్యూస్ గుండె రక్షణకు సహజ నివారణగా పనిచేస్తుంది. రోజూ ఒక గ్లాసు దానిమ్మ జ్యూస్ తాగడం గుండె ఆరోగ్యానికి ఒక వరం లాంటిది అని నిపుణులు అంటున్నారు దానిమ్మ జ్యూస్ మెదడు పనితీరును మెరుగుపరచడానికి, మంచి జ్ఞాపకశక్తికి సహాయపడుతుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. అంతేకాకుండా దానిమ్మ జ్యూస్ శరీరాన్ని డీటాక్స్ చేసి, చర్మం రంగు మారకుండా రక్షిస్తుంది. ఈ జ్యూస్ తీసుకోవడం వల్ల చర్మానికి పౌష్టికత అందించి ముడతలను తగ్గిస్తుంది. ఇది మెలనిన్ ఉత్పత్తిని తగ్గించి అందాన్ని కాపాడుతుంది. కాబట్టి రోజూ ఉదయాన్నే ఖాళీ కడుపున తాజా దానిమ్మ జ్యూస్ తీసుకుని మరింత ఆరోగ్యంగా ఉండండి.

# ఫైబ్రాయిడ్ ఉత్పత్తికి కారణాలు

## గర్భాశయంలో గడ్డలా..?



స్పష్టమైన కారణాలు ఇంతవరకు గుర్తించలేదు. ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరాన్ హార్మోన్ల అసమతుల్యత, జన్యుపరమైన మార్పులు, ఊబకాయం, ఆలస్యమైన రుతువిరతి, విటమిన్ డి లోపం, అధిక రక్తపోటు వంటివి కొన్ని కారణాలుగా ఉండొచ్చు. ఒక అధ్యయనం ప్రకారం పాలిసిస్టిక్ అండాశయ వ్యాధి (పాలిసిస్టిక్ ఒవేరియన్ డిసీజ్) అనే హార్మోనల్ జబ్బుతో బాధపడుతున్న మహిళల్లో, జబ్బు లేని మహిళల కంటే 65 శాతం ఎక్కువ ఫైబ్రాయిడ్లను కలిగి ఉన్నారని తేలింది.

**ఫైబ్రాయిడ్లు పలు రకాలా?**

అవును.. ఫైబ్రాయిడ్లు గర్భాశయం బయటి, మధ్య, లోపలి పొరలలో దేని నుండి అయినా పెరగవచ్చు. కాబట్టి ఒక్కొక్కరిలో ఒక్కో రకంగా వృద్ధి చెందవచ్చు. గర్భాశయంలో స్థానికరణాన్ని బట్టి ఇంట్రామ్యూరల్, సబ్‌సెరోసల్, సబ్‌ముకోసల్, పెడున్క్యులేటెడ్, సర్వైకల్, బ్రాడ్ లిగమెంట్ ఫైబ్రాయిడ్లు అని ఆరు రకాలుగా వర్గీకరించబడ్డాయి.లక్షణాలు

గర్భాశయ ఫైబ్రాయిడ్ ఉన్న 80 శాతం మందిలో ఎటువంటి లక్షణాలు ఉండకపోవచ్చు. తరచుగా సాధారణ వైద్య తనిఖీలో బయటపడుతుంటాయి. కొందరిలో దీర్ఘకాలపు, తీవ్ర ఋతు స్రావం, నొప్పితో కూడిన సంభోగం (డిస్పేరూనియా), పొత్తి కడుపులో అసౌకర్యం, నొప్పి వంటివి సాధారణ లక్షణాలైతే తరచుగా మూత్రవిసర్జన, వాష్రూమ్ చేరేలోపలే మూత్రం కారిపోవడం వంటి తీవ్ర ఇబ్బందులు, మలబద్ధకం, సంతానలేమి, పునరావృత గర్భస్రావాలు, అసాధారణ పిండస్థానం, అకాల ప్రసవం వంటి సమస్యలు ఇంకొందరిలో తలెత్తవచ్చు. గర్భధారణ సమయంలో ఫైబ్రాయిడ్ మెలితిప్పబడటం (రెడ్ డీజెనరేషన్) అనేది తీవ్రమైన సమస్యలలో ఒకటి. పైన పేర్కొన్న సబ్‌సెరోసల్, పెడున్క్యులేటెడ్ ఫైబ్రాయిడ్ మెలితిరగడం వల్ల మరిన్ని సమస్యలు తలెత్తవచ్చు. మూత్రవిసర్జన నిలుపుదల, తీవ్రమైన ఇబ్బంది, మూత్రపిండాల వైఫల్యం, యోని/ఇంట్రా-పెరిటోనియల్ అంతర్గత రక్త స్రావం, మెసెంటెరిక్ సిరలో రక్తం గడ్డ కట్టడం, పేగు గ్యాంగ్రీన్ అనగా ప్రేగులకు రక్త ప్రసరణలో అంతరాయం ఏర్పడి, ప్రేగులు చనిపోవడం వంటివి రెడ్ డీజెనరేషన్ వల్ల జరుగవచ్చు.

**చికిత్స ఎప్పుడు అవసరం**

ఫైబ్రాయిడ్ అనగానే గర్భసంచిని తీసివేయడం చికిత్స కానే కాదు. చాలా సందర్భాలలో వీటికి చికిత్స అవసరం పడదు. పలు రకాల గర్భాశయ ఫైబ్రాయిడ్స్ కాలక్రమేణా వాటంతట అవే తగ్గిపోతాయి. కొన్ని సంతానోత్పత్తి వయసులో అభివృద్ధి చెందుతుంటాయి. మరికొన్ని అలాగే ఉండిపోతాయి. రుతువిరతి (మెనోపాజ్) తర్వాత ఈస్ట్రోజెన్ స్టిమ్యులేషన్ లేకపోవడంతో అన్ని ఫైబ్రాయిడ్స్ సాధారణంగా పెరగడం ఆగిపోతాయి. అయితే రుతుక్రమం ఆగిపోయే వయసులో గర్భాశయ ఫైబ్రాయిడ్ల పెరుగుదలను, ఊబకాయం వంటివి ప్రేరేపించవచ్చని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. రుతువిరతి తర్వాత కూడా ఫైబ్రాయిడ్స్ పెరుగుతుంటే చికిత్స తప్పక చేయించుకోవల్సిందే.

**చికిత్స ఎలా ఉంటుంది?**

స్త్రీ వైద్య నిపుణులు సాధారణంగా కడుపు నొప్పి, రక్తస్రావం వంటి ఇబ్బందులకు నాన్‌స్టెరాయిడ్ యాంటీ ఇన్ఫ్లమేటరీ డ్రగ్స్, యాంటీఫైబ్రినోలైటిక్స్, గోనాడోట్రోపిన్ విడుదల చేసే హార్మోన్ అగోనిస్ట మందులు, విటమిన్, ఐరన్ సప్లిమెంట్స్, ప్రొజెస్టెరోన్ విడుదల చేసే గర్భాశయ పరికరాల వాడకం వంటి చికిత్సా విధానాలతో గర్భాశయ ఫైబ్రాయిడ్స్ పెరుగుదలను, వాటివల్ల కలిగే సమస్యలను అరికట్టే ప్రయత్నం చేస్తారు. చాలా సందర్భాలలో సఫలీకృతులౌతారు. ఆలా కాని పక్షంలో వాటివల్ల ప్రయోజనం లేకపోయినా/ సైజు పెరుగుతున్నట్టనిపించినా శస్త్రచికిత్సను ఎంచుకుంటారు. గర్భాశయ ధమని యొక్క ఎంబోలైజేషన్, రేడియో ఫ్రీక్వెన్సీ అబ్లేషన్, హిస్టెరోస్కోపిక్ మైయోమెక్టోమీ, ఎండోమెట్రియల్ అబ్లేషన్, మైయోలిసిస్, మైయోమెక్టమీ %-% ఓపెన్, లాపరోస్కోపిక్ లేదా రోబోటిక్, ఉదర మయోమెక్టమీ లేదా లాపరోటమీ, టోటల్ హిస్టెరెక్టమీ %-% ఓపెన్, లాపరోస్కోపిక్ లేదా రోబోటిక్ ఇలా మహిళ ఆరోగ్య స్థితి, వయసు, ఫైబ్రాయిడ్ రకం సైజు/సూచికల తీవ్రత/ సంక్లిష్టతల దృష్ట్యా ఏ శస్త్రచికిత్స చేయాలో నిర్ణయిస్తారు. ఎంబోలైజేషన్ చికిత్స వల్ల గర్భాశయ ఫైబ్రాయిడ్‌కి రక్తసరఫరా ఆగిపోతుంది. అటువంటప్పుడు తగు మోతాదులో రక్తం అందక ఫైబ్రాయిడ్ క్షీణించి, కాలక్రమేణా కుంచించుకొని, కనుమరుగైపోతుంది. ఒకవేళ చాలా పెద్ద ఫైబ్రాయిడ్ అయితే దానిలో కాల్షియం చేరి, నిక్షేపణ జరిగి గట్టిపడుతుంది. పరిమాణం కూడా తగ్గక, కాలక్రమేణా కాల్సిఫైడ్ యుటెరైన్ ఫైబ్రాయిడ్‌గా రూపాంతరం చెందుతుంది. బరువు, ఒత్తిడితో కలిగే సమస్యలు పునరావృతం కావొచ్చు! ఇది ప్రధానంగా రుతుక్రమం ఆగిపోయిన మహిళల్లో, వారెప్పుడో చేయుంచుకొన్న చికిత్సకు సంబంధించిన దీర్ఘ కాలిక పరిణామంగా దీన్ని భావించవచ్చు.


**నివారణ సాధ్యమేనా?**

క్రమశిక్షణతో కూడిన ఒత్తిడిలేని జీవనశైలి, పౌష్టికాహారం తీసుకోవడం, క్రమం తప్పని వ్యాయామం, శరీర బరువు, ఎత్తు, బాడీ మాస్ ఇండెక్స్ (బిఎంఐ) పరిధిలో ఉండేటట్టు చూసుకుంటే సాధ్యమే అంటున్నాయి అధ్యయనాలు. తీపి పదార్థాలు ఎక్కువగా తీసుకునే వారిలో సమస్య ఎక్కువగా ఉండే అవకాశం ఉందని ఒక అధ్యయనం వెల్లడించింది. బ్రోకలీ, క్యాబేజీ, కాలీఫ్లవర్, టర్నిప్ వంటి బీటా-కెరోటిన్, ఫోలియేట్, ఫైబర్, విటమిన్ సి, ఇ, కె, అలాగే ఇతర పోషకాలు, ఖనిజాలు పుష్కలంగా లభించే తాజా కూరగాయలు ఆహారంలో చేర్చుకుంటే గర్భాశయ ఫైబ్రాయిడ్‌ను తగ్గించవచ్చు. గర్భాశయ ఫైబ్రాయిడ్‌లను నివారించడంలో ఐరన్, మెగ్నీషియం వంటి సప్లిమెంట్స్ సహాయపడతాయి.

**నిర్ధారణ ఎలా చేస్తారు?**

లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదిస్తే సాధారణ కటి పరీక్షలో ఫైబ్రాయిడ్‌లు గుర్తించబడతాయి. చికిత్స ప్రారంభించే ముందు ఫైబ్రాయిడ్ల రకాన్ని తెలుసుకోవడానికి రక్త పరీక్షలు, ఉదరం, పెల్విస్ అల్ట్రాసౌండ్, ట్రాన్స్ వెజైనల్ అల్ట్రాసోనోగ్రఫీ, కంప్యూటెడ్ టోమోగ్రఫీ, మాగెటిక్ రెసొనెన్స్ ఇమేజింగ్, హిస్టెరోస్కోపీ, హిస్టెరోసల్పింగోగ్రఫీ, సోనోహిస్టెరోగ్రామ్ వంటి పరీక్షలు నిర్వహిస్తారు.

# ప్రజారోగ్యానికి కొత్త ముప్పు



తెలంగాణ బ్యూరో: రాష్ట్రంలో నకిలీ స్కిన్ స్పెషలిస్ట్‌లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న తీరు తీవ్రమైన ప్రజారోగ్య సమస్యగా మారింది. సోషల్ మీడియాలో రీల్స్, ఫాలోవర్స్, గ్లామర్ సలహాలతో స్కిన్ ఎక్స్‌పర్ట్స్‌గా కనిపించే చాలా మంది అసలు వైద్య అర్హతలు లేని వ్యక్తులన్నది తాజాగా వెలువడిన ఒక రాష్ట్రవ్యాప్త సర్వేలో బయటపడింది.వీరిపై నమ్మకం ఉంచిన ప్రజలు లేజర్ బర్న్స్, కెమికల్ పీల్స్ వల్ల వచ్చే గాయాలు, అన్‌స్టెరైల్ ఇంజెక్షన్ల ఇన్ఫెక్షన్లు, స్టెరాయిడ్ దుర్వినియోగం వంటి ప్రమాదాలతో శాశ్వత నష్టాలను ఎదుర్కొంటున్నారని మెడివాయిస్ సర్వేలో తేలింది. తాజా గణాంకాలు పరిస్థితి ఎంత దారుణంగా ఉందో చూపిస్తున్నాయి. ప్రభుత్వ-ప్రైవేటు ఆసుపత్రుల్లో పనిచేస్తున్న ఎండీ (డీవీఎల్) డెర్మటాలజిస్టుల్లో 86 శాతం మంది గత రెండేళ్లుగా నకిలీ క్లినిక్‌లు, బ్యూటీ పార్లర్లు, ఇన్‌స్టా స్కిన్ గురు అకౌంట్‌ల కారణంగా తీవ్రమైన చర్మ సమస్యలతో వచ్చిన రోగులను చికిత్స చేశామని చెప్పారు. ప్రతి వారం డీప్ లేజర్ బర్న్స్, చెరగని పిగ్మెంటేషన్, ఫిల్లర్‌ల కారణంగా రక్తనాళాలు మూసుకుపోయిన కేసులు నమోదవుతున్నాయి. సోషల్ మీడియాలో చెలరేగుతున్న నకిలీలు.. సోషల్ మీడియా ప్రకటనలు ఈ సమస్యను మరింత పెంచుతున్నాయి. 20 నుంచి 35 ఏళ్ల మధ్య ఉన్న మహిళల్లో 78% మంది ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్‌లో కనిపించే "మిరాకిల్ ట్రీట్మెంట్"ల నమ్మకంతో నకిలీ స్కిన్ సెంటర్లకు వెళ్తున్నారు. ఇందులో విద్యార్థినులు, యువతులు, ఐటీ రంగంలో పనిచేస్తున్న మహిళలే ఎక్కువ. ఏమాత్రం అర్హత లేని టెక్నీషియన్లు ఆన్‌లైన్‌లో కొన్న చిప్ లేజర్ పరికరాలతో ముఖాల మీదే ప్రమాదకర ప్రయోగాలు చేస్తున్నారు. దీంతో పరిస్థితి ఆందోళనకరంగా మారిపోతోంది. వైద్యులు చెబుతున్న ప్రకారంగా.. ఇది సాధారణ నిర్లక్ష్యం కాదు, ప్రజల ఆరోగ్యంపై జరుగుతున్న వినాశకరమైన వైద్య ప్రయోగం. తెలిసీ తెలియని వైద్యం వల్ల గాయపడ్డ రోగుల్లో అత్యధికులు అవమానం, ఆత్మన్యూనత, డిప్రెషన్ వంటి తీవ్రమైన మానసిక సమస్యలను ఎదుర్కొంటున్నారు.నకిలీ స్కిన్ ఎక్స్‌పర్ట్స్ పై ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలకు దిగాలని డెర్మటాలజిస్టులు డిమాండ్ చేస్తున్నారు. నకిలీ లేజర్ సెంటర్లపై దాడులు, ప్రతి క్లినిక్‌లో ఎండీ (డీవీఎల్) అర్హతల ప్రదర్శన తప్పనిసరి చేయడం, బ్యూటీ పార్లర్లలో మెడికల్ ప్రొసీజర్‌ల నిషేధం, సోషల్ మీడియాలో వైద్య ప్రకటనలపై కఠిన పర్యవేక్షణ వంటి చర్యలు తప్పనిసరిగా అమలు చేయాలని వారు సూచిస్తున్నారు. "ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్, వాట్సాప్... నకిలీ స్కిన్ డాక్టర్లకు ఇవే కేంద్రాలుగా మారుతున్నాయని... మెడికల్ కౌన్సిల్ ఇలాంటి వాటిపై ఉపేక్షించవద్దని కొండాపూర్ కు చెందిన సీనియర్ డెర్మటాలజిస్ట్ డా. వేమన్ హెచ్చరించారు. మీ చర్మం శాశ్వతం... నకిలీ డాక్టర్లు మాత్రం మీకు శాశ్వత ప్రమాదం.. అని హెచ్‌ఆర్డీఏ సీనియర్ ప్రతినిధి డా. బండారి రాజ్ కుమార్ తెలిపారు. నకిలీ డాక్టర్లు మీ జీవితాన్ని నాశనం చేస్తారని ... సరైన అర్హతలున్న వైద్యులను మాత్రమే నమ్మాలని ఆయన కోరారు.

# ముఖం డల్‌గా మారితే..



చర్మానికి కొన్ని జాగ్రత్తలను క్రమం తప్పకుండా తీసుకుంటేనే అందంగా, ఆరోగ్యంగా ఉంచుకోగలుగుతాం. కానీ, చర్మాన్ని కాపాడుకునేందుకు తగిన సమయం కూడా దొరకని పని ఒత్తిడిలో కొందరు మునిగిపోతున్నారు. అయితే వారాంతాల్లో క్రమం తప్పకుండా కొన్ని ఫేస్ ప్యాక్‌లను అప్లై చేయడం వల్ల చర్మ సౌందర్యం మెరుగుపడుతుంది. స్కిన్ టోన్ మెయింటెయిన్ అవుతుంది. చర్మ సౌందర్యాన్ని కాపాడుకోవచ్చు.

**పసుపు, పెరుగు ఫేస్ ప్యాక్**

ఈ ఫేస్ ప్యాక్ కోసం ఓ గిన్నెలో ఒక టీస్పూన్ పసుపు, రెండు టేబుల్ స్పూన్లు పెరుగు కలపండి. తర్వాత దీన్ని ముఖం, మెడ భాగంలో అప్లయి చేసి 20 నిమిషాల పాటు ఉంచుకోవాలి. తర్వాత గోరువెచ్చని నీటితో కడగాలి. ఈ ఫేస్ ప్యాక్ ను వారానికి రెండు సార్లు ఉపయోగిస్తే చర్మంపై ఉన్న నల్లటి మచ్చలు తొలగిపోయి చర్మం కాంతివంతంగా ఉంటుంది.

తేనె, నిమ్మకాయ ఫేస్ ప్యాక్

ఈ ఫేస్ ప్యాక్ కోసం ఒక గిన్నెలో ఒక టేబుల్ స్పూన్ తేనె, ఒక టీస్పూన్ నిమ్మరసం కలపండి. తర్వాత దీన్ని ముఖానికి పట్టించి 15-20 నిమిషాల పాటు ఉంచుకోవాలి. తర్వాత గోరువెచ్చని నీటితో కడగాలి. ఈ ఫేస్ ప్యాక్ వేసుకోవడం వల్ల ముఖంపై ఉన్న నల్లమచ్చలు, చర్మం నల్లబడటం పోయి ముఖం కాంతివంతంగా ఉంటుంది.

**ఓట్ మీల్, పాలు ఫేస్ ప్యాక్**

ఈ ఫేస్ ప్యాక్ కోసం, ఒక గిన్నెలో రెండు టేబుల్ స్పూన్ల వోట్ పౌడర్ తీసుకొని, అవసరమైన మొత్తంలో పాలు వేసి పేస్ట్ చేయండి. తర్వాత దీన్ని ముఖం, మెడ వంటి ప్రాంతాల్లో అప్లయి చేసి, కాసేపు మృదువుగా మసాజ్ చేయాలి. ఇప్పుడు 15-20 నిమిషాల పాటు ఉంచుకొని తర్వాత చల్లటి నీటితో ముఖం కడుక్కోవాలి. దీనివల్ల చర్మంలోని మృతకణాలు తొలగిపోతాయి.

**బొప్పాయి, తేనె ఫేస్ ప్యాక్**

ఈ ఫేస్ ప్యాక్ కోసం ముందుగా కాస్త పండిన బొప్పాయిని తీసుకుని మెత్తగా చేసుకోవాలి. తర్వాత అందులో ఒక టేబుల్ స్పూన్ తేనె వేసి కలపాలి. ఇప్పుడు దీన్ని ముఖం, మెడ భాగంలో అప్లయి చేసి 15-20 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేయాలి. ఈ ఫేస్ ప్యాక్ చర్మంలోని మలినాలను ఎఫెక్టివ్‌గా తొలగించి, చర్మ కాంతిని మెరుగుపరుస్తుంది. ఇది చర్మాన్ని మృదువుగా, తేమగా ఉంచుతుంది.

**కలబంద, దోసకాయ ఫేస్ ప్యాక్**

ఈ ఫేస్ ప్యాక్ కోసం మీరు రెండు టేబుల్ స్పూన్ల అలోవెరా జెల్, పావు కప్పు దోసకాయను తీసుకొని మిక్సర్ జార్‌లో రుబ్బుకోవాలి. తర్వాత దీన్ని ముఖం, మెడ భాగం లో అప్లై చేసి 20-30 నిమిషాల పాటు ఉంచుకొని తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేయాలి. ఈ ఫేస్ ప్యాక్ వేసుకోవడం వల్ల చర్మం తాజాగా, కాంతివంతంగా ఉంటుంది.



# చికెన్ తింటున్నారా. ఈ జాగ్రత్తలు పాటించండి

ఆరోగ్యమే మహాభాగ్యం అంటారు మన పెద్దలు. కానీ ఆరోగ్యం పట్ల ఎవరు పెద్దగా పట్టించుకోవడం లేదు. ఈ మధ్యకాలంలో బయట ఫుడ్ విపరీతంగా తిని అనారోగ్యం పాలవుతున్నారు.ఇక మరికొంతమంది ముక్క లేనిదే ముద్ద దిగదు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. అయితే ఇలాంటి నేపథ్యంలో తరచూ చికెన్ తినేవారు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు వైద్యులు.

మటన్ ధరలు విపరీతంగా ఉన్న నేపథ్యంలో ఎక్కువ శాతం జనాలు చికెన్ కొనుగోలు చేస్తారన్న సంగతి తెలిసిందే. అయితే ఈ చికెన్ వండుకునేటప్పుడు కొన్ని టిప్స్ పాటిస్తే, ఎలాంటి రోగాలు రావని చెబుతున్నారు వైద్యులు. చికెన్ షాప్ నుంచి తీసుకువచ్చిన మాంసాన్ని వండేటప్పుడు, కచ్చితంగా ఒకసారి ఉప్పుతో కడగాలని సూచిస్తున్నారు. దానివల్ల చికెన్ పైన ఉన్న క్రిములు, ముఖ్యంగా బ్యాక్టీరియా చనిపోతుందట. అప్పుడు చికెన్ ఫ్రెష్ గా ఉంటుందని చెబుతున్నారు. అలా తినడం వల్ల స్కిన్ ఎలర్జీ, జుట్టు రాలడం, చుండ్రు సమస్యకు చెక్ పెట్టవచ్చుట.అలాగే స్కిన్ తో కాకుండా స్కిన్ లెస్ చికెన్ మాత్రమే తినాలని చెబుతున్నారు వైద్యులు. ఇక చికెన్ కనీసం 74 డిగ్రీల వరకు పూర్తిగా ఉడికేలా చూసుకోవాలని సూచిస్తున్నారు. ఎక్కువ వేడికి బ్యాక్టీరియా చనిపోతుందని స్పష్టం చేస్తున్నారు. అయితే చికెన్ కడగకపోతే, ఎక్కువసేపు ఉడికిస్తే సరిపోతుందని కూడా వైద్యులు సూచనలు చేస్తున్నారు. మటన్ కంటే చికెన్ తొందరగా జీర్ణం అవుతుంది. కాబట్టి చికెన్ ఎలాంటి వయసు ఉన్న వారైనా చికెన్ తినవచ్చని స్పష్టం చేస్తున్నారు.

# శ్రీశ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి పంబ ఆరట్ అంబరాన్నంటేనా సంబరం

- గరుడపక్షి రూపంలో అయ్యప్ప స్వామి దర్శనం
- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో వైభవంగా పంబా ఆరాట్టు, జలక్రీడలు, మహా అన్నదానం.
- వేలాదిమంది హాజరైన మాలాదారులు, భక్తులు.
- అయ్యప్ప శరణుఘోషతో మారుమ్రోగిన పల్లె పట్నం.
- కేరళ సాంప్రదాయ పద్ధతిలో, అయ్యప్ప సేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పంబ ఆరాట్ మహోత్సవం.
- మంగళ నీరాజనాలతో అయ్యప్పస్వామికి భక్తుల స్వాగతాలు.
- పంబా ఆరాట్ వేడుకల స్పెషల్ గా శబరిమలై మేల్ శాంతి శంకరన్ నంబూద్రితో పూజలు.




**నర్సంపేట డిసెంబర్ 9. (వుదయం ప్రతినిధి):**

వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మ శాస్తా అయ్యప్ప స్వామి దేవాలయంలోని మణికంఠుడు శ్రీ ధర్మ శాస్త అయ్యప్పకు చేసిన పంబాఆరట్, జలక్రీడ వేడుకలు అంబరాన్నంటాయి. కేరళ రాష్ట్రంలోని శబరిమలైలో నిర్వహించే విధంగా అయ్యప్పస్వామికి జల క్రీడలను నిర్వహించినారు. అనంతరం అష్టాభిషేకాలు కన్నుల పండుగగా జరిగాయి. అష్టాభిషేకాలైనా నీరు, తేనె, నెయ్యి, పంచదార, పంచామృతం, జీడిపప్పు , బాదం, పిస్తా, పాలు, పెరుగు విభూది, కుంకుమ, పసుపు చందనంలతోపాటు 24 రకాల అభిషేకాలను వేద పండితులు తాంత్రికవేత్త, శబరిమలై దేవాలయ మేల్ శాంతి శ్రీమాన్ బ్రహ్మశ్రీ శంకరన్ నంబూద్రి, నర్సంపేట దేవాలయ ప్రధాన అర్చకులు దేవేశ్ మిశ్రా ల ఆధ్వర్యంలో మంత్రోచ్చారణలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామిదేవాలయంలో సిల్వర్ జూబ్లీ 25 వ మండల పూజల మహోత్సవాలలో భాగంగా మంగళవారం మాధన్నపేట సరస్సులో నిర్వహించిన పంభా ఆరాట్ మహోత్సవాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది సుదర్శన్ రెడ్డి స్వప్న దంపతులు దాతలుగా అంగరంగ వైభవంగా జరిపించారు. శ్రీధర్మ శాస్తా అయ్యప్ప సేవా చారిటబుల్ ట్రస్టు చైర్మన్ సింగిరికొండ మాధవ శంకర్ గుప్తా అధ్వర్యంలో ట్రస్ట్ అధ్యక్షుడు సైపా సురేష్, ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా ల అధ్యక్షతన కమిటీ సభ్యుల నేతృత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి కుమారుడు నిధర్శన్ రెడ్డి, కూతురు,ఆ పార్టీ నాయకులతో కలిసి దేవాలయంలో అర్చకులు దేవేశ్ మిశ్రా ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వదించారు. గర్భ గుడిలోని అయ్యప్ప స్వామి మూలవిరాట్ విగ్రహాన్ని పంబ ఆరాట్ దాత బిఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి దంపతులు పల్లకిలో మోస్తూ అలంకరించిన స్వామివారి ప్రత్యేక రథంలో ప్రతిష్టించారు. పెద్ది దంపతులు అయ్యప్పస్వామి రథాన్ని ఊరేగింపుగా నడుపుతు ప్రారంభించారు. అయ్యప్ప మాలదారులు, భక్తులు నుత్యాలు కోలాటాలు, చప్పుళ్ళతో ఆట పాటలతో ఎంతగానో ఆనందింపజేశాయి. కేరళ సాంప్రదాయ దప్పు వాయిద్యాలు, మహిషి రాక్షసితో పాటు వివిధ వేషధారణతో చేసిన నృత్యాలు, సన్నివేశాలు పలువురిని ఆకట్టుకున్నాయి. మాదన్నపేట చెరువులో నిర్వహించిన పంబాఆరాట్ ఉత్సవం వేడుక కన్నుల పండుగగా కొనసాగింది. దేవాలయం నుండి పట్టణ పురవీదుల నుండి మాదన్నపేట చెరువు వరకు సాగిన ఊరేగింపులో ప్రజలు, మహిళలు మంగళహారతులతో నీరాజనాలతో స్వామివారికి స్వాగతం పలికారు. ఊరేగింపు జరుగుతున్న తరుణంలో గరుడపక్షి అయ్యప్ప స్వామి రూపంలో దర్శనం ఇవ్వడంతో భక్తులు అయ్యప్ప నామస్మరణతో తిలకించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ నల్గొండ వరంగల్ ఉమ్మడి జిల్లాల నుండి సుమారు 10వేల మంది భక్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ అయ్యప్ప దీక్షా సన్మార్గంలో నడిపిస్తోందని, దీక్ష నియమ నియమాలు ఉన్నతమైనవని అన్నారు. నియోజకవర్గ ప్రజలు అభివృద్దే ముఖ్యమని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ అభవృద్ధి చెందేలా ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసామని పాకాల, రంగాయాచెరువు ప్రాజెక్టులతో నర్సంపేట ప్రాంతం అభవృద్ధి చెందుతున్నదని, ఈ ప్రాజెక్టు ద్వారా తీసుకచ్చిన గోదావరి జలాలతో అయ్యప్ప స్వామి జల క్రీడలు పంబ ఆరాట్ జరగడం ఆనందదాయకమని తెలిపారు. ఈ నేపథ్యంలో మాదన్నపేట చెరువు ఆధ్యాత్మిక ప్రాంతంగా మారిందని చెరువుకట్టపైన శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయంలో పూజలు జరుగుతున్నాయని పెద్ది తెలిపారు. తెలంగాణ రాష్ట్రం, నియోజకవర్గ ప్రజలు అష్టైశ్వర్యారాలు, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ అయ్యప్ప స్వామికి పంబాఆరట్టు వేడుకలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఎలాంటి ఆటంకాలు లేకుండా 23 వ సారి పంబా ఆరాట్టు దాత, మహా అన్నదాన దాతగా అవకాశం ఇచ్చిన ఆలే కమిటీ భక్తులకు అభినందనలు తెలిపారు. గతంలో మొదటిసారి పంబఆటాట్ మహోత్సవంలో పాల్గొన్న క్రమంలో అయ్యప్పస్వామికి గోదావరి జలాలతో. అభిషేకాలు నిర్వహిస్తాననిమాట ఇచ్చిన ప్రకారంగానే గత నాలుగు సంవత్సరాలుగా గోదారి జలాలతో అయ్యప్ప స్వామికి జల క్రీడల కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని పెద్ది వివరించారు. 25వ పంబఆరాట్ సిల్వర్ జూబ్లీ మహోత్సవాన్ని నా చేతులమీదుగా జరుగడం అదృష్టంగా భావిస్తున్నానని, నా జీవితం ఉన్నంతవరకు అయ్యప్ప స్వామి పంబ అరాట్టు మహోత్సవాన్ని నిర్వహిస్తానని హామీ ఇచ్చారు. నర్సంపేట అయ్యప్ప దేవాలయ పంభారాట్ మహోత్సవం తెలంగాణ రాష్ట్రంలో తలమానికంగా మారిందని ఈ సందర్భంగా తెలియజేశారు. శబరిమలై అయ్యప్ప దేవాలయం మేల్ శాంతి బ్రహ్మశ్రీ శంకరన్ నంబూద్రి నిర్వహించిన తాంత్రిక పూజలు దేవాలయ సిల్వర్ జూబ్లీ మహోత్సవ పంబాఆరాట్ట్ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మహోత్సవంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఏసిపి రవీందర్ రెడ్డి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా మాజీ జెడ్పి వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, నర్సంపేట మున్సిపల్ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, నాయకులు నాగిశెట్టి పద్మ ప్రసాద్, దేవోజు తిరుమల సదానందం, గందె రజిత చంద్రమౌళి, మండల శ్రీనివాస్, సుంకరి సంతోష్ రెడ్డి, సీఐలు సాయి రమణ, శ్రీనివాస్ ఎస్సైలు అరుణ్ రాజు, రవి కుమార్, రఘుపతి, రణధీర్, ఆలయ ట్రస్ట్ ఉపాధ్యక్షులు ఇరుకు కోటేశ్వరరావు, పబ్బా రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు, చకిలం కృష్ణమూర్తి, తక్కలపల్లి యుగంధర్ రావు, బండారుపల్లి చెంచారావు, పాలకుర్తి శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీలు బొద్దుల దివాకర్, వజినపెల్లి శ్రీనివాస్, సహాయ కోశాధికారి అనంతుల రామనారాయణ, ముఖ్య సలహాదారులు దేవునూరి అంజయ్య, మాదారపు చంద్రశేఖర్, వంగేటి గోవర్ధన్, శ్రీరాం ఈశ్వరయ్య, దోమకుంట్ల నందయ్య, దుబ్బా రమేష్, బాల్నే సర్వేశం,చింతల నిరంజన్, బాబురావు, భూపతి లక్ష్మీనారాయణలు, ఆకుల ప్రభాకర్,దొడ్డ వేణు, మల్యాల రాజు, ప్రవీణ్, పోలీస్ శాఖ అధికారులలతో పాటు ప్రజా ప్రతినిధులు, భక్తులు తదతరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజలు పోలీసులకు సహకరించాలి



- పలిమెల ఎస్సై జె. రమేష్

**జయశంకర్ భూపాలపల్లి ,డిసెంబర్ 09(వుదయం జిల్లా ప్రతినిధి):**

పలిమెల మండలంలో రెండవ విడత జరుగు స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని శాంతియుత ఎన్నికల కోసం ప్రజలు పోలీసులకు సహకరించాలని పలిమెల ఎస్సై జె. రమేష్ సూచించారు.మంగళవారం పలిమెల గ్రామపంచాయతీ ఆవరణలో పలిమెల ఎం.పీ.డీ. వో పవన్ అధ్యక్షతన జరిగిన వార్డ్ మరియు సర్పంచ్ పదవులకు పోటీపడే అభ్యర్థులకు జరిగిన అవగాహన కార్యక్రమంలో ఎస్సై పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల సమయం లో సోషల్ మీడియా లో తప్పుడు ప్రచారం చేయవద్దని, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఖచ్చితంగా పాటించాలని, ఎటువంటి గొడవలకి పెట్టుకోకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా ప్రజలు పోలీసులకు, అధికారులకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థులతో పాటు వార్డ్ మెంబర్ అభ్యర్థులు అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణ



**మహబూబ్ నగర్, డిసెంబర్9 (వుదయం ప్రతినిధి):**

మహబూబ్ నగర్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐ డి ఓ సి) ఆవరణలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పశు సంవర్ధక అధికారి మధుసూదన్ గౌడ్,ఆర్&బి డిప్యూటీ ఈ ఈ సంధ్య,జిల్లా అధికారులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు,సిబ్బంది పాల్గోన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా జిక్కుల నాగమణి



- గెలిపించండి అభివృద్ధి చేస్తాను

**వేంసూరు డిసెంబర్ 9 , (వుదయం ప్రతినిధి) ప**

వేంసూర్ మండల పరిధిలోని కల్లూరుగూడెంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మంత్రులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా జిక్కుల నాగమణి నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా తనకు కేటాయించిన క్రికెట్ బ్యాట్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ గడపగడపకు తిరిగి అభ్యర్థిస్తున్నారు. అదేవిధంగా మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తుమ్మల నాగేశ్వరరావు ఎమ్మెల్యే మట్టా రాగమాయి దయానంద్ సహకారంతో కల్లూరుగూడెం గ్రామంను అభివృద్ధి చేస్తారని, ప్రభుత్వ పథకాలు అర్హులైన వారందరికీ మంజూరు అయ్యేలా కృషి చేస్తానని, గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు.

# అంతర్గత పోరుతో గెలుపు సాధ్యమేనా.?

- తామంటే తాము కాంగ్రెస్ అంటూ ప్రచారం.?

**జయశంకర్ భూపాలపల్లి, డిసెంబర్ 09(వుదయం జిల్లా ప్రతినిధి):**

పంచాయతీ ఎన్నికలు మహాదేవపూర్ గ్రామంలో అధికార పార్టీకి తలనొప్పిగా మారాయి తామంటే తాము కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల మంటూ ప్రచారం చేసుకుంటున్నా నేపథ్యంలో నామినేషన్ నుంచి విత్ డ్రా వరకు చోటు చేసుకుంటున్నా పరిణామాలతో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తలలు పట్టుకుంటున్నారు. పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ నుండి మొదలైన ఎన్నికల హడావుడి విడ్రా తేదీ వరకు కాంగ్రెస్ పార్టీకి సమస్యగా మారింది. ముందుగా అధికార పార్టీ నుండి మాజీ జడ్పిటిసి గుడాల అరుణ శ్రీనివాస్, హసీనాబాను అక్బర్ ఖాన్, చల్ల రమణ తిరుపతిరెడ్డి తోపాటు మాజీ ఎంపీపీ రాణి బాయి రామారావు సర్పంచ్ నామినేషన్ దాఖలు చేయగా రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు చల్ల రమణ తిరుపతిరెడ్డి పోటీ నుండి తప్పుకోగా మరో అభ్యర్థి రాణి బాయి రామారావు పోటీపై ఆసక్తి చూపకపోవడం గమనార్హం. ఇదిలా ఉంటే ఇదిలా ఉంటే మిగిలిన ఇద్దరూ హసీనా భాను అక్బర్ ఖాన్, గుడాల అరుణ శ్రీనివాస్ లలో ఎవరికి వారే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల మంటూ ప్రచారం నిర్వహించుకుంటున్న క్రమంలో సోమవారం అధిష్టానం ఆదేశాలతో గుడాల అరుణ శ్రీనివాస్ కు మహాదేవపూర్ సర్పంచ్ అభ్యర్థిగా ఎంపిక చేసినట్లు చర్చలు సాగాయి.ఈ నేపథ్యంలో మంగళవారం ఇద్దరు అభ్యర్థులు ఎవరు కూడా విడ్రా చేసుకోకపోవడంతో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఎవరో అంటూ ఓటర్లలో క్లారిటీ రాకపోవడం ఓటర్లను గందరగోళానికి గురి చేస్తుంది.అధికారపార్టీ అభ్యర్థిని ఎంపిక చేయకపోవడం పట్ల గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ మద్దతుదారుల్లో అసహనం వ్యక్తమవుతోంది. మరోవైపు మహదేవపూర్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులకు సంబంధించి రాష్ట్రమంత్రి శ్రీధర్ బాబు దృష్టిలో ఉందా లేదా అనే చర్చలు కార్యకర్తల్లో జరుగుతున్నాయి కాంగ్రెస్ పార్టీ నుండి ఒకరు పార్టీ అభ్యర్థిగా మరొకరు రెబల్ అభ్యర్థిగా ప్రచారం నిర్వహించి ఎన్నికల్లో పోటీ చేస్తే ఇతర పార్టీకి చెందిన అభ్యర్థి భారీ మెజార్టీతో గెలిచే అవకాశాలు ఉన్నాయని ప్రజలలో చర్చలు జరుగుతున్నాయి ఇదంతా గమనిస్తుంటే మచ్చలేని నాయకుడు మంత్రి శ్రీధర్ బాబుకు మచ్చ తెచ్చే విధంగా పార్టీ నాయకులు వ్యవహరిస్తున్నారని ప్రజలలో చర్చలు జరుగుతున్నాయి.?

## ఎన్నికల సామాగ్రి గది నీ పరిశీలించించిన అడిషనల్

- కలెక్టర్ సంధ్యారాణి

**రాయపర్తి,డిసెంబర్9 (వుదయం ప్రతినిధి):**



వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి మంగళవారం అకస్మికంగా సందర్శించి ఎన్నికల సామాగ్రి కలిగిన గదులను పరిశీలించారు.స్థానిక సంస్థల ఎన్నికలకు మొదటి విడతలో ఈనెల 11న నిర్వహించే సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికల కోసం ఏర్పాట్లను ఆమె పరిశీలించారు.ఈసందర్భంగా ఆమె కౌంటింగ్ రూమును, పోలింగ్ స్టేషనులను సందర్శించి సలహా సూచనలను అందించారు. గదుల పక్కనగల ఎక్ట్రా మెటీరియల్ తొలగించాలనిఆదేశించారు.పోలింగ్ స్టేషన్లలో ఓటర్లకు కావలసిన మౌలిక సదుపాయాలను కల్పించాలని అన్నారు. ఓటర్లకు ఎలాంటి సమస్యలు రాకుండా ఎన్నికలను నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో జి కిషన్, ఎంపీఓ కుసన ప్రకాష్, ఆర్ ఐ చంద్ర మోహన్, ప్రధానోపాధ్యాయులు గారె కృష్ణమూర్తి ,రిటర్నింగ్ ఆఫీసర్ పోలింగ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిని హత్య చేసిన నలుగురు అరెస్ట్



**జయశంకర్ భూపాలపల్లి ,డిసెంబర్ 09(వుదయం ప్రతినిధి):**

మంత్రాల నెపంతో వ్యక్తిని హత్య చేసిన నలుగురిని అరెస్టు చేసినట్లు మహాదేవపూర్ సిఐ ఎన్. వెంకటేశ్వర్లు తెలిపారు పలిమెల రక్షకభటుల నిలయంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో మహాదేవపూర్ సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తమ తల్లికి మంత్రాలు చేయడంతో ఆమె తరచూ అనారోగ్యపాలు కావడానికి కరణమౌతున్నాడని పంకెన గ్రామానికి చెందిన సోదరి బక్కయ్య (45)అనే వ్యకిని అదే గ్రామానికి చెందిన చిలుముల రాజయ్య (34) చిలుముల సంతోష్ (31)లు తమ బంధువులైన పాగే శ్రీనివాస్ (38) మరియు పాగే రామయ్య (40) అందరూ కలిసి తేదీ 25.11.2025 రాత్రి నడుచుకుంటూ తన ఇంటి వైపు వెళ్తున్న సోదరి బక్కయ్య పై నలుగురు వ్యక్తులు విచాక్షణరహితంగా దాడిచేయడం తో చికిత్స పొందుతూ తేదీ 07.12.2025 ఉదయం వరంగల్ ఆసుపత్రి లో బక్కయ్య మృతి చెందాడని కేసునమోదు చేసిన పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారని దర్యాప్తులో భాగంగా నిందితులందరినీ అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా హత్య చేసినట్టు అంగీకరించారని సీఐ వెల్లడించారు. నిందితులను భూపాలపల్లి కోర్టులో హాజరు పరచగా వారిని రిమాండ్ చేస్తూ కరీంనగర్ జైలుకు తరలించినట్లు తెలిపారు.

## సర్పంచ్ అభ్యర్థిగా ధనసరి సురేష్ ఏకగ్రీవం

- 8 మంది వార్డు సభ్యులు ఏకగ్రీవం

**ఖానాపురం, డిసెంబర్ 9 (వుదయం ప్రతినిధి):**



మండలంలోని 21 గ్రామ పంచాయతీల పరిధిలోని దబిరిపేట గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీకి చెందిన ధనసరి సురేష్ ఏకగ్రీవంగా అన్ని పార్టీల సమక్షంలో గ్రామస్తుల సమక్షంలో గ్రామాన్ని అభివృద్ధి చేసే వ్యక్తిగా అందరి సహకారంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గ్రామ పార్టీ అధ్యక్షుడు భాషబోయిన రవి తెలిపారు. అనంతరం నాలుగు కాంగ్రెస్ పార్టీకి, నాలుగు బీఆర్ఎస్ పార్టీకి వార్డు సభ్యులను ఏకగ్రీవంగా ఆల్ పార్టీల గ్రామస్తుల సమక్షంలో వార్డు సభ్యులను ఎన్నుకున్నారు. నూతన పాలకవర్గం సర్పంచ్ అభ్యర్థిగా ధనసరి సురేష్ కాంగ్రెస్, వార్డు సభ్యులు మొదటి వార్డు సభ్యురాలు యాలం రజిత బీఆర్ఎస్, రెండవ వార్డు సభ్యుడు అన్నమనేని రవీందర్ రావు బీ ఆ ర్ ఎ స్ , మూ డ వ వార్డు సభ్యుడు పే ర బో యి న కు మా ర స్వా మి కాంగ్రెస్, నాలుగో వార్డు స భ్యు రా లు ఈసం సారమ్మ కాంగ్రెస్, ఐదో వార్డు సభ్యురాలు తుటి పుల్లయ్య కాంగ్రెస్, ఆరో వార్డు సభ్యుడు బానోత్ నర్సులాల్ బీఆర్ఎస్, ఏడవ వార్డు సభ్యురాలు దామెర సబితా కాంగ్రెస్, ఎనిమిదో వార్డు సభ్యురాలు వంగ మౌనిక బీఆర్ఎస్ సర్పంచిని వార్డు సభ్యులను ఆల్ పార్టీస్ గ్రామస్తుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇదే స్ఫూర్తి మండల వ్యాప్తంగా కొనసాగితే వృధా ఖర్చులు తప్పేవని ఆయా గ్రామాలను ఆయా సర్పంచ్లు పాలకవర్గం కలిసి అభివృద్ధి చేసే వారిని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

# గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం

- ఆశీర్వదించండిఅభివృద్ధి చేసి చూపెడుతా .

**భూపాలపల్లి, డిసెంబర్ 9 (వుదయం ప్రతినిధి):**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలోని పర్ల పెల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉన్న అభ్యర్థి మండ రవీందర్ గౌడ్ బ్యాటు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పర్లపల్లి గ్రామ ప్రజలను కోరారు. ప్రచారంలో భాగంగా వారు మాట్లాడుతూ. నేను పేదవాడినని పేదల పక్షాన పోరాడిన వ్యక్తినని అన్ని కులస్తులను సమానంగా గౌరవించే వ్యక్తినని అందరూ కులస్తులు నాకు ఒక అవకాశం కల్పించాలని అన్నారు. గ్రామాన్ని అభివృద్ధి చేసుకుంటూ గ్రామ ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యంగా ముందుకు వెళ్తానని గ్రామ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన సర్పంచ్ అభ్యర్థి మండల రవీందర్ గౌడ్ గ్రామ ప్రజలకు తెలిపారు. మండలంలోని పర్లపల్లి గ్రామ సర్పంచి పదవి రిజర్వేషన్లో భాగంగా బిసి జనరల్ గా కేటాయించడంతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా ఎమ్మెల్యే జి ఎస్ ఆర్ ఆశీర్వాదంతో గ్రామ ప్రజల మనోభావాలకు అనుగుణంగా గ్రామ ప్రజల విశ్వాసంతో గ్రామస్తుల నమ్మకంతో గ్రామానికి ప్రజలకు సేవ చేయడానికి గ్రామస్తుల సహకారంతో కాంగ్రెస్ అభ్యర్థిగా సర్పంచిగా పోటీ చేస్తున్నట్లు అభ్యర్థి మండ రవీందర్ గౌడ్ తెలుపుతూ ఈ నెల 11న మన గ్రామంలో నిర్వహించే గ్రామపంచాయతీ ఎన్నికలలో ప్రజలందరూ కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్ళే విధంగా గ్రామ ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించాలని గ్రామ ప్రజలందరిని కోరుతున్నట్లు అభ్యర్థిగా పోటీ చేస్తున్న సర్పంచ్ అభ్యర్థి మండ రవీందర్ గౌడ్ తెలిపారు. ఎలాంటి పదవి లేకపోయినా గ్రామ ప్రజలకు ఎంతో సహాయ సహకారాలు అందించానని మరియు ఎన్నో ఆపత్ కార్యాల




నుండి ఆదుకున్నానని అన్నారు. పదవిలో ఉన్న అభ్యర్థులు చేయలేకపోయిన పనిని అలాంటిది నేను ఏ పదవి ఆశించకుండా గ్రామ అభివృద్ధి కోసం ఎన్నో పనులు చేశారని తెలియజేశారు. నేను అధికారంలోకి రాగానే ఎమ్మెల్యే ద్వారా ఎన్నో నిధులు తీసుకొచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు.

## ఎన్నికల అధికారులకు ర్యాండమైజేషన్



**మహబూబ్ నగర్ డిసెంబర్9, (వుదయం ప్రతినిధి)ప**

మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్న పోలింగ్ కేంద్రాలలో విధులు నిర్వహించే సిబ్బందికి సంబంధించిన మూడవ విడత ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకురాలు, ఐఏఎస్ అధికారిణి కాత్యాయని దేవి సమక్షంలో, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆధ్వర్యంలో నిర్వహించారు.గండీడ్, మహమ్మదాబాద్,రాజాపూర్,నవాబ్ పేట,మహబూబ్ నగర్ మండలాలలో మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ మండలాలలోని పోలింగ్ కేంద్రాలలో మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ జి.పి. లలో పోలింగ్ కేంద్రాలకు విధులు నిర్వహించే విధంగా రాండమైజేషన్ కార్యక్రమాన్ని నిర్వహించి పోలింగ్ కేంద్రాలకు సిబ్బందిని కేటాయించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జడ్.పి.సి.ఈ .ఓ,ఇంచార్జి డి.పి.ఓ వెంకట రెడ్డి,ఆర్.డి.ఓ నవీన్ తదితరులు హాజరయ్యారు.

## జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక



**కుత్బుల్లాపూర్ వుదయం, (ప్రతినిధి డిసెంబర్ 09):**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) మేడ్చల్మల్కాజ్ గిరి జిల్లా నూతన కమిటీ, కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. మంగళవారం సూరారంలోని అంబేద్కర్ భవన్ లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా తృతీయ మహాసభలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ మహాసభలో పాల్గొన్న 124 మంది సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికున్న జిల్లా కమిటీని సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య ప్రకటించారు.ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడుగా కట్టెల మల్లేశం, ఉపాధ్యక్షులుగా కావలి మోహన్, మనం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శిగా గడ్డమీది అశోక్, సహాయ కార్యదర్శులుగా శంకర్, సంతోష్ రెడ్డి, పర్వేజ్ అహ్మద్, సంయుక్త కార్యదర్శులుగా రమేష్, చిన్నబాబు, కోశాధికారిగా అమరేందర్ గౌడ్, జిల్లా క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ గా బాల్ రాజ్ పటేల్, కార్యవర్గ సభ్యులుగా లింగారెడ్డి, సౌభాగ్య, రాజు, కొండల్ రెడ్డి, చైతన్య, రమేష్ తదితరులు ఎన్నికయ్యారు. నేషనల్ కౌన్సిల్ సభ్యులుగా ఎంపల్లి పద్మారెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా తన్నీరు శ్రీనివాస్, బెలిదె అశోక్, యావపురం రవి ఎన్నికయ్యారు. రెండేళ్ల కాలానికి గానూ ఎన్నికైన ఈ కమిటీకి రాష్ట్ర నాయకులు అభినందనలు తెలిపారు.

## అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**వెల్దండ డిసెంబర్ 9, (వు దయం ప్రతినిధి) :**



గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని వెల్దండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ మద్దతుగా నిర్వహించిన ప్రచార భాగంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ మూడేళ్ల పాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలో గ్రామాలను మరింత అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు కల్లబొల్లి మాటలను నమ్మొద్దని పనిచేసే నాయకులను ఎన్నుకొని అభివృద్ధి సాధించాలని సూచించారు ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, సంజీవ యాదవ్, నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, కృష్ణ ముదిరాజ్ , ఎర్ర శీను, పురుషోత్తం, పుల్లయ్య. తో పాటు నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## తాండ్ర గ్రామ అభివృద్ధి నా లక్ష్యం

- సర్పంచ్ అభ్యర్థి కాయితి ఆశాదీప్ రెడ్డి

**కల్వకుర్తి డిసెంబర్ 9, (వు దయం ప్రతినిధి) :**



తాండ్ర గ్రామ అభివృద్ధి నా లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కాయితీ ఆశాదీప్ రెడ్డి పేర్కొన్నారు మంగళవారం గ్రామస్తులతో కలిసి గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా దప్పు చప్పుళ్ళతో ఊరంతా ఆశాదీప్ వెంట నడిచింది ప్రజల ఆశలను నెరవేర్చడానికి, తాండ్ర ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి ఈసారి తమకు అవకాశం ఇవ్వాలని ప్రచారంలో బాగంగా మంగళవారం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రతి ఓటరినీ హృదయపూర్వకంగా అభ్యర్థించారు. ఈనెల 11వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ఉంగరం గుర్తుపై తమ విలువైన ఓటును వేసి, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామస్థులను కోరారుప్రస్తుత ప్రతిపక్ష పార్టీల పెద్దలు వారి స్వంత లాభాలకు ఒకటై ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నాయని, నిజాలు తెలుసుకునీ విద్యావంతులు, పెద్దలు దీనిని గమనించాలని విజ్ఞప్తి చేశారు,గ్రామంలో తాగునీరు, రహదారులు, పారుదల, శానిటేషన్, పేదల సంక్షేమం వంటి సమస్యలను ప్రాధాన్యంగా తీసుకొని వెంటనే పరిష్కరించే బాధ్యత తనదేనని ఆశాదీప్ రెడ్డి హామీ ఇచ్చారు. గ్రామ యువతకు ఉపాధి అవకాశాలు, మహిళల సాధికారత, వృద్ధులు-వివాహితులకు అవసరమైన ప్రభుత్వ పథకాల సకాల ప్రయోజనాలను అందించే దిశగా కృషి చేస్తానని తెలిపారు. ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాయి రెడ్డి, సుదర్శన్ రెడ్డి, తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

## విద్యుత్ శాఖ ఎస్ ఈ ని సన్మానించిన బికేఎస్



**నారాయణపేట డిసెంబర్9, (వుదయం ప్రతినిధి);**

నారాయణపేట విద్యుత్ శాఖ జిల్లా సూపర్డెంట్ ఇంజనీర్ గా బదిలీపై నారాయణపేట ప్రమోషన్ లో వచ్చిన సందర్భంగా భారతీయ కిసాన్ సాంగ్ నారాయణపేట జిల్లా తరపున పూల బొక్కతో శాలువాతో సన్మానించిన భారతీయ కిసాన్ సాంగ్ నాయకులు. సన్మానించిన వారిలో బికేఎస్ రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబా, జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు శాసమోల బాలప్ప, జిల్లా కోశాధికారి పటేల్ రంగారెడ్డి, సహ కార్యదర్శి ప్రభు మిస్కిన్,పట్టణ అధ్యక్షులు ఆకుల వెంకటప్ప స్వామి,ఉపాధ్యక్షులు తంగు విశ్వనాథ్ రెడ్డి, ఉపాధ్యక్షులు గొడుగు లక్ష్మీనారాయణ, బాపనపల్లి రాము, జాజాపురం లక్ష్మీకాంత్ ఉన్నారు. డి ఈ నరసింహారావు, డిఇటి జితేందర్ నాథ్, ఏడి ప్రదీప్ కుమార్,ఏఈ విజయభాస్కర్, వెంకటేష్ విద్యుత్ అధికారులు ఉన్నారు. నారాయణ పేటకు ఎస్సీ గా వచ్చిన సందర్భంగా గౌరవార్థం రైతుల సమస్యలపై మీకు అప్పుడప్పుడు పరిష్కరించి న్యాయం చేస్తా అని హామీ ఇచ్చారు. ఏ చిన్న సమస్య వచ్చినా నేరుగా తనని కలవవచ్చు విద్యుత్ సమస్యలు మా సంస్థల ద్వారా అందరికీ సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు రైతు సంఘాల నాయకులు తెలిపారు.

## ఘనంగా ఏఐసీసీ అగ్రనేత సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 9, ( వుదయం ప్రతినిధి);**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సహకారం చేసిన ఏఐసీసీ అగ్రనేత సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి,సీనియర్ నాయకులు,కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి సోనియా గాంధీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హన్మంత్ రెడ్డి మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో సోనియా గాంధీ పాత్ర అపారమని పేర్కొన్నారు. తెలంగాణ సాధన కోసం ఎన్నో ఒడిదుడుకులు వచ్చినప్పటికీ, ప్రజల మనసును గౌరవిస్తూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిన మహనీయ నాయకత్వం సోనియా గాంధీ దేనని అన్నారు. కాంగ్రెసు పార్టీ ఎప్పుడూ ప్రజల కోసం పనిచేసిందని, భవిష్యత్తులో కూడా ప్రజల సమస్యల పరిష్కారానికే అత్యంత ప్రాధాన్యం ఇవ్వబోతున్నామని తెలిపారు. నాయకులు మరియు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ బలాన్ని ప్రజల మధ్యకు తీసుకెళ్ళి, తెలంగాణ అభివృద్ధి పథంలో మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రావణ్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అవిజె జేమ్స్, మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ టి.లక్ష్మ రెడ్డి, ఎన్.ఎమ్.సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పద్మ రావు, ఆలేటి శ్రీనివాస్ రావు, ప్రకాష్, 132 అధ్యక్షులు బేకు శ్రీనివాస్, రంగయ్య, సయెద్ రఫాత్,హరియా నాయక్, మధుసూదన్ రెడ్డి, వీరబాబు, అజమ్, రాష్ట్ర మహిళా జనరల్ సెక్రటరీ రఫియా బేగమ్, అచ్చమ్మ, లలిత, మైనారిటీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



# హైకోర్టు మెట్లెక్కిన యంగ్ టైగర్



టాలీవుడ్ అగ్ర నటుడు జూనియర్ ఎన్టీఆర్ తన వ్యక్తిత్వ హక్కుల ఉల్లంఘనపై ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తన పేరు, ఫొటోలు, వీడియోలను అనుమతి లేకుండా సోషల్ మీడియా, ఈ–కామర్స్ వేదికల్లో వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్నారంటూ ఆయన పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం, 2021 ఐటీ నిబంధనల ప్రకారం తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత ప్లాట్‌ఫామ్స్‌ను ఆదేశించింది. అన్నింటిపై మూడు రోజుల్లోగా స్పందించాలని కోర్టు సూచించింది. ఈ కేసు తదుపరి విచారణను డిసెంబర్ 22కు వాయిదా వేసింది.టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ తన వ్యక్తిత్వ హక్కుల పరిరక్షణ కోసం ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించడం ఇప్పుడు సినీ వర్గాల్లో పెద్ద చర్చకు కారణమైంది. సోషల్ మీడియా, ఈ–కామర్స్ వేదికల ద్వారా తన పేరు, ఫొటోలు, వీడియోలను అనుమతి లేకుండా వాణిజ్య ప్రయోజనాల కోసం వాడుతూ వ్యక్తిత్వ హక్కులను ఉల్లంఘిస్తున్నారని ఎన్టీఆర్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తన పేరు, ప్రతిష్ట, ఇమేజ్‌ను దుర్వినియోగం చేయడం వల్ల తనకు నష్టం కలుగుతోందని ఆయన పిటిషన్‌లో పేర్కొన్నారు.ఇదే తరహాలో గతంలో పలువురు సినీ ప్రముఖులు హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. బాలీవుడ్ నుంచి అజయ్ దేవగన్, అభిషేక్ బచ్చన్, ఐశ్వర్య రాయ్ బచ్చన్ వంటి నటులు తమ వ్యక్తిత్వ హక్కుల పరిరక్షణ కోసం న్యాయస్థానాలను ఆశ్రయించారు.

అలాగే దక్షిణాది సినీ పరిశ్రమ నుంచి మెగాస్టార్ చిరంజీవి, నాగార్జున కూడా ఇలాంటి కేసుల్లో కోర్టు ఆదేశాలు పొందారు. ఇప్పుడు జూనియర్ ఎన్టీఆర్ కూడా అదే బాటలో నడవడం టాలీవుడ్‌లో ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇక ఎన్టీఆర్ సినిమాల విషయానికొస్తే ప్రస్తుతం ఆయన ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ చిత్రం 'డ్రాగన్'లో నటిస్తున్నారు. ఇందులో కన్నడ బ్యూటీ రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమా వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది

# సూపర్‌హిట్ సినిమాకు సీక్వెల్

కె.ఎస్.రవికుమార్ దర్శకత్వంలో రజనీకాంత్ హీరోగా వచ్చిన చిత్రం 'నరసింహ' . రమ్యకృష్ణ, సౌందర్య పాత్రలు హైలైట్‌గా నిలిచిన ఈ చిత్రానికి ఇప్పుడు సీక్వెల్ రానుంది. ఈ విషయాన్ని రజనీకాంత్ అధికారికంగా ప్రకటించారు. టైటిల్ కూడా వెల్లడించడంతో అభిమానులు సంబరపడుతున్నారు.
డిసెంబర్ 12న ఈ సూపర్‌స్టార్ 75 ఏళ్లు పూర్తి చేసుకోనున్నారు. ఈసందర్భంగా ఆయన సూపర్ హిట్ చిత్రం 'నరసింహ'ను రీరిలీజ్ చేయనున్నారు. ఈ రీరిలీజ్ ప్రచారంలో భాగంగా రజనీ ప్రత్యేక వీడియో విడుదల చేశారు. అందులో సీక్వెల్‌ను ప్రకటించారు. ''ఆడవాళ్లందరూ గేట్లు బద్దలు కొట్టి థియేటర్లలోకి వచ్చిన సినిమా 'నరసింహ'. అలాంటి ఈ చిత్రానికి సీక్వెల్ తీయనున్నాం. ఎన్నో సినిమాలు రెండు భాగాలుగా వస్తున్నాయి. అలాంటప్పుడు ఇంత సూపర్ హిట్ సినిమాకు సీక్వెల్ ఎందుకు తీయకూడదు అనిపించింది. 2.0 (రోబో సీక్వెల్), జైలర్ 2 చేసేటప్పుడు ఈ ఆలోచన వచ్చింది. నరసింహ రెండో భాగాన్ని 'నీలాంబరి' అనే టైటిల్‌తో మీకు అందిస్తాం. ప్రస్తుతం దీని స్టోరీపై చర్చలు నడుస్తున్నాయి'' అని రజనీకాంత్ చెప్పారు.నీలాంబరి పాత్ర కోసం ఐశ్వర్యారాయ్..ఈ సినిమాలో నీలాంబరి పాత్ర కోసం మొదట ఐశ్వర్యారాయ్‌ను సంప్రదించినట్లు రజనీకాంత్ తెలిపారు. ''ఈ నరసింహ కథను నేను రాశాను. నా స్నేహితుల పేర్లతో నిర్మించాను. ఇందులో ఎంతో పవర్‌ఫుల్ పాత్ర నీలాంబరి కోసం ఐశ్వర్యారాయ్‌ను సంప్రదించాం. కానీ, ఆమె ఆసక్తి లేదని తెలిపారు. ఆ తర్వాత శ్రీదేవి, మాధురీదీక్షిత్ పేర్లను కూడా పరిశీలించాం. అలా చాలామంది పేర్లు చర్చించుకున్న తర్వాత దర్శకుడు రమ్యకృష్ణ అయితే న్యాయం చేయగలరని చెప్పారు. దీంతో రమ్యను ఎంపిక చేశాం'' అని రజనీ తెలిపారు.




1999లో విడుదలైన 'నరసింహ' రజనీ కెరీర్‌లోనే బ్లాక్‌బస్టర్ హిట్‌లలో ఒకటిగా నిలిచింది. రజనీకాంత్ టైటిల్ పాత్ర పోషించగా ఆయన భార్య వసుంధర పాత్రలో సౌందర్య నటించారు. రమ్యకృష్ణ నటించిన నీలాంబరి పాత్ర చిత్రానికే ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇప్పటికి 26 ఏళ్లు అవుతున్నా ఈ పాత్ర నేటికీ సోషల్ మీడియా రీల్స్‌లో ట్రెండింగ్‌లో ఉంది. ప్రస్తుతం రజనీకాంత్, రమ్యకృష్ణ 'జైలర్ 2'లో నటిస్తోన్న విషయం తెలిసిందే.

# ప్రభాస్ సేఫ్ అని క్లారిటీ

ప్రస్తుతం ప్రభాస్ జపాన్‌లో ఉన్న విషయం తెలిసిందే. అయితే, తాజాగా జపాన్ ఉత్తర తీరంలో భారీ భూకంపం సంభవించడంతో ఆయన అభిమానులు ఆందోళన చెందుతూ పోస్ట్‌లు పెడుతున్నారు. వారికి దర్శకుడు మారుతి రిప్లై ఇచ్చారు. ప్రభాస్ క్షేమంగా ఉన్నారని తెలిపారు.
'జపాన్‌లో భూకంపం వచ్చింది. సునామీ హెచ్చరికలు జారీ చేశారు. మా హీరో ఎక్కడ ఉన్నాడు. ఈరోజు సాయంత్రం రిటర్న్ అవుతాడా?' అని ఓ అభిమాని మారుతిని అడుగుతూ పోస్ట్ పెట్టాడు. దీనికి ఆయన స్పందిస్తూ.. 'ప్రభాస్‌తో ఇప్పుడే మాట్లాడాను. భూకంపం వచ్చిన ప్రాంతంలో ఆయన లేరు. ఆయన క్షేమంగా ఉన్నారు. ఆందోళన చెందకండి' అని రిప్లై మారుతి పెట్టారు. దీంతో అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. 'బాహుబలి: ది ఎపిక్' డిసెంబర్ 12న జపాన్‌లో విడుదల కానున్న సందర్భంగా ప్రచారంలో భాగంగా ప్రభాస్ అక్కడికి వెళ్లారు. అక్కడి అభిమానులతో కలిసి సందడి చేస్తున్నారు.జపాన్‌లో భారీ భూకంపం.. సునామీ హెచ్చరికలు జారీ
ఇక మరోవైపు మారుతి–ప్రభాస్ కాంబోలో రానున్న 'ది రాజాసాబ్' ప్రచార పనులను షురూ చేసింది. ఈ మూవీ జనవరి 9న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో దీనిలోని రెండో పాటను త్వరలోనే రిలీజ్ చేయనున్నట్లు సమాచారం



# ఊహించడానికే భయం వేసే చీకటి ప్రపంచం

'లిటిల్ హార్ట్స్', 'రాజు వెడ్స్ రాంబాయి' విజయాల తర్వాత నిర్మాతలు బన్నీవాస్, వంశీ నందిపాటి నుంచి వస్తున్న కొత్త చిత్రం 'ఈషా'. త్రిగుణ్, అఖిల్ రాజ్, హెబ్బా పటేల్ ప్రధాన పాత్రధారులుగా నటించిన ఈ సినిమాని శ్రీనివాస్ మన్నె తెరకెక్కించారు. కేవీల్ దామోదర్ ప్రసాద్ సమర్పణలో హేమ వెంకటేశ్వరరావు నిర్మించారు. ఈ చిత్రం ఈనెల 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే సోమవారం ఈ చిత్ర ట్రైలర్‌ను విడుదల చేశారు.

''మీకు తెలియని.. మీరు ఊహించడానికే భయం వేసే చీకటి ప్రపంచం ఇంకొకటి ఉంది'' అంటూ పృథ్వీ చెప్పే డైలాగ్‌తో మొదలైన ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. ఇది అతీంద్రియ శక్తులకు, సైన్స్‌కు మధ్య జరిగే సంఘర్షణతో ముడిపడిన కథ. ఆత్మలు లేవని బలంగా నమ్మే నలుగురు స్నేహితులు ఓ చీకటి ప్రపంచంలోకి అడుగు పెడితే.. అక్కడ వాళ్లకి ఎదురైన భయానక అనుభవాలేంటి? అన్నది ట్రైలర్‌లో ఉత్కంఠభరితంగా చూపించారు. ఈ ప్రచార చిత్రాన్ని బట్టి.. సినిమాలో ఉలిక్కిపాటుకు గురిచేసే హారర్ అంశాలు, ట్విస్ట్‌లు చాలానే ఉన్నట్లు అర్థమవుతోంది. ''కళ్లు మూసుకున్నంత మాత్రానా గతం మారిపోదు'' అంటూ ఆఖర్లో వినిపించిన డైలాగ్ ఆకర్షణగా నిలిచింది. ఈ సినిమాకి సంగీతం: ఆర్ఆర్ ధృవన్, ఛాయాగ్రహణం: సంతోశ్ సనమోని.

# మరో ప్రేమకథలో జాన్వీ?



'పరమ్ సుందరి', 'సన్నీ సంస్కారి కి తులసి కుమారి' లాంటి చిత్రాలతో ఇటీవలే తెరపై సందడి చేసింది బాలీవుడ్ అందాల తార జాన్వీ కపూర్. ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్న ఆమె ఖాతాలోకి ఇప్పుడు మరో ప్రాజెక్టు చేరినట్లు తెలుస్తోంది. 'కిల్'తో మంచి విజయాన్ని అందుకొని ఈ ఏడాది 'బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్' సిరీస్‌తో అలరించిన లక్ష్య హీరోగా 'లగ్ జా గాలే' అనే సినిమా రాబోతున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. రాజ్ మెహతా దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో కథానాయికగా జాన్వీని ఎంపిక చేసిందట చిత్రబృందం. దీంతోపాటు ఈ చిత్ర షూటింగ్ కూడా ఇప్పటికే మొదలైనట్లు సమాచారం. ప్రేమ, ప్రతీకారం లాంటి అంశాలతో యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్రంలో టైగర్ ష్రాఫ్ ప్రతినా య క ఛాయలున్న పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం.
త్వరలో ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాల్ని అధికారికంగా వెల్లడించబోతున్నట్లు బాలీవుడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

## సినిమా

# త్వరలోనే అధికారిక ప్రకటన

## మరో భారీ ప్రాజెక్ట్‌లో దీపికా పదుకొణె..



బాలీవుడ్ నటి దీపికా పదుకొణె మరో భారీ ప్రాజెక్ట్‌లో భాగమైనట్లు తెలుస్తోంది. ఇప్పటికే అల్లు అర్జున్, అట్లీ సినిమాతో అలరించేందుకు సిద్ధమైన ఆమె ఇప్పుడు మైథలాజికల్ ప్రాజెక్ట్‌లో భాగమైనట్లు సమాచారం. బాలీవుడ్ నటుడు, దర్శక నిర్మాత అమర్ కౌశిక్ తెరకెక్కించిన 'స్త్రీ 2' భారీ విజయం తర్వాత విక్కీ కౌశల్ హీరోగా 'మహావతార్' చిత్రం తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పుడీ ప్రాజెక్ట్‌లోకి చిత్రబృందం దీపికను తీసుకోనున్నట్లు సమాచారం. ఇప్పటికే ఆమెతో చర్చలు జరిపినట్లు బాలీవుడ్ మీడియా పేర్కొంది. పరశురాముడి జీవితం ఆధారంగా తెరకెక్కనున్న ఈ సినిమాలో దీపిక పాత్రకు ఎక్కువ ప్రాధాన్యం ఉంటుందని.. ఆమె కచ్చితంగా ఆ పాత్రకు వందశాతం న్యాయం చేస్తుందని మూవీ యూనిట్ భావించిందట. ఈమేరకు ఆమెతో చర్చలు జరుపుతున్నారని వార్తలు వస్తున్నాయి. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో దర్శకుడు ఈ సినిమా గురించి మాట్లాడుతూ.. ఆరు నెలల నుంచి దీని ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నట్లు తెలిపారు. ఇది ఎంతో ప్రత్యేకమైన ప్రాజెక్ట్ అని అన్నారు.సూపర్‌హిట్ సినిమాకు సీక్వెల్.. టైటిల్ కూడా చెప్పిన రజనీకాంత్ ''నేను అరుణాచల్ ప్రదేశ్‌లోని స్కూల్‌లో ఉన్నప్పుడు పరశురామ్‌కుండ్ మాకు దగ్గరలోనే ఉండేది. నేను మా అమ్మని తరచూ పరశురాముడు ఎవరని అడిగేవాణ్ణి. ఆయన చాలా కోపంగా ఉంటాడని మాత్రమే నాకు చెప్పేవారు. అందుకే ఆ పాత్ర నన్ను బాగా ఆకర్షించింది. దీనిపై నేను ఎప్పుడైనా సినిమా తీయగలనా? అని ఆలోచిస్తూనే ఉన్నాను. ఇప్పుడు నేను వీఎఫ్ఎక్స్‌ని ఉపయోగించడంలో మంచి పట్టు సాధించాను. అది నాకు ఈ సినిమా ప్రారంభించడానికి ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది'' అని దర్శకుడు తెలిపారు.

# అన్యాయంగా నాపై నిందలు



చిన్న వయసులోనే ఎన్నెన్నో నిందలు అనుభవించాల్సి వచ్చిందని... తాను నటించిన సినిమాలు విజయవంతం కానప్పుడు సామాజిక మాధ్యమాల్లో అన్యాయంగా తనని లక్ష్యం చేసుకుని విమర్శించడం ఎంతో బాధించిందని కన్నీటి పర్యంతమైంది కృతిశెట్టి. 'ఉప్పెన' సినిమాతో పరిచయమైన కథానాయిక ఆమె. తొలి చిత్రమే ఘన విజయం సాధించడంతో వరుస అవకాశాల్ని సొంతం చేసుకొంది. అయితే చెప్పుకోదగ్గ విజయాల్ని మాత్రం సొంతం చేసుకోలేకపోయింది. ఈ నెల 12న కార్తితో కలిసి 'అన్నగారు వస్తారు' చిత్రంతో సందడి చేయనుంది. ఆ సినిమా ప్రచార కార్యక్రమాల్లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో తన ప్రయాణం గురించి మాట్లాడుతూ భావోద్వేగానికి గురైంది కృతిశెట్టి. ''నటన అపారమైన భావోద్వేగ శక్తిని డిమాండ్ చేస్తుంది. అలాంటి సమయాల్లో ఎలాంటి కారణం లేకుండా ద్వేషాన్ని స్వీకరించాల్సి రావడం భరించలేని విషయం. మన నియంత్రణకు మించిన విషయాలపై కూడా విమర్శల్ని ఎదుర్కోవాలంటే బాధ కలుగుతుంద''ని తనపై వచ్చిన ట్రోల్స్‌పై అభిప్రాయం వ్యక్తం చేసింది. ఆరంభంలో ఒక దశలో నట ప్రయాణం ఆపేద్దామని కూడా అనుకున్నానని చెప్పుకొచ్చింది కృతి. ''తొలి రోజుల్లో నాకూ, నా తల్లిదండ్రులకీ సినిమా గురించి పెద్దగా అవగాహన లేదు. నటిగా ఒక సినిమా విషయంలో నాకంటూ కొన్ని అంచనాలు ఉంటాయి. దాంతో తీవ్రంగా ఒత్తిడికి గురయ్యేదాన్ని. దాంతో జుట్టు కూడా రాలిపోయేది. చర్మ సంబంధిత సమస్యలూ చుట్టు ముట్టాయి. కష్టంగా ఉంటే సినిమాల్లో చేయొద్దని అమ్మానాన్నలూ చెప్పారు. నేనూ ఆ దిశగా ఆలోచించా. కానీ 'ఉప్పెన'తో దక్కిన ప్రేక్షకుల ఆదరణ నాకు ఉత్సాహాన్నిచ్చింద''ని చెప్పుకొచ్చింది కృతిశెట్టి. తన సినీ ప్రయాణంలో ఇంకా ఉత్తమ దశ రాలేదన్న ఆమె, భిన్న భాషల్లో కెరీర్‌ని మలుచుకోవడంపై దృష్టిపెట్టింది.

# రెండవ పాట వచ్చేస్తోంది

మాస్ మహారాజా రవితేజ.. కిషోర్ తిరుమల దర్శకత్వం వహిస్తున్న అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'తో అలరించబోతున్నారు . ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. జీ స్టూడియోస్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది. ఇందులో రవితేజ సరసన ఆషికా రంగనాథ్ , డింపుల్ హయతి కథానాయికలుగా నటిస్తున్నారు. బ్లాక్ బస్టర్ ఫస్ట్ సింగిల్ బెల్లాబెల్లాతో మ్యూజిక్ ప్రమోషన్‌లను ప్రారంభించిన మేకర్స్ ఇప్పుడు సెకండ్ సింగిల్ అప్డేట్ ఇచ్చారు. సెకండ్ సింగిల్ 'అద్దం ముందు' డిసెంబర్ 10న రిలీజ్ కానుంది. రవితేజ, డింపుల్ హయతిపై చిత్రీకరించిన ఈ సాంగ్ అదిరిపోయే మెలోడీ డ్యూయెట్. మేకర్స్ రిలీజ్ చేసిన ప్రోమోలో రవితేజ, డింపుల్ హయతి కెమిస్ట్రీ చూడముచ్చటగా వుంది. ఫుల్ సాంగ్‌పై అంచనాలు పెంచింది. ఈ సినిమాకి భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నారు. భర్త మహాశయులకు విజ్ఞప్తి సినిమా 2026 సంక్రాంతికి విడుదల కానుంది.



# సరికొత్త డార్క్ కామెడీ థ్రిల్లర్

నరేష్ అగస్త్య, ఫరియా అబ్దుల్లా జంటగా నటిస్తున్న సినిమా 'గుర్రం పాపిరెడ్డి'. ఈ చిత్రాన్ని డా. సంధ్య గోలీ సమర్పణలో వేణు సద్ది, అమర్ బురా, జయకాంత్ (బాబీ) నిర్మిస్తున్నారు. డార్క్ కామెడీ కథతో ఇప్పటి వరకు మనం తెరపై చూడని కాన్సెప్ట్‌తో దర్శకుడు మురళీ మనోహర్ రూపొందిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న 'గుర్రం పాపిరెడ్డి' సినిమా ఈ నెల 19న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. 'గుర్రం పాపిరెడ్డి' సినిమా నుంచి 'పైసా దుమ్ దుమ్' సాంగ్ ను హైదరాబాద్ లో రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మురళీ మనోహర్ మాట్లాడుతూ "డార్క్ కామెడీ జానర్ లోనే కొత్తగా ప్రయత్నించాం. ఫుల్ ఫన్ ఉండే మా మూవీ ప్రేక్షకులకు పూర్తి వినోదాన్ని అందిస్తుంది"అని అన్నారు. హీరో నరేష్ సాంగ్ అందరికీ నచ్చిందని అనుకుంటున్నా. ఫరియా అబ్దుల్లా కూడా మా మూవీలో ఒక పాట పాడింది. ఆ పాటను త్వరలో ... మంలో హీరోయిన్ ఫరియా అబ్దుల్లా, జయకాంత్, రాజ్ కుమార్ కాసిరెడ్డి, జీవన్ కుమార్ పాల్గొన్నారు.






## ఎస్సార్ఐటీ లో వన్ డే సెమినార్

**ప్రొద్దుటూరు, డిసెంబర్ 09, (వుదయం ప్రతినిధి)** మండలంలోని లింగాపురం గ్రామంలో వున్న సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాల నందు సివిల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో జువారి సిమెంట్ ఇండస్ట్రీస్ వారి సహకారంతో మంగళవారం సిమెంటు ఇట్స్ సస్టైనబులిటీ అనే అంశం పైన బిటెక్ సివిల్ విద్యార్థులకు వన్ డే సెమినార్ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి ఆధ్వర్యంలో జరిగిన ఈ సెమినార్ లో భాగంగా జువారి సిమెంట్స్ లిమిటెడ్ ఏపీ తెలంగాణ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎం మురళీకృష్ణ సిమెంట్ మ్యానుఫ్యాక్చరింగ్ లేటెస్ట్ టెక్నాలజీ మరియు అడ్వాన్స్డ్ స్ట్రక్చరల్ ఇన్ సివిల్ ఇంజనీరింగ్ యాక్టివిటీస్ మొదలగు విషయాలను వివరంగా తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి సెమినార్ల ద్వారా విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ వెంకటేశ్వర్ రెడ్డి, సివిల్ హెచ్ఓడి డాక్టర్ చిన్న సురేష్ బాబు, సివిల్ విభాగపు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## కిలీ మందుల నియంత్రణకు కేంద్రంగా కార్యాలయం

**కావలి, డిసెంబరు 09, వుదయం న్యూస్:** నకిలీ మందుల నియంత్రణకు డ్రగ్ ఇన్స్పెక్టర్ కార్యాలయం కేంద్రంగా పనిచేస్తుందని కావలి శాసనసభ్యులు డివి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కావలి పట్టణం తహసీల్దార్ కార్యాలయం సమీపం అన్నా క్యాంటీన్ ఎదురు ఔషధ తనిఖీ అధికారి నూతన కార్యాలయాన్ని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ప్రారంభించారు. కావలి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఔషధ తనిఖీ అధికారి (డ్రగ్ ఇన్స్పెక్టర్) కార్యాలయంను ఘనంగా ప్రారంభించారు. కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి రిబ్బన్ కట్ చేసి కార్యాలయాన్ని ప్రజలకు అంకితం చేశారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి ఔషధ నియంత్రణ అధికారి వెంకట కృష్ణ, డ్రగ్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్ర, పరిపాలన అధికారులు, స్థానిక నాయకులు, వార్డు ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పండగ వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కావలి ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు చేరేందుకు, నకిలీ మందుల నియంత్రణకు, ఫార్మసీలపై పర్యవేక్షణ మరింత బలపడేందుకు ఈ కార్యాలయం పెద్ద సహాయం చేస్తుంది అన్నారు. ప్రజల ఆరోగ్య భద్రత మా ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యం" అని అన్నారు.అధికారులు మాట్లాడుతూ కొత్త కార్యాలయం ద్వారా ఔషధాల నాణ్యత నియంత్రణ, ఫార్మసీల తనిఖీలు, లైసెన్సులు, ఫిర్యాదుల పరిష్కారం వేగంగా జరుగుతాయని తెలిపారు. కావలిలో ఆరోగ్య పరిపాలనకు కొత్త దిక్సూచిగా నిలిచే ఈ కార్యాలయ ప్రారంభోత్సవం ప్రజల్లో హర్షం వ్యక్తం చేసింది. కార్యక్రమంలో కావలి ఏఎంసీ చైర్మన్ పోతుగంటి అలేఖ్య, పట్టణ టిడిపి, జనసేన, భాజపా కూటమినేతలు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్జియూకేటీ టోర్నమెంట్ పోటీల్లో విజయం

– ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా

**వేంపల్లె, డిసెంబర్ 09, (వుదయం ప్రతినిధి)** ఆర్జియూకేటీ అంతర్ క్యాంపస్ టోర్నమెంట్ పోటీల్లో ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ విద్యార్థులు అద్భుత విజయాలు సాధించారని డైరెక్టర్ కుమారస్వామి గుప్తా అన్నారు. ఈనెల 4 నుండి 6 వరకు నూజివీడు క్యాంపస్లో బాస్కెట్ బాల్, బ్యాడ్మింటన్, సింగిల్, డబుల్స్ విభాగాల్లో, వాలీబాల్, చెస్ పోటీల్లో విద్యార్థులు విజేతలుగా నిలిచారు. అలాగే అంతర్ విశ్వ విద్యాలయం సౌత్ జోన్ టోర్నమెంట్ లకు విధ్యార్థులు ఎంపికయ్యారు. వీరి పట్ల డైరెక్టర్ తో పాటు ఏఓ డా.రవికుమార్, అకాడమిక్ డీన్ రమేష్కైలాస్, ఫిజికల్ డైరెక్టర్లు రమణారెడ్డి, బాల, ఓబయ్య, షంషాద్ బేగం అభినందించారు. ఈ విజయాలు ఆర్జియూకేటీ విద్యార్థుల ప్రతిభ, కృషి, క్రీడా స్ఫూర్తికి నిదర్శనమన్నారు.

## ఎస్టియు 79వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేద్దాం

ఎస్టియు రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి

**కలసపాడు, డిసెంబర్ 09, (వుదయం ప్రతినిధి)** ఈ నెల 13 మరియు 14వ తేదీలలో కడపలోని జిల్లాపరిషత్ సమావేశ మందిరము నందు జరగబోవు రాష్ట్రోపాధ్యాయ సంఘం 79వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఎస్టియు రాష్ట్ర అదనపుప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి ఉపాధ్యాయులను కోరారు.కలసపాడులోని ఎంఈఓ కార్యాలయం వద్ద ఎంఈఓ ఎస్.మస్తాన్ వలి మరియు ఉపాధ్యాయులకు ఆహ్వాన పత్రికలు అందజేసిన తదనంతరం రమణారెడ్డి మాట్లాడుతూ,ఈ సమావేశాలు ఎస్టియు రాష్ట్ర అధ్యక్షులు ఎల్.సాయి శ్రీనివాస్ అధ్యక్షతన,రాష్ట్రప్రధానకార్యదర్శి మల్లు రఘునాధరెడ్డి నేతృత్వంలో రెండు రోజులపాటు ఘనంగా జరుగుతాయన్నారు.ప్రభుత్వ విద్య,ఉపాధ్యాయరంగ సంక్షేమమే ధ్యేయంగా 78 సంవత్సరాలుగా అలుపెరుగని కృషి చేస్తూ,79 వసంతంలోకి అడుగుపెడుతున్న సుదీర్ఘ ఉద్యమ ప్రస్థానం గల ఎస్టియు రాష్ట్ర మహాసభలు కడపలో జరగడం సంతోషించదగిన అంశమన్నారు.ఈ సమావేశాలలో మొదటిరోజు కార్యవర్గ సమావేశము,రెండవరోజు మహా ర్యాలీ,విద్యాసదస్సు మరియు కౌన్సిల్ సమావేశాలను నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ సమావేశాలలో ప్రస్తుతం ప్రభుత్వ విద్యారంగం ఎదుర్కొంటున్న సవాళ్లు, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు అనుసరిస్తున్న వైఖరి తదితర సమస్యలపై చర్చించడంతోపాటు, భవిష్యత్ కార్యాచరణ దిశగా చర్చ జరుగుతుందన్నారు.కావున జిల్లా వ్యాప్తంగా ఉండే ఎస్టీయూ శ్రేణులు,విద్యావంతులు, ఉపాధ్యాయులు,మేధావులు, సంఘ శ్రేయోభిలాషులు అందరూ 14 వ తేదీ జరిగే విద్యాసదస్సుకు హాజరై మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్ష,ప్రధానఆర్థిక కార్యదర్శులు ఎస్.వి.సత్యనారాయణ,ఎం.బాలరాజునాయక్,పి.గురుప్రసాద్,జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఎం.శేఖర్ బాబు,జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎన్.శివారెడ్డి,జిల్లా ఆర్థిక కమిటీ సభ్యుడు కె.వి.సత్యనారాయణ జిల్లాకమిటీ సభ్యులు జి.రమణారెడ్డి,మూల రామకృష్ణారెడ్డి, జిల్లా కౌన్సిలర్ వినోద్ కుమార్,మండల శాఖ గౌరవాధ్యక్షులు బి.భాస్కర్ రెడ్డి, రవి క్రీస్తుదారి,మండల నాయకులు కె.వి భాస్కర్ రెడ్డి,గురప్ప తదితరులు పాల్గొన్నారు.



# నకిలీ మందులను అరికట్టాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి
- కర్నూలులో స్థానిక ప్రభుత్వ ప్రాంతీయ కంటి ఆసుపత్రి సమీపంలో నిర్మించిన రీజనల్ లేబరేటరీ భవనాలు ప్రారంభం





**కర్నూలు , డిసెంబర్ 9 వుదయం న్యూస్ ప్రతినిధి :–** నకిలీ మందుల ను అరికట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి పేర్కొన్నారు. మంగళవారం విజయవాడ నుండి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కర్నూలు , విశాఖపట్నం రీజనల్ లేబరేటరీలను మరియు 9 డిప్యూటీ డైరెక్టర్ మరియు ఏడి కార్యాలయాలను వర్చువల్ గా ప్రారంబించారు.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఈ నూతన భవనాలను, లేబరేటరీలను ఏర్పాటు చేయడం జరిగిందని, వీటి ద్వారా మందులను పరీక్షించి, అనవసర మందులు, నకిలీ మందులు నియంత్రించబడి, ప్రజలకు మంచి ఆరోగ్య సేవలు అందుతాయని తెలియజేశారు. కర్నూలులో స్థానిక ప్రభుత్వ ప్రాంతీయ కంటి ఆసుపత్రి సమీపంలో నూతనంగా రూ.2.78 కోట్ల వ్యయంతో నిర్మాణం చేసిన డిప్యూటీ డైరెక్టర్, డ్రగ్స్ కంట్రోల్ మరియు రీజనల్ లేబరేటరీ భవనాలను ఫిజికల్ గా జిల్లా కలెక్టర్, పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఔషధ దుకాణాల యజమానులతో మాట్లాడుతూ. ఔషధ దుకాణాలలో నకిలీ మందులను, కాలం చెల్లిన మందులను అమ్మ రాదన్నారు. .ప్రజలు యాంటీ బయాటిక్స్ ను అధిక మోతాదులో, వారి ఇష్టానుసారం దుకాణాల నుండి కొని వాడుతున్నారని, వీటిని అధిక మోతాదులో వాడడం వల్ల రోగనిరోధక శక్తి క్షీణించి, ఇతర రోగాల బారిన పడి చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత మాట్లాడుతూ...కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజల ఆరోగ్యానికి అన్ని విధాల కృషి చేస్తూ ఉన్నదని, అందులో భాగంగా పేద ప్రజలకు 25 లక్షల రూపాయల వరకు ఖర్చు అయ్యే వైద్యం ను ఉచితముగా అందిస్తూ ఉందని తెలిపారు.. ప్రస్తుతం ప్రజలు ప్రతి అనారోగ్య సమస్యకు మందులు వాడుతున్నారని, దానిని తగ్గించుకోవాలని , ప్రకృతి పరంగా జబ్బును నయం చేసుకోవడం మంచిదని తెలిపారు. విదేశాలలో డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు కొనే అవకాశమే లేదని కానీ మన దగ్గర విచ్చలవిడిగా మందులు కొని వాడుతున్నారని దీనిని తగ్గించే చర్యలు తీసుకోవాలని ఔషధ దుకాణాల యజమానులను కోరారు. లాబరేటరీని ప్రారంభించిన అనంతరం పరికరాలను కలెక్టర్, ఎమ్మెల్యే పరిశీలించారు. అవి ఏ విధంగా వినియోగిస్తారు , వాటి వల్ల ఉపయోగాలను టెక్నిషియన్లు అధికారులు వివరించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో డిఎంహెచ్వో భాస్కర్ , డిసిహెచ్ఎస్ జఫ్రుల్లా , డిప్యూటీ డైరెక్టర్ డ్రగ్ కంట్రోల్ నాగ కిరణ్ కుమార్ , అసిస్టెంట్ డైరెక్టర్ హరిహర తేజ , డ్రగ్ ఇన్స్పెక్టర్ హనుమన్న , సిబ్బంది మరియు ఔషధ దుకాణ యజమానులు పాల్గొన్నారు.



## ప్రసూతి మరణాలను పూర్తిగా తగ్గించాలి

జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు, డిసెంబర్ 9 వుదయం న్యూస్ ప్రతినిధి :–** ప్రసూతి మరణాలను పూర్తిగా తగ్గించే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి వైద్య అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టర్ ఛాంబర్ లో వైద్య శాఖకు సంబంధించిన కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ (కీలక పనితీరు సూచికలు) పై వైద్యాధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య శాఖకు సంబంధించిన కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ అమలులో వంద శాతం పురోగతి సాధించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో గర్భిణీ స్త్రీలకు అందించే యాంటీ–నేటల్ కేర్ సేవలు తప్పనిసరిగా 100 శాతం అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.. ప్రతి గర్భిణీ స్త్రీని రిజిస్టర్ చేసి, నిర్ణీత కాలపట్టిక ప్రకారం సకాలంలో ఆరోగ్య పరీక్షలు, అవసరమైన రక్త పరీక్షలు, హీమోగ్లోబిన్ స్థాయి, బీపీ, బరువు, టీకాలు, పోషకాహారానికి సంబంధించిన సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు..శిశు మరణాల శాతాన్ని కూడా పూర్తిగా తగ్గించాలని కలెక్టర్ ఆదేశించారు. అంటు వ్యాధుల వల్ల మరణాలను తగ్గించడం, సకాలంలో వైద్య సేవలు అందించడం కోసం వైద్యాధికారులు కృషి చేయాలని కలెక్టర్ డిఎంహెచ్ఓ ను ఆదేశించారు..విలేజ్ హెల్త్ & వెల్నెస్ సెంటర్ లకు విద్యుత్, నీటి సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏపీఎస్పీడిసిఎల్, డిపిఓ లను ఆదేశించారు..ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్ నమోదు లో పురోగతి తీసుకొని రావాలని కలెక్టర్ డిసిహెచ్ఎస్ ను ఆదేశించారు.ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఫేషియల్ రికగ్నైజేషన్ కు సంబంధించి 100 శాతం అటెండెన్స్ ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో సిపిఓ భారతి, డిఎంహెచ్ఓ డా.భాస్కర్ రాజు, డిసిహెచ్ఎస్ డా. జఫ్రుల్లా, ప్రభుత్వ సర్వజన వైద్యశాల అడ్మినిస్ట్రేషన్ అధికారి సింధు సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.




## పిల్లల స్నేహ పూర్వక పథకం పై అవగాహన సదస్సు

**కర్నూలు డిసెంబర్ 9 వుదయం న్యూస్ ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కర్నూలు వారి సూచనల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి , ఎడ్యుకేషన్, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్, పంచాయతీరాజ్, లేబర్ , ఆరోగ్య శాఖ, వెల్ఫేర్ ఆఫ్ డిఫరెంట్ల ఏబుల్ ట్రాంజెండర్ అండ్ సీనియర్ సిటిజన్వా రి సమన్వయంతో కర్నూలు నగరం ఓల్డ్ కంట్రోల్ రూమ్ దగ్గర గల దామోదరం సంజీవయ్య స్మారక మున్సిపల్ కార్పొరేషన్ హై స్కూల్ నందు పిల్లల స్నేహపూర్వక పథకం 2024 పై ఏర్పాటుచేసిన న్యాయ విజ్ఞాన సదస్సుకు ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షుడు జి. కబర్ధి హాజరయ్యారు.

ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయ మూర్తి మాట్లాడుతూ పిల్లల కోసం– పిల్లల స్నేహపూర్వక పథకం 2024 అనేది పిల్లలకు, ముఖ్యంగా వికలాంగుల పిల్లలకు న్యాయపరమైన సేవలు, హక్కులు, నిపుణులైన న్యాయ నిపుణుల సహాయన్ని పొందేలా ఏర్పాటు చేసినా ఒక పథకమని తెలిపారు. అనంతరం కార్యదర్శి బి.లీల వెంకట శేషాద్రి మాట్లాడుతూ లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100, పిల్లల హెల్ప్ లైన్ నెంబర్ 1098 గురించి వివరించారు. వైద్య ఆరోగ్యశాఖ వారు ఏర్పాటుచేసిన స్టాల్ నందు పిల్లలందరికీ ఉచిత వైద్య పరీక్షలు జరిపి వారికి తగిన మందులు అందిస్తారని తెలిపారు. డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శారద పిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ లపై అవగాహన కలిగించారు.కర్నూలు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారు, డిస్టిక్ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వారు, లేబర్ డిపార్ట్మెంట్ వారు, వైద్య ఆరోగ్యశాఖ డిపార్ట్మెంట్ వారు, డైస్ సెంటర్ వారు,వన్ స్టాప్ సెంటర్ వారు స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగినది. పిల్లలుకు ఆయా డిపార్ట్మెంట్ వారు పిల్లలకు అందించే పథకాలను,పిల్లల స్నేహపూర్వక వైద్య సదుపాయాలను గురించి స్టాల్స్ ద్వారా వివరించారు.

కార్యక్రమంలో డిస్టిక్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ భాస్కర్, జిల్లా విద్యాధికారి శామ్యూల్ పాల్, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ సాంబశివ రావు, డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శారద, గవర్నమెంట్ అబ్జర్వేషన్ హోం సూపరింటెండెంట్ హుస్సేన్ భాష, లీగల్ సర్వీసెస్ మెంబర్ డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు, దామోదరం సంజీవయ్య మున్సిపల్ హై స్కూల్ హెడ్మాస్టర్ విజయనిర్మల, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం మున్సిపల్ హై స్కూల్ హెడ్మాస్టర్ హుస్సేన్, ప్రభుత్వ అధికారులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, ఎన్జీవో మౌనిక, పారా లీగల్ వాలంటీర్లు సుధారాణి, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## మృతుడు కుటుంబానికి తక్షణ సహాయం

**ఆత్మకూరు డిసెంబర్ 9వ తేదీ (వుదయం ప్రతినిధి)** ఆత్మకూరు మండలం, నువ్వూరుపాడు పంచాయతీ, అశ్వనిపురం S.T.కాలనీకి చెందిన ఐతా పెంచలయ్య అనే యువకుడు గత కొన్ని నెలలుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ ఈరోజు 9వ తేదీ తెల్లవారు ఝామున చనిపోయాడు. వెంటనే స్పందించిన పాత జంగాలపల్లి గ్రామస్థుడు స్వర్గీయ గడ్డం విజయ భాస్కర్ రెడ్డి గత మూడేళ్లుగా నువ్వూరుపాడు పంచాయితీలో మరణించిన వారికి అంత్య క్రియల నిమిత్తం తమ వంతుగా 5000/– రూపాయలు తక్షణ ఆర్థిక సహాయాన్ని ఆనవాయితీగా అందజేస్తూ వచ్చారు విజయ భాస్కర్ రెడ్డి అనారోగ్యంతో ఇటీవల అకాల మరణం చెందడంతో ఆయన జ్ఞాపకార్థంగా వారి సోదరుడు గడ్డం శ్రీనివాసులు రెడ్డి . ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తూ ఐతా పెంచలయ్య కుటుంబ సభ్యులకు రూ 5000/– తక్షణ ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా చనిపోయిన వారి కుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. పై కార్యక్రమంలో దేవరపాటి మాల్యాద్రి, షబ్బీర్, ఖాదర్ బాషా, చంద్ర, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



## బ్రెయిన్ స్ట్రోక్ వ్యాధితో ఉన్న ముంజూపు శ్రీహరికి ఆర్థిక సహాయం

మానవత్వం తో పదివేలు సహాయం ముత్యాల గౌతమ్

ఆ కుటుంబనికి అండగా వై ఎస్ ఆర్ పార్టీ వైస్ ఎంపిపి భవానీ

**వి ఆర్ పురం డిసెంబర్ 9 వుదయం న్యూస్** అల్లూరి సీతారామరాజు జిల్లా వి ఆర్ పురం మండలం వడ్డేగూడెం గ్రామంలో ముంజూపు శ్రీహరి అనే వ్యక్తి గత కొంత కాలంగా బ్రెయిన్ స్ట్రోక్ వ్యాధితో బాధపడుచున్నాడు అనేకమైన ఆస్పటల్స్ తిరిగి వైద్యం చేయించుకున్నారు. ఈ కుటుంభం ఆర్థికంగా చాలా వెనుకబడిన కుటుంభం వేలు, లక్షలు పెట్టి వైద్యం చేయించే స్తోమత లేనివారు.అందువల్ల వారి వద్ద ఉన్న కొద్దిపాటి డబ్బుతో కొన్నీ మందులు కొనుక్కుని ఇంటికి వచ్చారు. మళ్ళీ హాస్పిటల్ కి వెళ్లే స్తోమత లేక బలహీనుడై ఇంటీలోనే ఉంటు ఇబ్బందులు పడుతున్నాడు అని ప్రజలు ద్వారా వై ఎస్ ఆర్ పార్టీ వైస్ ఎం పిపి ముత్యల భవాని,అలాగే రంపచోడవరం డివిజన్ ఐ టి వింగ్ ప్రెసిడెంట్ ముత్యల గౌతమ్ తెలుసుకుని బ్రెయిన్ స్ట్రోక్ తో మంచాన్నా ఉన్న ముంజూపు శ్రీహరి ఇంటికి స్వోయంగా వెళ్లి చూచి పరామర్శించారు అనంతరం 10000 రూపాయలు వారి చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందించారు.అలాగే ఎవరికి ఏ అవసరం వచ్చిన మాకు తోచిన విధంగా ఆర్థిక సహాయం చెయ్యటానికి మేము మా పార్టీ ఎప్పుడు ముందుంటుంది అని ఆ కుటుంభనికి ధైర్యాన్ని ఇచ్చారు.ఆర్థిక సహాయం అందుకున్న ముంజూపు శ్రీహరి కుటుంభం వై ఎస్ ఆర్ పార్టీ తరుపున ఆర్థిక సహాయం అందించిన వారికి కృతజ్ఞతలు తెలిపినారు.ఈ కార్యక్రమంలో వై ఎస్ ఆర్ పార్టీ వైస్ ఏంపిపి ముత్యల భవానీ,రంపచోడవరం డివిజన్ ఐ టి వింగ్ ప్రెసిడెంట్ ముత్యల గౌతమ్,తదితరులు పాల్గొన్నారు.



## దేశ అత్యున్నత ప్రధాని పదవినే తిరస్కరించిన సోనియా గాంధీ

మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు

**కర్నూలు డిసెంబర్ 9 వుదయం న్యూస్ ప్రతినిధి :**దేశ అత్యున్నత ప్రధాని పదవినే తృణప్రాయంగా తిరస్కరించి త్యాగం చేసిన సోనియా గాంధీ త్యాగశీలి అని మాజీ ఎమ్మెల్సీ ఏఐసీసీ సభ్యులు ఎం సుధాకర్ బాబు ఆమె త్యాగాన్ని అభివర్ణించారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి ఆదేశాల మేరకు సోనియా గాంధీ బర్తడే సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సుధాకర్ బాబు మాట్లాడుతూ సోనియా గాంధీ అందివచ్చిన ప్రధాని పదవినే తృణప్రాయంగా తోచిపుచ్చి పార్టీ సీనియరయిన ఆర్థికవేత్త శ్రీ మన్మోహన్ సింగ్ ప్రధాని సీట్లో కూర్చోబెట్టిందని ఆమె పార్టీ కోసం చేసిన త్యాగాలను కొనియాడారు. అధికారం కోసం వెంపర్లాడే ఈరోజుల్లో ప్రధానమంత్రి పదవిని సైతం తీసుకోకుండా మన్మోహన్ సింగ్ రెండుసార్లు అనగా పది సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ప్రధానమంత్రిగా చేసిన ఘనత సోనియా గాంధీ కే దక్కిందనీ వారి కుటుంబంలో ఇందిరాగాంధీ మరియు భర్త స్వర్గీయ రాజీవ్ గాంధీ దారుణ హత్యలకు గురైన కూడా భయపడకుండా దేశ భద్రత కోసం ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి తన ఇద్దరు పిల్లలను కూడా ప్రజల్లోకి పంపి ప్రజాసేవకే అంకితం అవమని పంపించిన ఘనత సోనియా గాంధీ కే దక్కుతుందని అన్నారు. ముందుగా సోనియా గాంధీ పేరుతో కేక్ కట్ చేసి శ్రీమతి సోనియా గాంధీ జన్మదిన శుభాకాంక్షలు అంటూ నినాదాలు చేశారు. అనంతరం కార్యకర్తల సమావేశం జరిగినది. ఈ కార్యక్రమంలో కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఖాద్రి పాషా, మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అమన్, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్ని బజారన్న, ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఏ సూర్య ప్రకాశ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కే రాఘవేందర్ రెడ్డి, ఐఎన్ టి యు సి సిటీ అధ్యక్షులు రేపల్లె ప్రతాప్, మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు బి హైమావతి, కాంగ్రెస్ నాయకులు రియాజుద్దీన్, బి సుబ్రహ్మణ్యం, డబ్ల్యూ సత్యరాజు, మాలిక్ భాష, యు శేషయ్య, ఎజాజ్ అహ్మద్, కేశవరెడ్డి పాల్గొన్నారు.

## పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలి

- రైతు సమస్యల పరిష్కారం కోసం 10 న సీపీఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిరసనలు
- సీపీఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ రాక
- సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య

**కర్నూలు డిసెంబర్ 9 వుదయం న్యూస్ ప్రతినిధి :** రాష్ట్ర వ్యాప్తంగా రైతుల సమస్యలు పరిష్కరించాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, అధిక వర్షాలు, తుఫానుల కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతూ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు రేపు (డిసెంబర్ 10న) జిల్లావ్యాప్తంగా అన్ని నియోజకవర్గ,మండల కేంద్రాల్లో జరుగు నిరసనలు, జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య రైతులకు,ప్రజలకు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.కర్నూలు లో స్థానిక సి.ఆర్.భవన్ నందు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కార్యదర్శులు ఎస్. మునెప్ప ఎన్. లెనిన్ బాబులతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో అధిక వర్షాలు తుఫానులు కారణంగా రైతుల పండించిన ఉల్లి, టమోటా, పత్తి, వేరుశనగ పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నారని,పత్తి రైతుల బాధలు వర్ణాతీతం అని, రైతులు పత్తి పంటను అమ్ముకోవడం చాలా ఇబ్బందికరంగా మారిందని సీసీఐ ద్వారా పత్తిని కొనుగోలు చేస్తామని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం రకరకాల షరతుల తో రైతులను వేధిస్తున్నారని దీని కారణంగా రైతులు పత్తి పంటను అమ్ముకోలేక తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని, తేమ శాతం 12 శాతం పైగా ఉందని పత్తిని సీసీఐ ద్వారా కొనకుండా తిరస్కరిస్తున్న కారణంగా బయట తక్కువ రేటుకి పత్తిని అమ్ముకొని నష్టపోతున్నారని తక్షణమే షరతులను తొలగించి, పత్తి లో 20 తేమ శాతం ఉన్నప్పటికీ,సిసిఐ ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని అన్ని పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని డిమాండ్ చేస్తూ జిల్లావ్యాప్తంగా అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాల్లో డిసెంబర్ 10 న నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని,మండల కేంద్రమైన ఆస్పరిలో జరుగు రోడ్డు దిగ్బంధనం నిరసన కార్యక్రమంలో సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ పాల్గొంటారని,జిల్లా వ్యాప్తంగా జరుగు నిరసన కార్యక్రమాలలో రైతు సోదరులు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్. మునెప్ప,ఎన్.లెనిన్ బాబు పాల్గొన్నారు.




Printed, Published & Owned by SIRIKONDA MARIA, Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. **Editor : SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.